ఫాముల్ - గత వారం జుట్టు పై చర్చ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 306 పేజీలు : 8+16 వెల : 6.50

'ఇండియా' కూటమి భేటీకి పలు రాష్ట్రాలు డుమ్మా

అత్యంత సురక్షిత నగరం కోల్‌కతా

5లో

## ప్రమాణస్వీకారానికి సోనియా, రాహుల్!

### ఢిల్లీ వెళ్లి ఆహ్వానించిన రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్5:** ఈ నెల 7న ఉదయం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మంత్రి మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలను టిపిసిసి చీఫ్, కాబోయే సిఎం ఎ రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి తనను సిఎల్‌పి నేతగా నియమించి సిఎంగా బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. వారితో పాటు కేసి వేణుగోపాల్, మానిక్ రావు ఠాక్రేలను కూడా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం ఉదయం 10-30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే, ప్రమాణ స్వీకారోత్సవానికి తొలుత రాజ్‌భవన్‌లో అధికారులు ఏర్పాట్లు చేసినప్పటికీ.. ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం చేస్తారని కాంగ్రెస్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు అధిష్టానం పిలుపు మేరకు రేవంత్‌రెడ్డి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఆయన వెంట షబ్బీర్ అలీ,సుదర్శన్‌రెడ్డి, బలరాంనాయక్ ఉన్నారు. ఢిల్లీకి చేరుకున్న రేవంత్‌కు తెలంగాణ భవన్ అధికారులు స్వాగతం పలికారు. ఇప్పటికే ప్రోటోకాల్ బృందం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది. అధికార వాహనాలతో కాన్వాయ్‌ను ఏర్పాటు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. డిజిపి రవిగుప్తా, జిఏడి ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ఇంటెలిజెన్స్ ఏడీజీ అనిల్‌కుమార్, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్య తదితరులు పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియంలో గురువారం జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. ప్రమాణస్వీకారానికి వచ్చేవారికి తగిన బందోబస్తు,ట్రాఫిక్,పార్కింగ్,భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను వేదిక వద్ద ఏర్పాటు చేయాలని వైద్యాఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.



# రేవంత్ సిఎం

## పలువురు సీనియర్లు పోటీపడినా.. ఆయననే వరించిన ముఖ్యమంత్రి పదవి

ఒక దశలో గట్టిగా పోటీ పడిన భట్టి, ఉత్తమ్

### రేపు ఎల్బీస్టేడియంలో ప్రమాణం.. పిసిసి చీఫ్‌గా కొనసాగింపు

### సీనియర్లకు సముచిత స్థానం: కెసి వేణుగోపాల్

### ఢిల్లీలో రోజంతా వాడివేడి చర్చలు

### రాహుల్ ప్రతిపాదనతో వెనక్కితగ్గిన అసమ్మతి

### రేవంత్ నాయకత్వాన్ని బలపరచిన 54 మంది ఎమ్మెల్యేలు



న్యూఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న కెసి వేణుగోపాల్. చిత్రంలో ఠాక్రే, డికే, భట్టి, ఉత్తమ్

**హైదరాబాద్,డిసెంబర్5,ప్రభాతవార్త:** తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది.తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తీసుకొంది.ముఖ్యమంత్రి గా రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించగానే ఆయన ఢిల్లీకి బయలుదేరారు. తెలంగాణ సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డి ఎంపిక చేశామని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ అధికారికంగా మంగళవారం సాయంత్రం ఆరున్నరకు ప్రకటించారు. తెలంగాణసిఎంగా గురువారం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. సీనియర్స్ అందరికి న్యాయం జరుగుతుందని కెసి వేణుగోపాల్ ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణాస్వీకారం చేస్తారని జోరుగా వినిపించింది.కానీఅదిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన మంగళవారం సాయంత్రం వరకు వెలువడకపోవడంతో ప్రతిష్ఠంభన కొనసాగుతూ వచ్చింది. ముఖ్యమంత్రి పదవి కోసం సీనియర్ల మధ్య పోటి పెరగడంతో అనిశ్చితి కొనసాగుతోన్నది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏఐసిసి అధ్యక్షుడికి సిఎల్‌పి నాయకుడి ఎంపిక బాధ్యత అప్పగిస్తూ ఏక వాక్యతీర్మానం చేయడంతో ఢిల్లీ కోర్టులో బాల్‌పడింది.ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయించిందని మధ్యాహ్నం నుంచి ప్రచారం జరుగుతున్నా ఎవరు అధికార పీఠం అధిరోహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. సోమవారం రాత్రి ఏడుగంటలకు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం వుంటుందని ఏర్పాట్లుచేసుకున్నా కాంగ్రెస్‌పార్టీలో అంతర్గతప్రజాస్వామ్యంవల్ల అది వాయిదాపడింది. తెరవెనుక ప్రయత్నాలు ≫2



## లోక్‌సభకు సమ్మక్క గిరిజన వర్సిటీ బిల్లు

### మూడేళ్లలో రూ.889.07 కోట్ల వ్యయం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీల (సవరణ) బిల్లు-2023 ప్రకటన లక్ష్యాల ప్రకారం సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ స్థాపనకు సంబంధించిన పేరు చేర్చుతూ ఇప్పుడున్న చట్టానికి సవరణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ బిల్లు ఉద్దేశాలు, లక్ష్యాల్లో కేంద్రం పేర్కొంది. ≫2



## 8న మిజో సిఎంగా లాల్దుహోమా ప్రమాణం

**ఐజ్వాల్, డిసెంబరు 5:** మిజోరమ్ ముఖ్యమంత్రిగా మాజీ ఐపిఎల్ అధికారి సీనియర్ నాయకుడు లాల్‌దుహోమా ఈనెల 8వ తేదీ ప్రమాణస్వీకారంచేయనున్నారు. స్వర్గీయ ప్రధాని మాజీ భద్రతా అధికారిగాకూడా పని చేసిన లాల్దుహోమా గతంలో కూడా ముఖ్యమంత్రిగాపనిచేసారు. రాష్ట్రగవర్నర్ కంభంపాటి హరిబాబును కలిసి తమను ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. జోరామ్‌పీపుల్స్ మూవ్‌మెంట్‌ను స్థాపించిన లాల్దుహోమా పార్టీ రాష్ట్ర అసెంబ్లీలో 27 స్థానాలు గెలుచుకుని ఏకైక అతిపెదనద పార్టీగా అవతరించింది. మొత్తం 50 స్థానాల అసెంబ్లీలో ఎంఎన్‌ఎఫ్‌నుంచి అధికారపగ్గాలను చేపడుతోంది. ఎంఎన్‌ఎఫ్, కాంగ్రెస్‌పార్టీల ≫2



మిచౌంగ్ తుపాను ధాటికి నేలకొరిగిన పంటలు

# రెడ్ అలర్ట్

### మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో భారీవర్షాలు

### గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు

### అత్యధికంగా అశ్వారావుపేటలో 96.8 మిల్లీ మీటర్ల వర్షం నమోదు

### కొత్తగూడెం, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు

### కలెక్టర్లతో విపత్తు నిర్వహణ శాఖ టెలికాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణపై మిచౌంగ్ తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను ప్రభావం రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణపై ఎక్కువగా ఉండనుంది. దీంతో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని తెలిపారు. దీనికి తోడు గంటకు 30 నుండి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు. ఈ మేరకు వివిధ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంట నుండి బుధవారం ఉదయం 8.30 గంటల వరకూ రాష్ట్రంలోని ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో అత్యంత భారీ వర్షాలు పడతాయని వీటికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. అలాగే సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందని వీటికి ఆరెంజ్ అలర్ట్, అక్కడక్కడా భారీ వర్షాలు పడే కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్లగొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాలన్నింటిలో ఉరుములు, మెరుపులతో కూడి, గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచ్చే అవకాశం ఉందని తెలిపారు. వీటితో పాటు, రాష్ట్రంలోని ఆసిఫాబాద్, సిరిసిల్ల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి, మెదక్, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడా ఒక మాదిరి వర్షాలు కురిసే వీలుందని వెల్లడించారు. ఇక ఈనెల 6వ తేదీ ఉదయం 8.30 గంటల నుండి 7వ తేదీ ఉదయం 8.30 గంటల వరకూ తెలంగాణలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్లకురిసే అవకాశంఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ముగులు, కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల,నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం,సిద్ధపేట జిల్లాలోనఅక్కడక్కడా వర్షాలు కురిసే వీలుందనిహైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. కాగా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం, భద్రాచలం తదితర జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అశ్వారావుపేట్, నేలకొండపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డిపల్లి, కల్లూరు, దమ్మపేట్, కూసుమంచి, కారేపల్లి, పాల్వంచ, తిరుమలాయపాలెం తదితర ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. సత్తుపల్లిలో కురుస్తున్న వర్షాలకు జేవీ ఆర్‌ఓసీలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. అలాగే నల్లగొండ, సూర్యాపేట్, యాదగిరి గుట్ట, దేవరకొండలో వర్షాలు కురుస్తున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా అశ్వారావుపేట్‌లో 96.8 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. కొత్తగూడెం జిల్లా మందపల్లెలో 60.5 మిల్లీ మీటర్లు, అంకంపాలెంలో 56.8 మిల్లీ మీటర్లు, ములకలపల్లిలో 49.8 మిల్లీ మీటర్లు, ఖమ్మం జిల్లా గంగారంలో 47.3 మిల్లీ మీటర్లు, సదాశివపాలెంలో 46.5 మిల్లీ మీటర్లు, భద్రాద్రి జిల్లా నాగుపల్లెలో 45.3 మిల్లీ మీటర్లు, మద్దుకూరులో 43 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డైంది. రాష్ట్రంలో భారీ నుండి అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో మిచౌంగ్ తుపాను ప్రభావంపై విపత్తు నిర్వహణ శాఖ వివిధ జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించింది. ఆశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ≫2

## కృష్ణాజలాలపై సమావేశం వాయిదా

**హైదారాబాద్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** కృష్ణా జలాల వివాదంపై బుధవారం జరుగాల్సిన కీలక సమావేశాన్ని కేంద్ర జలశక్తి వాయిదా వేసింది.మిచౌంగ్ తుఫాన్ కారణంగానే ఈ సమావేశంను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై తెలంగాణ ఏపి సిఎస్‌లతో పాటు కృష్ణానది యాజమాన్యం బోర్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నేతృత్వంతో ఈ సమావేశం డిసెంబర్ 2వ తేదిన ఉంటుందని ప్రకటించారు. డిసెంబర్ 3న కౌంటింగ్ వుండటంతో ఆరుకు వాయిదా వేశారు. మిచౌంగ్ తుఫాను తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్నది అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో తలమునకలైంది. ఈ పరిస్థితుల్లో సమావేశం నిర్వహించడం సబబు కాదని భావించిన కేంద్ర జలశక్తిశాఖ సమావేశంను వాయిదా వేయాలని నిర్ణయించింది. ఈనెల 8న సమావేశం నిర్వహించే అవకాశం వుంది.కృష్ణానది జలాల పంపిణీ ≫2

# అడిగితే ఆలోచిస్తాం

### కేబినెట్‌లో చేరడంపై సిపిఐ నేత నారాయణ

### కూనంనేనితో కలిసి రేవంత్‌తో భేటీ



మంగళవారం రేవంత్‌తో భేటీ అయిన కూనంనేని, నారాయణ

**హైదరాబాద్, డిసెంబరు 05, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న సందర్భంగా మంత్రివర్గంలో చేరాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిస్తే ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. టూరిజం అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంపై జ్యూడిషియల్ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలుతీసుకోవాలని నారాయణ డిమాండ్‌చేశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం బయటపడుతుందని భావించి విలువైన దస్త్రాలను తగులబెట్టారని నారాయణ విమర్శించారు. తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందరినీ కలుపుకుని విశాల దృక్పథంతో ముందుకెళ్తే రాజస్తాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గడ్‌లో ఇటువంటి వాతావరనం లేదన్నారు. తెలంగాణ తరహా రాజస్థాన్, మధ్యప్రదేశ్ యువతను ప్రోత్సహించలేదని, ఎవరినీ కలుపుకుని పోకుడా ఒటెద్దు పోకడగా వ్యవహారించిందని నారాయణ విమర్శించారు.చత్తీస్‌గడ్‌లో 7నియోజకవర్గాల్లో కమ్యూనిస్టుపార్టీ ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ అక్కడ సీట్ల కేటాయింపు సక్రమంగా జరగలేదన్నారు. తెలంగాణ మినహా మిగిలిన రాష్ట్రాల్లో కాంగ్రెస్ సరిగా వ్యవహారించలేదనానరు. ఇండియా కూటమి బలపడాలని, దేశంలో బీజేపీ ప్రమాదకరమని, వ్యవస్థలను నాశనం చేస్తుందని నారాయణ విమర్శించారు. బీజేపీ తీవ్రవాదంతోనే ప్రమాదమని మండిపడ్డారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికైనా పొరపాట్లను గుర్తించాలని సూచించారు. కేంద్రంలో బీజేపీ వ్యతిరేక కూటమి బలపడేందుకు కాంగ్రెస్ కృషి చేయాలన్నారు. అధికార అహంభావం, కక్ష సాధింపు చర్యలు అవినీతిలో బీఆర్‌ఎస్‌ను ముంచాయని చెప్పారు. ఏపీలో ప్రధాన రాజకీయ పార్టీల్లోస్పష్టమైన వైఖరి రాలేదన్నారు. బీజేపీ దయా దాక్షిణ్యం లేని పార్టీ అని అభివర్ణించారు. దేశాన్ని ఒక ≫2



## కొత్త మంత్రులు ఎవరెవరో?

### మంత్రవర్గ కూర్పుపై అధిష్ఠానం దృష్టి

### రేవంత్ సిఫార్సులకు ప్రాధాన్యత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్5:** తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరు ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఆయనను పిసిసి అధ్యక్షుడిగా కూడా కొనసాగించనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రులను నియమించే విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి సారించింది. తెలంగాణ కొత్త ప్రభుత్వంలో మంత్రులెవ్వరన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ సాధించి అధికారంలోకి వచ్చిన మంత్రివర్గం 7వ తేదీన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనుంది. పూర్తిస్థాయి మంత్రివర్గం ఒకేసారిబాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రితో కలిపి 18 మందితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి కాకుండా మరో 16 మందికి అవకాశం ఉంది. ఈ విషయంలో అధిష్ఠానం కాబోయే సిఎం రేవంత్‌రెడ్డినే సంప్రదిస్తున్నట్లు సమాచారం. కేబినెట్ కూర్పులో రేవంత్ కూడా అధిష్ఠాన పెద్దలతో మాట్లాడిన తర్వాతే ≫2

## సిఎంఒలో తెలుగు అధికారులకు పెద్దపీట!

### వివరాలు కోరిన రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 05 , ప్రభాతవార్త:** ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే చీఫ్ మినిస్టర్ ఆఫీస్ (సిఎంఒ) కార్యాలయానిదే ప్రధాన పాత్ర. ముఖ్యమంత్రి, ప్రభుత్వ నిర్ణయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమన్వయం చేసుకుంటూ అక్కడి నుంచే కార్యదర్శులు, కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ (ఆర్‌డిఓ)లకు ఆదేశాలు వెళతాయన్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో కొత్త సర్కార్ కొలువు తీరిన వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయంలో భారీ మార్పులు జరగనున్నాయి. విధి నిర్వహణలో మెరుగైన పనితీరును కనబర్చిన అధికారులను సిఎంఒలోని తీసుకోవాలని సిఎంగా బాధ్యతలు తీసుకోబోతున్న రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ప్రతిభ, సమర్థులైన అధికారులుగా పేరున్న వారిని గత ప్రభుత్వం పక్కన బెట్టిందని అలాంటి వారికి చీఫ్‌మినిస్టర్ ఆఫీస్(సిఎంఒ)లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఉత్తరాదికి చెందిన సమర్థులైన అధికారులను విస్మరించకుండానే పనితీరు బాగున్న తెలుగు అధికారులకు ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్ అనుకుంటున్నట్లు చెబుతున్నారు. సిఎంగా రేవంత్ రెడ్డిని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించిన తర్వాత పెద్ద సంఖ్యలో ఐఎఎస్, ఐపిఎస్ ఇతర ఉన్నతాధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు, బోకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అందులో తమను ≫2



అధిష్ఠానం పిలుపుతో మంగళవారం బేగంపేట ఎయిర్‌పోర్టు నుండి ఢిల్లీ వెళ్తున్న రేవంత్ రెడ్డి

# రేవంత్ సిఎం

≫ ముఖ్యమంత్రి పదవి ఆశించేవారు తీవ్రంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డికి పాలనపగ్గాలు అందిస్తారని అందరు భావించినప్పటికి సిఎల్‌పి సమావేశానికి ముందు మాజీ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క ,మాజి పిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తమ పేర్లను పరిశీలించాలని మొండిగా వారు వ్యవహరించడంతో అదిష్ఠానం కూడా అడుగు ముందుకు సాహసంగా వేయలేని పరిస్థితి నెలకొంది. గెలిచిన ఎమ్మెల్యేలలో 54 మంది మాత్రమే రేవంత్‌రెడ్డిని బలపరుస్తూ సంతకాలు చేశారని ఏఐసిసి పరిశీలకులు తెలుపుతున్నారు..ఢిల్లీలో మంగళవారం సాయంత్రం వరకు ఉత్కంఠభరింగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రముఖ నాయకులైన భట్టి విక్రమార్క, ఉత్తమకుమార్‌రెడ్డి ఢిల్లీకి చేరుకొని మల్లిఖార్జునఖర్గేను కలిసారు. మొదట ఉదయం పదిన్నరకు ఢిల్లీలో కర్నాటక ఉపముఖ్యమంత్రి ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్‌తో ఉత్తమ్‌కుమార్ సమావేశమైనారు. సిఎం అభ్యర్థిగా ఎవరి పేరు ప్రకటించినా తనకు ఆమోదమని ఉత్తమ్ తెలిపారు. మధ్యాహ్నం మల్లికార్జున ఖర్గేతో రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్ శివకుమార్ భేటి అయ్యారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాహుల్‌గాంధీ మొగ్గుచూపారు అంతేకాదు ఆయన పేరును ఖరారు చేయాలని కూడా సూచించారు. అనంతరం మంత్రి వర్గం కూర్పుతో సహా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చించారు. తొలుత శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపి అక్కడ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తెలిపి అనంతరం రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలనే నిర్ణయం చేశారు. అయితే సీనియర్ల ఈ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనితో హైదరాబాద్‌లో జరుగాల్సిన ముఖ్యమంత్రి ప్రకటన ఢిల్లీలోనే జరిపినారు. మంగళవారం మధ్యాహ్నం నిర్ణయం జరిగినప్పటికి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు ఇప్పటికి సిఎం అభ్యర్థినిర్ణయంకాలేదని సాయంత్రం ఐదు వరకు ఖరాఖండిగా ఆయన చెపుతూనే వచ్చారు. ముఖ్యమంత్రి రేసులో నేను ఇప్పటికీ వున్నానని ఉత్తమ్ ప్రకటిస్తూ ఎంతకు వెనక్కి తగ్గలేదు. దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నానని ఏనాడు పార్టీలు మారలేదని ఏడుసార్లు వరుసగా గెలిచానని ఆయన ప్రకటించారు. భట్టీవిక్రమార్క నా పీపుల్స్ మార్చ్ కారణంగానే కాంగ్రెస్ పునర్జీవమైందనీ,నేటి విజయానికి కారణం అంటూ ఒత్తిడి పెంచారు. ఢిల్లీలో కెసి వేణుగోపాల్ నివాసంలో సాయంత్రం ఆరున్నర వరకు శివకుమార్, మాణిక్‌రావ్‌ఠాక్రే ఉత్తమ్ కీలక భేటి జరిగింది. రాహుల్‌గాంధీ మొదటి నుంచి రేవంత్ ఒక్కపేరును మాత్రమే ప్రకటించారని విశ్వసనీయసమాచారం.ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్, మురళీధర్ కూడా రేవంత్ పేరు మాత్రమే ఎంపిక చేశారనితెలిసింది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే దీపాదాస్ మున్షీ, కర్నాటక మంత్రి కెకెజార్జ్ లు భట్టివిక్రమార్కవైపు మొగ్గుచూపారని తెలిసింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అజయ్‌కుమార్ మొగ్గుచూపారు. దీపాదాస్ మున్షి కెకెజార్జీలు భటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి దామోదరరాజనర్సింహా పేరును సూచించారు. రాహుల్ గాంధీ రేవంత్‌కు మద్దతు పలకడంతో సీనియర్లు వెక్కి తగ్గారు. రేవంత్‌రెడ్డితో చర్చించి మంత్రి వర్గంకూర్పుచేయడానికి అదిష్ఠానంఆయను ఢిల్లీకి పిలిపించింది. దీనితో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. సీనియర్‌లు రేవంత్‌కు సిఎం పదవి రాకుండా విశ్వప్రయత్నం చేసినా చివరకు ఆయనకే ముఖ్యమంత్రి పదవి వరించింది.

**ముఖ్యమంత్రిగా ఎంపిక చేసిన నేతలకు కృతజ్ఞతలు : రేవంత్‌రెడ్డి**

తెలంగాణ ముఖ్యమంత్రిగా నన్ను ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖార్గేకు, కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ కెసివేణుగోపాల్‌కు, రాహుల్‌గాంధీ, ప్రియాంక వధేరాకు ఏఐసిసి పరిశీలకులు తెలంగాణ ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే, డికెశివకుమార్‌లకు టిపిసిసి అధ్యక్షుడు సిఎల్‌పి నేత రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోనియాగాంధీ కలలు కన్న ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణంకు కృషిచేస్తాని ఆయన ప్రకటించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా పారదర్శకంగా వ్యవహరించి వారి నమ్మకంను నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

**రేవంత్‌రెడ్డి ఇంటివద్ద నెలకొన్న సందడి**

ముఖ్యమంత్రి ప్రకటన కెసి వేణుగోపాల్ చేయగానే రేవంత్ రెడ్డి ఇంటి వద్ద సందడి నెలకొంది. పెద్ద ఎత్తున ఆయన అభిమానులు కొడంగల్ నుంచి ఆయన ఓటర్లు ఇంటికి చేరి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లుపంచుకున్నారు. టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తంచేశారు.

రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు

రేవంత్‌రెడ్డి పేరు ఖరారుకాగానే హోటల్‌లో గత 48గంటలుగా బసచేస్తున్న ఎమ్మెల్యేలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌లో రేవంత్‌రెడ్డి ఉండే గది వద్ద పోలీసులు భద్రతను పెంచారు.

## సిఎంఒలో తెలుగు అధికారులకు పెద్దపీట!

≫ సిఎంఒలోకి తీసుకునే విషయం పరిశీలించాలని ఇప్పటికే కొందరు ఐఎఎస్ అధికారులు అభ్యర్థించారని తెలిసింది. అంతేగాక సినియర్ కాంగ్రెస్ నేతలు కూడా సిఫార్సు చేశారని సమాచారం. ఎవరెవరిని తీసుకోవాలనే విషయమై రేవంత్ రెడ్డి ఆరా తీస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ఒకరు చెప్పారు. అధికారుల పనితీరుతో పాటు గత చరిత్రను కూడా తెలుసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే లిస్టు సిఎస్‌కు అందనుంది. ప్రస్తుతం సిఎంఒలో సిఎం ముఖ్య కార్యదర్శిగా ఎస్ నర్సింగరావు, కార్యదర్శులుగా స్మితా సబర్వాల్, రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శులుగా కె భూపాల్ రెడ్డి, పి రాజశేఖరరెడ్డి, ప్రియాంక వర్గీస్ ఉన్నారు. ఇప్పుడున్న వారిలో ఒకరిద్దరు తప్ప మిగతా వారిని మార్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఆత్మహత్య చేసుకుంటున్న కూలీలు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** రైతులు, రోజువారి కూలీల ఆత్మహత్యలపై నేషనల్ క్రైమ్ రికార్డ్స్‌లో బ్యూరో సంచలన విషయాలను బయటపెట్టింది. దేశంలో ప్రతిరోజు 154 మంది రైతులు, రోజువారి కూలీలు ఆత్మహత్య చేసుకుంటున్నారని నివేదిక పేర్కొంది. ఆత్మహత్య చేసుకుంటున్న వారిలో కుటుంబ సమస్యలు, అనారోగ్యం వల్లే అత్యధికంగా మరణిస్తున్నారని వెల్లడించింది. 2021లో ఈ సంఖ్య 144గా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో యేటా దేశంలో జరిగే నేరాలపై ఇచ్చే వార్షిక నివేదికను 2022 సంవత్సరానికి విడుదల చేసింది. మొత్తం ఆత్మహత్యల్లో వ్యవసాయరంగంలో పనిచేసేవారు 6.6 శాతం కాగా రోజువారి కూలీలు 26.4 శాతం మేర ఉన్నారు. అంటే 2022 యేడాదికి మొత్తం 1,70,924 మంది ఆత్మహత్యచేసుకోగా అందులో రోజువారి కూలీలే 44,713 మంది ఉన్నారు. ఇందులో మగవారి సంఖ్య 41,433 కాగా స్త్రీల సంఖ్య 3,752గా ఉంది. 2021లో ఆత్మహత్య చేసుకున్న రోజువారి కూలీలు 25.6 శాతంగా ఉన్నారు. 2022 నివేదిక ప్రకారం ఆత్మహత్యలు చేసుకున్న స్వయం ఉపాధి, వృత్తి నిపుణులు 9.6 శాతంగా ఉన్నారు. ఇందులో 14,395 మంది ఉద్యోగులు కాగా, 18,357 మంది స్వయం ఉపాధి వ్యక్తులు బాధితులుగా నమోదయ్యారు. 2022 యేడాదికి మొత్తం ఆత్మహత్యల్లో నిరుద్యోగులు 9.3 శాతంగా ఉన్నారు. ఎన్సీఆర్‌బి డేటా ప్రకారం 2022 సంవత్సరానికి దేశంలో మొత్తం 1,70,924 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 2021లో ఈ సంఖ్య 1,64,033గా ఉంది. 2021తో పోల్చితే 2022లో దాదాపు 4 శాతం మేరకు ఆత్మహత్యల సంఖ్య పెరిగింది. ఈ యేడాది ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ ముందు వరుసలో ఉన్నాయి.

## కృష్ణాజలాలపై సమావేశం వాయిదా

≫ విషయంలో ఇరు రాష్ట్రాలు సమన్వయంతో ఉండాలని త్వరలో ఏర్పాటు చేయబోయే సమావేశంలో ఇరురాష్ట్రాల వివాదాలు ఉభయులకు లాభం కలిగేరీతిలో పరిష్కరిస్తామని జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ హామి ఇచ్చారు. కృష్ణాజలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపి తెలంగాణ రాష్ట్రాలకు తగు న్యాయం చేసేందుకు వివాదపరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

## లోక్‌సభకు సమ్మక్క గిరిజన వర్సిటీ బిల్లు

≫ సమక్క, సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అక్కడి ప్రజలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. గిరిజన కళలు, సంస్కృతి, సంప్రదాయాలపై పరిశోధనలు చేయడానికి, ఈ విషయాల్లో ఆధునిక సాంకేతికతను ప్రోత్సమించడానికి ఇది బాటలు వేస్తుందని వివరించారు. గిరిజనుల చదువులపై దృష్టి సారించడంతో పాటు, కేంద్ర యూనివర్సిటీలు చేసే ఇతర కార్యకలాపాలనూ ఈ విశ్వవిద్యాలయం నిర్వహిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం ఈ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వెల్లడించారు. ఇందుకోసం 2009 కేంద్ర విశ్వవిద్యాలయాల చట్టాన్ని సవరించి అందులో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పేరును చేర్చుతున్నట్లు పేర్కొన్నారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం ఏడేళ్లలో 889.07 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుందని తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఇటీవల తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ మేరకు దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టింది. కాగా దేశంలోనే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాల్లో సమ్మక్క, సారక్క విశ్వవిద్యాలయం మూడోవది కానుంది. వచ్చే ఏడాది నుండి ఇందులో తరగతులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు వెల్లడించాయి. తాత్కాలిక క్యాంపస్ కోసం ములుగు జిల్లా జకారంలోని యువజన శిక్షణ కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్దం చేసినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారానే ఇందులో ప్రవేశాలను కల్పించనున్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో కెన్యా ప్రెసిడెంట్ విలియం శామూ రుటోకు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

## మంత్రులు ఎవరెవరో?

≫ సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ నుంచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మెదక్ నుంచి మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహా, కరీంనగర్ నుంచి శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ నుంచి జూపల్లి కృష్ణారావు, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్క,ఆదిలాబాద్ నుంచి ప్రేమ్‌సాగర్,జి.వివేక్, నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్లను పరిగణలోకి తీసుకుని కేబినెట్‌లో చోటు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే జగిత్యాల నుంచి జీవన్‌రెడ్డి ఓడిపోయినా ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. సీనియారిటిని పరిణలోకి తీసుకుని ఆయనకు అవకాశం ఇస్తారో లేదో చూడాల్సి ఉంది. మైనారిటీ వర్గం నుంచి పోటీ చేసిన వారంతా ఓడిపోయారు. ఈ తరుణంలో షబ్బీర్ అలీని మంత్రివర్గంలోకి తీసుకుని మండలికి పంపుతారనే సమాచారం ఉంది. ఖమ్మం జిల్లాలో ఉన్న పోటీని పరిగణనలోకి తీసుకుని అసెంబ్లీ స్పీకర్‌గా తుమ్మల నాగేశ్వరరావును నియమించే అవకాశం ఉంది. ఐటీ మంత్రిత్వ శాఖను శ్రీధర్‌బాబు లేదా కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించే అవకాశం ఉంది. ఆర్థిక శాఖను ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అప్పగించే అవకాశం ఉంది. రెవెన్యూ,జిఏడి సిఎం పరిధిలో ఉండనుంది. ఉత్తమ్ ఆసక్తి చూపకపోతే ఆయన భార్య పద్మావతికి అవకాశం ఇవ్వవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. భట్టి విక్రమార్కకు డిప్యూటీ సిఎంతో పాటు హోమ్ శాఖను అప్పగించనున్నారని తెలుస్తోంది. ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి ఏదైనా కేబినెట్ ర్యాంక్ పోస్ట్ ఇచ్చే అవకాశం ఉంది. కేబినెట్ కూర్పు సందర్భంగా ఉమ్మడి జిల్లాలన్నీ కవర్ అయ్యేలా చూడటంతో పాటు. సామాజిక సమీకరణాలు, సీనియారిటీనీ కూడా పరిగణలోకి తీసుకోనున్నారని సమాచారం. ఉమ్మడి జిల్లాల వారీగా పరిశీలిస్తే ప్రత్యేకించి మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మ,వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు గెలిపొందారు. గతంలో మంత్రులుగా పనిచేసిన అనుభవంతో పాటు రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వారు. గతంలో ఎంపీలుగా చేసి ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన వారిని మంత్రి పదవులకు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. గెలిచిన వాళ్లలో తొలి నుంచి కాంగ్రెస్‌తో ఉన్నవాళ్లకు ప్రాధాన్యత ఇచ్చేఅవకాశం ఉంది. మంత్రివర్గంలో సర్దుబాటు కుదరకపోతే పలువురు కార్పొరేషన్ పదవులు, జిల్లాల్లో పార్టీ బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. కొత్తగా గెలిచిన వాళ్లకు నూతన కేబినెట్‌లో చోటు లభించకపోవచ్చునని తెలుస్తోంది.

**రేవంత్‌కు అధిష్టానం లక్ష్మణరేఖ**

ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణం చేయనున్న టిపిసిసి చీఫ్, ఎమ్మెల్యే ఎ రేవంత్ రెడ్డికి సొంతంగా నిర్ణయాలు తీసుకునే వీలుండదు. ప్రభుత్వపరంగా తీసుకునే ఏ నిర్ణయమైనా పార్టీలో చర్చించాల్సిందే. పార్టీలో చర్చించి ఆమోదం పొందిన తర్వాతనే ముందుకు పోవాల్సి ఉంటుంది. ఈ మేరకు లక్ష్మణరేఖ విధించింది. ఈ విషయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ స్వయంగా ప్రకటించారు. సిఎల్పీ నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు సినియర్ ఎమ్మెల్యేలు మల్లు భట్టి విక్రమార్క , ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దామోదర రాజనరసింహ తదితరులు పోటి పడడంతో మధ్యేమార్గంగా ఈ లక్ష్మణ రేఖ గిసింది.

అంతేగాక ముఖ్యశాఖలను ముఖ్యనేతలకు కేటాయించాలని నిర్ణయించింది. అందుకే రేవంత్ రెడ్డిని ఢిల్లీకి పిలిపించి శాఖలను కేటాయించిందని సమాచారం. కర్నాటక మాదిరిగా డిప్యూటి సిఎంతో పాటు టిపిసిసి చీఫ్ బాధ్యతలను కూడా మల్లు భట్టి విక్రమార్కకు ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం వారం పదిరోజుల్లో బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 562279
2nd Prize Rs.7000/- 97168
3rd Prize Rs.3500/-
05015 16608 32537 34667 58625
62042 66320 69725 82557 87111
4th Prize Rs.200/-
1075 2186 3168 6963 7838 7931 8826
9384 9421 9661
5th Prize Rs.100/-
1168 1260 1619 2137 2464 5039 5968
6255 8921 9635
6th Prize Rs.50/-
0235 1263 3058 4559 6147 7281 8794
0315 1313 3563 4572 6221 7420 8866
0551 1426 3614 4748 6242 7513 9193
0575 1494 3722 4786 6308 7538 9371
0611 1508 3747 4942 6529 7777 9377
0699 1549 3927 4972 6582 8000 9539
0757 1695 3930 4987 6772 8050 9586
0848 1818 4044 5121 6804 8086 9601
0921 2049 4119 5199 7007 8251 9652
0943 2066 4200 5375 7053 8257 9957
0973 2293 4222 5457 7084 8373
1011 2441 4294 5719 7097 8382
1078 2596 4380 5960 7098 8424
1195 2747 4487 6085 7151 8673
1232 2961 4489 6095 7252 8769

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 635909
2nd Prize Rs.7000/- 65061
3rd Prize Rs.3500/-
03154 10322 19529 29968 39953
45112 50851 51521 58837 83342
4th Prize Rs.200/-
0551 0854 1631 3000 3114 3747 3858
4567 6807 7572
5th Prize Rs.100/-
0187 0813 0865 1804 2601 3285 3608
7745 9095 9567
6th Prize Rs.50/-
0141 1608 3462 4610 5865 7040 8695
0257 1663 3524 4638 5932 7097 8951
0381 2020 3582 4711 5963 7102 9126
0408 2050 3646 5012 5971 7107 9151
0517 2165 3757 5016 6050 7202 9177
0539 2212 3800 5022 6070 7231 9184
0568 2389 3845 5043 6282 7245 9237
0590 2426 4040 5176 6504 7415 9307
0621 2788 4156 5234 6586 7525 9780
0738 2841 4257 5249 6615 7759 9899
0978 2941 4366 5368 6681 7782
1091 3011 4391 5388 6707 7817
1250 3090 4447 5634 7008 7854
1316 3188 4467 5704 7027 8516
1399 3247 4509 5754 7031 8647

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 839737
2nd Prize Rs.7000/- 41335
3rd Prize Rs.3500/-
03791 03820 18802 20337 29008
37986 53652 62853 80224 99946
4th Prize Rs.200/-
0424 2871 3464 3625 4332 4528 5173
8013 8743 9876
5th Prize Rs.100/-
1471 2255 4183 4239 4350 7976 8336
9037 9203 9434
6th Prize Rs.50/-
0089 1426 3185 4234 6258 7815 9036
0178 1490 3283 4303 6260 7943 9211
0187 1594 3318 4521 6520 8077 9253
0200 1848 3483 4663 6543 8089 9267
0222 2013 3556 4712 6646 8163 9520
0388 2126 3588 5046 6746 8222 9658
0521 2171 3658 5594 6894 8242 9663
0635 2311 3698 5677 6953 8412 9699
0930 2377 3935 6000 7024 8470 9794
0961 2545 4091 6010 7110 8494 9949
1008 2711 4170 6047 7329 8561
1081 2886 4177 6064 7443 8586
1109 2920 4220 6075 7510 8767
1210 3114 4222 6079 7529 8798
1327 3125 4229 6144 7690 8825

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 481628
2nd Prize Rs.7000/- 53397
3rd Prize Rs.3500/-
18123 28732 32946 33782 59984
62251 72018 81890 87304 97051
4th Prize Rs.200/-
0753 1241 1930 2657 4249 4329 4884
7053 7801 8703
5th Prize Rs.100/-
2038 4614 4926 5319 5365 6679 8194
8614 8870 9462
6th Prize Rs.50/-
0003 1912 3355 4654 5771 6730 8605
0105 2007 3369 4707 5786 6735 8628
0169 2008 3395 4785 5890 6850 8734
0194 2107 3557 4817 5905 6934 8738
0427 2129 3617 4954 5971 7006 8792
0522 2512 3749 5119 5977 7105 8942
0630 2519 3876 5170 6010 7141 9023
0749 2549 3947 5226 6013 7373 9439
0758 2555 4058 5254 6382 7409 9639
1080 2619 4210 5366 6414 7472 9744
1102 2844 4448 5467 6424 7574
1165 2967 4500 5486 6451 7746
1184 3107 4601 5505 6559 7966
1321 3341 4630 5535 6599 8357
1669 3345 4634 5645 6703 8565

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 276263
2nd Prize Rs.7000/- 04271
3rd Prize Rs.3500/-
09366 09548 22983 30171 33481
40599 53404 73903 75103 97561
4th Prize Rs.200/-
0871 1131 2042 3904 4177 7965 9167
9340 9649 9922
5th Prize Rs.100/-
0966 1286 1380 1614 2266 3960 5510
6869 6908 7582
6th Prize Rs.50/-
0164 1546 3118 5137 7267 8328 9311
0167 1747 3218 5191 7271 8331 9338
0180 1796 3239 5195 7307 8367 9394
0184 1877 3448 5289 7488 8428 9722
0288 1987 3505 5341 7568 8445 9728
0448 2024 3598 5343 7599 8505 9743
0462 2114 3947 5401 7674 8624 9762
0510 2204 3966 5580 7700 8831 9820
0786 2207 4125 6270 7709 8835 9901
0854 2396 4157 6451 7788 8851 9972
1143 2502 4258 6763 7929 8871
1171 2579 4400 6983 7979 8974
1235 2864 4542 7030 8071 9045
1311 2950 4668 7048 8253 9132
1391 2973 4678 7139 8319 9210

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 187586
2nd Prize Rs.7000/- 90216
3rd Prize Rs.3500/-
01414 08353 16468 35402 39987
60582 77562 83755 93147 96794
4th Prize Rs.200/-
0243 0690 1910 2248 2444 5777 6808
7222 9364 9898
5th Prize Rs.100/-
0008 0141 0788 1347 2405 4259 4864
5728 6960 8494
6th Prize Rs.50/-
0207 1740 3545 4914 5818 7092 8498
0261 1916 3677 5054 5829 7160 8609
0267 2011 3718 5145 5838 7479 8720
0350 2101 3818 5149 6023 7503 8725
0445 2366 3989 5154 6061 7512 8740
0720 2392 4043 5158 6103 7642 8804
0806 2533 4088 5168 6373 7701 9175
0919 2598 4309 5173 6406 7992 9423
1108 2629 4312 5249 6422 8054 9607
1296 2705 4343 5352 6440 8058 9664
1304 2897 4434 5359 6737 8121
1312 3023 4525 5420 6876 8179
1506 3088 4650 5435 6932 8261
1592 3422 4711 5533 6994 8396
1693 3526 4812 5572 7055 8405

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 315223
2nd Prize Rs.7000/- 20243
3rd Prize Rs.3500/-
01455 02007 24414 24650 29348
61591 62148 64438 77199 82086
4th Prize Rs.200/-
0181 0708 1604 1718 1806 5548 5677
6151 8881 9626
5th Prize Rs.100/-
2044 2172 3695 3737 4467 5341 7245
7915 8075 9221
6th Prize Rs.50/-
0145 1932 3189 4379 5058 7159 8845
0152 1976 3355 4392 5221 7309 9051
0673 2197 3435 4446 5343 7396 9225
0752 2302 3477 4490 5367 7442 9250
0788 2462 3588 4511 5674 7485 9256
1062 2596 3648 4541 5679 7537 9565
1089 2614 3865 4575 6023 7559 9645
1151 2616 3948 4619 6135 7870 9738
1194 2689 3964 4688 6389 7906 9765
1249 2829 4022 4711 6420 8151 9902
1346 2890 4141 4719 6564 8411
1424 2898 4221 4851 6603 8453
1583 2928 4276 4936 6623 8457
1726 2937 4298 4945 6900 8711
1735 3056 4304 4950 7016 8712

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 913133
2nd Prize Rs.7000/- 62564
3rd Prize Rs.3500/-
01761 02080 18307 30792 39379
61165 75716 77055 89895 90043
4th Prize Rs.200/-
1805 2252 2794 3738 4167 5406 7452
8345 8507 9286
5th Prize Rs.100/-
2140 2262 3417 4146 6045 7830 8225
9594 9958 9970
6th Prize Rs.50/-
0106 1572 3154 4762 5726 7715 9243
0130 1699 3283 4849 6069 7757 9409
0202 2047 3515 4943 6127 7809 9484
0266 2131 3870 4979 6251 7824 9494
0422 2233 3898 5253 6391 7833 9502
0428 2326 3946 5282 6393 7840 9676
0452 2378 3973 5287 6539 7851 9811
0720 2526 4080 5305 6753 8417 9837
1146 2668 4109 5313 6784 8450 9925
1265 2720 4292 5328 6878 8678 9985
1313 2893 4301 5337 6936 8722
1329 2974 4494 5472 7048 8737
1393 2981 4584 5541 7147 9171
1457 3112 4610 5561 7508 9182
1569 3137 4680 5579 7677 9227

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 653600
2nd Prize Rs.7000/- 44830
3rd Prize Rs.3500/-
04379 05707 12225 23878 34126
55328 57711 60236 84940 95704
4th Prize Rs.200/-
1676 1731 2198 3006 3625 4516 5023
5175 7086 9886
5th Prize Rs.100/-
0109 1114 1974 2637 4807 5327 5822
5922 6974 9686
6th Prize Rs.50/-
0222 1095 2160 3932 5618 7037 8894
0333 1202 2274 3958 5926 7187 9112
0360 1326 2386 4213 5971 7303 9134
0394 1393 2515 4255 6054 7353 9218
0485 1721 3000 4293 6182 7655 9331
0519 1767 3010 4426 6331 7782 9525
0578 1773 3031 4429 6496 7989 9568
0592 1834 3048 4435 6582 7992 9826
0598 1875 3351 4682 6590 8116 9926
0764 1907 3494 4936 6612 8141 9972
0836 1961 3674 4945 6756 8174
0867 2009 3731 5132 6822 8282
0956 2068 3750 5203 6928 8328
0999 2116 3779 5497 7014 8393
1074 2133 3829 5577 7032 8562

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 734336
2nd Prize Rs.7000/- 54998
3rd Prize Rs.3500/-
18930 24405 26761 36634 43154
53076 60334 70004 70747 94448
4th Prize Rs.200/-
0462 4038 4289 6550 6664 6708 8751
9198 9452 9918
5th Prize Rs.100/-
0811 0894 1431 2497 4187 5468 7060
7955 8236 9861
6th Prize Rs.50/-
0179 1177 2343 3873 5982 7697 8789
0219 1214 2528 3931 6065 7709 8886
0274 1299 2554 3989 6492 7744 8929
0353 1366 2669 4161 6530 7783 8957
0492 1370 2676 4420 6671 8075 9253
0575 1417 2880 4432 6705 8189 9351
0661 1538 2896 4575 6750 8292 9396
0666 1585 3168 4918 6842 8293 9705
0705 1602 3351 5054 6844 8318 9732
0726 1701 3374 5143 6980 8343 9763
0841 1706 3404 5180 7249 8347
0870 1708 3557 5258 7385 8441
0922 1855 3583 5800 7458 8476
1089 2109 3727 5927 7554 8675
1165 2248 3797 5969 7573 8723

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 546268
2nd Prize Rs.7000/- 57621
3rd Prize Rs.3500/-
13289 24114 35752 46848 68108
68638 79222 79909 81319 92254
4th Prize Rs.200/-
1192 1515 1705 2734 6950 7422 8025
8026 8325 9519
5th Prize Rs.100/-
0761 4831 7372 7498 7611 7951 9277
9450 9563 9954
6th Prize Rs.50/-
0000 1532 3137 4748 6201 7524 8966
0025 1600 3305 4795 6204 7544 9007
0229 1747 3337 4806 6228 7613 9152
0236 1812 3513 4890 6230 7623 9180
0287 1878 3611 4911 6338 8004 9208
0564 1981 3831 5118 6452 8028 9630
0609 2047 4049 5137 6472 8099 9669
0697 2092 4362 5232 6495 8141 9777
0732 2485 4395 5381 6567 8480 9896
0736 2517 4398 5406 6822 8544 9967
1047 2636 4413 5770 7261 8587
1099 2920 4470 5879 7288 8607
1100 2930 4516 5952 7314 8729
1322 2935 4555 5974 7462 8883
1333 3035 4572 5983 7499 8930

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 434942
2nd Prize Rs.7000/- 67645
3rd Prize Rs.3500/-
12570 23903 34244 45673 56844
67309 67837 78823 89449 91447
4th Prize Rs.200/-
1145 4274 4463 4758 4944 6692 6746
8601 8857 9742
5th Prize Rs.100/-
0108 0313 0749 2441 2669 3222 4125
5011 5870 5910
6th Prize Rs.50/-
0111 1140 2868 5052 6288 8257 9246
0175 1172 2946 5143 6298 8308 9399
0276 1334 3001 5196 6781 8396 9441
0281 1451 3302 5325 6986 8478 9500
0367 1463 3444 5350 7077 8540 9503
0438 1472 3467 5412 7185 8660 9799
0457 1478 3835 5431 7227 8696 9814
0479 1928 3987 5495 7615 8785 9893
0484 1953 4182 5632 7834 8792 9991
0534 2022 4238 5647 7869 8824 9993
0605 2086 4300 5695 7934 9085
0692 2298 4421 5747 8137 9157
0776 2402 4850 5795 8156 9210
0793 2763 4949 6073 8204 9211
0846 2764 5051 6136 8222 9242

## వారం - వర్జ్యం

తేది : 06-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
నవమి రా.3.04, ఉత్తర పూర్తి,
వ.ఉ.11.40-1.28,
దు.ఉ.11.35-12.20
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. వాహన యోగం.

**వృషభం :** అవసరాలకు తగినంత ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు. ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది.

**మిథునం :** ప్రతి విషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**సింహం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది

**కన్య :** మీ హోదాను పెంచే విధంగా సంతానం అభివృద్ధిపథంలో పయనిస్తారు. దైవదర్శనం.

**తుల :** నూతన వ్యక్తితో పరచయం మిత్రత్వానికి దారి తీస్తుంది. మిత్ర వర్గంలో కొంతమంది మీతో విభేదిస్తారు.

**వృశ్చికం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. దైవ చింతన కలిగి ఉంటారు.

**ధనుస్సు :** ఎదుటి వారికి మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు. చేబదుళ్ళను అధికంగా చేస్తారు.

**మకరం :** సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. స్వల్ప ధనలాభ సూచన. దైవదర్శనం.

**మీనం :** సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 8న మిజో సిఎంగా లాల్దుహోమా ప్రమాణం

≫ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నాలు గు దశాబ్దాలపాటు పాలన సాగించిన ఎంఎన్ ఎఫ్‌ను ఈ ఎన్నికల్లో జడ్పీఎం ఓడించి పాలన పగ్గాలుచేపడుతోంది. ఈ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్ పది స్థానాలు మాత్రమే గెలిచింది. కాంగ్రెస్ కేవలం ఒకే ఒక్కస్థా నంతోను, బిజెపి రెండుస్థానాలకే పరిమితం అయ్యాయి. సెర్చిప్ నియోజకవర్గంనుంచి ఎన్నికైన వెంటనే లాల్దుహోమా మాట్లాడుతూ జడ్పీఎం కౌన్సిల్ నాయకులు ఏడాది క్రితమే తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారన్నారు. ఒక కొత్తవ్యవస్థకోసం, మార్పురావాలని ప్రజలు కోరుకున్నారని సుపరిపాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా అస్సాంతో ఉన్న సరిహద్దు వివాదాన్ని కూడా పరిష్కరించుకుంటామని చెప్పారు.

## అడిగితే ఆలోచిస్తాం

≫ క్రిమినల్ గ్యాంగ్ పాలిస్తోందని నారాయణ విమర్శించారు.

**రేవంత్‌రెడ్డిని కలిసి కూనంనేని, నారాయణ**

మగ్ధూమ్ భవన్‌లో మీడియా సమావేశం ముగిసిన తరువాత కొత్తగూడెంలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, పార్టీజాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తదితరులు మంగళవారం టీపీసీసీ చీఫ్, సీఎల్‌పీ లీడర్‌గా ఎన్నికైన రేవంత్‌రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో రేవంత్ పాత్రను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. గెలిచిన కూనంనేనికి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. కలిసి పనిచేద్దాం అని ఇరువురు మాట్లాడుకున్నారు.

## రెడ్ అలర్ట్

≫ నిర్వహించిన ఈ సమావేశంలో ప్రభావిత ప్రాంతలను అప్రమత్తం చేశారు. రెండు రోజుల పాటు భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సూచిచంఆరు. కొత్తగూడెం, ములుగు జిల్లాలకు జాతీయ విపత్తు నిర్వహణ బృందాలు (ఎన్డీఆర్‌ఎఫ్)ను పంపిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటిక పూర్తిగా నిండిన చెరువులకు గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సూర్యాపేట్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని సిఎం అభ్యర్థిగా ప్రకటించడంతో కొడంగల్‌లో సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# కొడంగల్‌లో మిన్నంటిన కాంగ్రెస్ సంబురాలు

**కొడంగల్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్‌రెడ్డిని నిర్ణయిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం కీలక ప్రకటన చేయడంతో కొడంగల్‌లో పార్టీ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్.. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును ప్రకటించ డంతో మంగళవారం వికారాబాద్ జిల్లా కొడం గల్‌లో సాయంత్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని టపాసులు పేలుస్తూ, స్వీట్లు పంచుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురు నాథ్‌రెడ్డి, ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, పిసిసి సభ్యులు ఎండి యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, నందారం ప్రశాంత్ తదితరులు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రానికి సిఎంగా ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించడం సంతోషకరమన్నారు. గతంలో కొడంగల్ నియోజకవర్గం నుంచి మంత్రిగా అచ్యుతారెడ్డి కొనసాగగా ప్రస్తుతం కొడంగల్ నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డిని సిఎం పదవి వరించడంతో రాష్ట్రంతో పాటు దేశంలోనే కొడంగల్ పేరు మారుమోగనుందని అన్నారు. రేవంత్‌రెడ్డికి సిఎం పదవితో కొడంగల్‌కు మహర్దశ రానుందని, రానున్న కాలంలో కొడంగల్ రూపురేఖలు మారను న్నాయని పేర్కొన్నారు.

# మంత్రి పదవి రేసులో ఓరుగల్లు ఫైర్‌బ్రాండ్స్

## ● సీతక్క, సురేఖ.. ఇరువురికి దక్కేనా ఛాన్స్!

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** రెండు రోజులుగా తెలంగాణ సిఎం ఎవరా అనే ఉత్కంఠతకు తెరదించుతూ కాంగ్రెస్ అధిష్ఠానం ఎట్టకేలకు రేవంత్‌నే సిఎం అభ్యర్థిగా మంగళవారం ప్రకటించింది. ఈ నెల 7న ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని కెసి వేణుగోపాల్ ప్రకటించడంతో రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

రేవంత్‌నే సిఎంగా అధిష్ఠానం తేల్చడంతో ఓరుగల్లు జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. రాజకీయ చాణక్యుడిగా పేరున్న గులాబీ అధినేత కెసిఆర్ వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణుల పక్షాన ప్రజల పక్షాన టిపిసిసి అధ్యక్షుడిగా శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ నేతృత్వంలో తెగించి కొట్లాడి రాష్ట్ర కాంగ్రెస్‌లో నయాజోష్‌ను నింపుతూ అత్యధిక స్థానాలు గెలువడంతో రేవంత్‌రెడ్డి సిఎం కావాలని కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పార్టీ కార్యకర్తలు, ఎన్నికైన ఎమ్మెల్యేలు సైతం మొగ్గు చూపడం తెలిసిందే. కాగా తాము సీనియర్లమంటూ తమ పేర్లను కూడా అధిష్ఠానం పరిశీలించాలని సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కోమట్టిరెడ్డి వెంకటరెడ్డి సైతం కాంగ్రెస్ పెద్దలను కోరడంతో హుటాహుటిన సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి ఠాక్రే ఢిల్లీకి వెళ్లి పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతోపాటు రాహుల్‌కు ఎమ్మెల్యే అభిప్రాయ సేకరణ వివరాలను వెల్లడించారు. ఆ వెంటనే సిఎం పదవికి పోటీ పడుతున్న భట్టి, ఉత్తమ్‌లను ఢిల్లీకి పిలిపించుకొని ఎఐసిసి నాయకుడు కెసి వేణుగోపాల్ బుజ్జగించారు. అలాగే మంత్రి వర్గంలో వారికి తగిన గుర్తింపును ఇస్తామని చెప్పి సీల్డ్‌కవర్‌తో హైదరాబాద్‌కు చేరుకున్నారు.

కాగా కెసి వేణుగోపాల్ మీడియా సమావేశంలో రేవంత్‌నే సిఎల్పీ నేతగా హైకమాండ్ నిర్ణయించినట్లు, ఈ నెల 7న ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకరం చేస్తారని వెల్లడించారు.

కాగా రెండు రోజులుగా ఓరుగల్లులో మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనే చర్చ జోరందుకుంది. కాంగ్రెస్‌లో మహిళా ఫైర్‌బ్రాండ్స్‌గా పేరున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ పేర్లు ప్రధానంగా చర్చకు రావడంతో వారిద్దరికీ మంత్రి వర్గంలో చోటు దక్కేనా అన్న చర్చ కాంగ్రెస్ శ్రేణుల్లో జోరందుకుంది.

మరికొంత మంది సీనియర్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి పరకాల ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవూరి ప్రకాష్‌రెడ్డికి స్పీకర్ పదవి దక్కే ఛాన్స్ ఉన్నట్లు చర్చ కొనసాగుతోంది. అదేవిధంగా మంత్రి ఎర్రబెల్లిని ఓడించిన మరో మహిళ యువ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి సైతం మంత్రి పదవి వరిస్తుందా అని పాలకుర్తి కాంగ్రెస్ శ్రేణుల్లో సైతం చర్చ జరుగుతోంది.



ములుగు సీతక్క



కొండ సురేఖ

# గవర్నర్ తమిళిసైతో నూతన డిజిపి రవిగుప్తా భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన డిజిపి రవిగుప్తా మంగళవారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ భేటీ మర్యాద పూర్వ కంగా కొనసాగింది. ఎన్నికల సంఘం ఆదివారం నాడు అప్పటి డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేయడంతో పాటు ఆయన స్థానంలో విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజిగా వున్న రవిగుప్తాను నియ మించడం తెలిసిందే. అదే రోజున ఆయన డిజిపిగా బాధ్యతలు చేబట్టారు. డిజిపిగా బాధ్యతలు చేబట్టిన తరువాత ఆయన గవర్నర్ తమిళి సైని మొదటిసారిగా రాజ్‌భవన్ లో కలిశారు.



గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిసిన కొత్త డిజిపి రవిగుప్తా

# తుపాను ప్రభావం తీవ్రం.. అప్రమత్తతతో ఉండాలి

## సిఎంగా ప్రకటించగానే అధికారులకు రేవంత్‌రెడ్డి తొలి ట్వీట్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ జిల్లాల్లో మిచౌంగ్ తుపాను ప్రభావం తీవ్రంగా ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాలు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఏపలాంటి అసౌకర్యం కలుగ కుండా చూడాలని కోరారు. ముఖ్యమంత్రిగా ఆయన పేరు ప్రకటించిన కొద్ది సేపటికి రేవంత్‌రెడ్డి తుపాను ప్రభావంపై అధికారులను అప్రమత్తచేస్తూ తొలి ట్వీట్ చేశారు. ములుగు, భద్రాద్రి, ఖమ్మం, జిల్లాలో భారీవర్షాలు పడే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వరిధాన్యం తడిసి పోకుండా టార్పలిన్లు రైతులకు అందజేయాలని ఆయన సూచించారు. పురాతన భవనాలు, నిర్మాణాలు ఏమైనా ఉంటే ముందే గుర్తించి అక్కడ నివసించేవాళ్లను ఖాళీ చేయించాలని అధికారులను సూచించారు. విద్యుత్ రహదారులు దెబ్బ తినకుండా ఎప్పటికప్పుడు సమీక్షలు చేయాలని ఆయన కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం స్తంభించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈశాన్య తెలంగాణకు రెడ్అలర్ట్, దక్షిణ ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎల్లో అలర్ట్ వాతావర్ణ శాఖ ప్రకిటించిందని ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ ప్రస్థానం ఇలా..

## జెడ్‌పిసి నుంచి ముఖ్యమంత్రి వరకు

## 2006లో జెడ్‌పిటిసిగా గెలుపు.. 2023లో సిఎం



**హైదరాబాద్ / మహబూబ్‌నగర్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురు వారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. రేవంత్ రాజకీయ ప్రస్తానం వివిధ దశల్లో కొనసాగింది. అనుముల రేవంత్‌రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండా రెడ్డిపల్లిలో 1968 నవంబరు 8న జన్మిం చారు. తల్లిదండ్రులు నర్సింహారెడ్డి, రామచం ద్రమ్మ. వనపర్తిలో పాలిటెక్నిక్ చదివారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పట్టా తీసుకున్నారు. రేవంత్ రెడ్డికి తొలుత ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు.

మొదట 2002లో టిఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్)లో చేరారు. ఆ పార్టీలో కొంతకాలమే కొనసాగి, ఆ తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. మొదటిసారిగా 2006లో జెడ్‌పిటిసి స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అక్కడ గెలుపొందారు. తన సొంతూరైన కొండారెడ్డిపల్లి అచ్చంపేటలో ఉన్న కల్వకుర్తి నియోజకవర్గంలో మిడ్జిల్ మండంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడాగట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు.

అనంతరం 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో గెలుపొందారు. ఆ తరువాత 2008లో రేవంత్‌రెడ్డి తెలుగు దేశంపార్టీలో చేశారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బరిలో దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్‌రెడ్డిపై 6,989 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికలో 14,614 ఓట్ల ఆధిక్యంతో రెండోసారి అక్కడే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, శాసనసభ పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్నారు.

2017లో కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొండగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 మే నెలలో జరిగిన లోకసభ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి ఎంపిగా విజయం సాధించారు.

2021లో టిపిసిసి అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీకి కొత్త ఊపును తీసుకుని వచ్చి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. నెల రోజుల్లో 83 ప్రచార సభలో పాల్గొన్నారు. తన కొడంగల్ స్థానంలో గెలవడమే కాకుండా పార్టీ అభ్యర్థుల్ని గెలిపించడమే లక్ష్యంగా ప్రచారంచేసి కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించారు. మూడేళ్ల తక్కువ కాలంలో ఎవరికి దక్కని హోదాతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకి కీలక బాధ్యతలు అప్పగించింది.

# అంగరంగవైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

## ఇంటింటా పసుపునీళ్లు సమర్పణ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహిం చారు. ప్రతి ఏడాది దేవస్థానం నుంచి ఏడు గంగమ్మలకు సారె బహూకరించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి ధర్మకర్తల మండలి ఉండటంతో చైర్మెన్‌అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని ఆది నుంచి జాతర కమిటి నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకమైంది. గత ఐదు రోజులుగా వర్షాభావ పరిస్థితులను తుఫాను ప్రభావం చోటుచేసుకోగా మంగళవారం ఉదయం నుంచి కాస్త తెరపిం చడంలో జాతర నిర్వాహకులు ఏర్పాట్లును ముమ్మరం చేశారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబం ధించి మంగళవారం సారె బహూకరణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఆలయంలోని అలంకార మండపంలో గంగమ్మలకుఅందించే సారెను సిద్ధం చేసారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధరెడ్డి దంపతులు హాజరు కాగా ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు.

ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిథుల కాళ్ళకుఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులుతీర్చుకుంటుండగా భక్తి శ్రద్ధలతో అతిథులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించుకుంటూ ముత్యాలమ్మ గుడివీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. ఏడుగంగమ్మల ఆలయంలోఅమ్మవారికి సారెను శాస్త్రోక్తంగా సమర్పించారు. అక్కడ అతిధితులకు పోలసామి స్వర్ణమూర్తి సారధ్యంలో స్వాగతం పలికారు. సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూయాదవ్ పర్య వేక్షించారు.

# ఢిల్లీలోని తుగ్లక్‌రోడ్ నివాసాన్ని ఖాళీ చేయనున్న కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమితో ముఖ్యమంత్రి పదవికి కెసిఆర్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో తుగ్లక్ రోడ్‌లో అధికార నివాసంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 20 ఏళ్ల అనుబంధం తెగిపోయింది. ఆయన 2004లో బిఆర్ఎస్(అప్పటి టిఆర్ఎస్) తరఫున కరీంనగర్ నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన కెసిఆర్.. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్ర మంత్రి హోదాలో ఆయనకు తుగ్లక్ రోడ్‌లోని టైప్ 8 క్వార్టర్‌ను ప్రభుత్వం కేటాయించింది. కెసిఆర్ 2006 తన కేంద్ర మంత్రి పదవికి. ఎంపీ పదవికి రాజీనామా చేశారు.

ఈ క్రమంలతో వచ్చిన ఉప ఎన్నికలో మళ్లీ ఎంపీగా విజయం సాధించి అదే నివాసాన్ని ఎంచుకున్నారు. 2009లో మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికై అదే క్వార్టర్స్ లో ఉన్నారు.

2014 తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గెలిచి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రులకు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో అధికారిక నివాసాలు కేటాయిస్తుంది. ఇందులో భాగంగా అదే నివాసాన్ని కెసిఆర్‌కు కేటాయించింది. అదే సమయంలో నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కెసిఆర్ కుమార్తె కవిత అదే ఇంటిని తన అధికారిక నివాసంగా ఎంచుకోవడంతో ఆలా ఆ నివాసం ముఖ్యమంత్రికి. ఎంపీ కవితకు ఆధికారిక నివాసంగా మారింది. 2018లో కెసిఆర్ రెండో దఫా ముఖ్యమంత్రి అయ్యాక అక్కడే ఉన్నారు. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడంతో సిఎం పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు. కవిత కూడా ప్రస్తుతం ఎంపీ పదవిలో లేరు. ఈ క్రమంలో ఢిల్లీలోని ప్రభుత్వ నివాసాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంటిని ఖాళీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా రెండు,మూడు రోజుల సమయం కావాలని కేంద్ర ప్రభుత్వం అధికారులను బిఆర్ఎస్ వర్గాలు నివేదించినట్లు తెలిసింది.

# నియంతృత్వ పాలనను చిత్తు చేసిన ఓటర్లు

## కుటుంబ ఆధిపత్యం నుంచి ఊపిరి పీల్చుకుంటున్న ప్రజలు: మందకృష్ణ మాదిగ




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సికిందరాబాద్), డిసెంబరు 5, ప్రభాతవార్త:** శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించారని, ఆ పార్టీని ఓడించడమంటే నియంతృత్వాన్ని, అహంకారాన్ని, కుటుంబ ఆధిపత్యాన్ని ఓడించి నట్లైందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. పార్సీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికలు, ఫలితాలతో తెలంగాణ నియంతృత్వ పాలన నుండి తెలంగాణ ఊపిరి పోసుకున్న ట్లేనని, ప్రజాస్వామ్యాన్ని బతికించ డానికి ప్రయత్నం చేసిన వారందరికి అభినంద నలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల అభినందనలు తెలుపుతున్నా మన్నా రు. అయితే ఇప్పటి వరకు నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారు ప్రభుత్వం ఏర్పడ్డాక నియంతలుగా మార కుండా చూసుకోవాలని కోరారు. కెసిఆర్ నియంతృత్వం మీద, కుటుంబా ధిపత్యం మీదనే ప్రజలు తీర్పు ఇర్చార న్నారు. రెండు జాతీయ పార్టీలు ఉండగా తాము బీజేపీ వైపు మొగ్గు చూపడానికి కారణం.. మా జాతి భవిష్యత్తురీత్యా మాదిగ కులాల భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకున్నా మన్నారు. ఈ విషయంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని అన్నారు.

### బిజెపికి పెరిగిన ఓట్ల శాతం

ఎన్నికల్లో బీజేపీకి ఓట్లశాతం భారీగా పెరిగిందని మంద కృష్ణమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మద్దతు తోనే బీజేపీకి 8 సీట్లు, 14శాతం ఓట్లు వచ్చాయన్నారు. అన్ని పార్టీలకు ఓటుశాతం తగ్గితే కాంగ్రెస్, బీజేపీల ఓట్లశాతం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మదిగ, విజయ్ మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

## ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాన్ ప్రభావంతో ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతికుమారి టెలికాన్ఫరెన్సు నిర్వహించారు.

ఈ టెలికాన్ఫరెన్సులో విపత్తుల నిర్వహణశాఖ కార్యదర్శి రాహుల్ బ్జొతో పాటు భద్రాద్రి, కొత్తగూడె, ఖమ్మం, ములుగు, హన్మకొండ, వరంగల్, జనగాం, మహబుబాబాద్, సూర్యాపేట తదితర జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ మంగళ, బుధవారాలలో వివిధ ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్‌లను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు వచ్చిన సందర్భంగా పాటించాల్సిన ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు ఒక్కొక్క ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నామన్నారు. ఇప్పటికే పూర్తిగా నిండిన చెరువలకు గండ్లు పడకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవెన్యూశాఖలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా వరదలు వచ్చే అవకాశం ఉన్నందున కాజ్‌వే, లోతట్లు ప్రాంతాల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలన్నారు.




మంగళవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

# ప్రజాగొంతుకగా అసెంబ్లీలో ఉంటా

## గెలిపించిన కొత్తగూడెం ప్రజలకు, పార్టీలకు కృతజ్ఞతలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రజల గొంతుకగా వ్యవహరిస్తానని కొత్తగూడెం శాసనసభ్యునిగా ఎన్నికైన సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టు గొంతు కగా, అన్ని కమ్యూ నిస్టు పార్టీల ప్రతి నిధిగా ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మొదటిసారి ఆయన హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డితో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. అనేక మంది మేధావులను అణచివేస్తూ వారిపై నమోదు చేస్తున్న అక్రమ కేసులు, ఉపా చట్టాలకు వ్యతిరే కంగా తన గొంతు వినిపిస్తాడ నని, ప్రగతిశీల శక్తుల తరపున నిలబడతానని కూనం నేని తెలిపారు. అణచివేతను అంగీకరించబోమని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు రుజువు చేశారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు నిర్బం ధకాలం ఉన్నప్పటికీ స్వేచ్ఛ ఉండేదని.. కానీ తెలంగాణ ఏర్పడ్డాక పదేళ్ల కాలంలో స్వేచ్ఛలేదని కూనం నేని విమర్శిం చారు. ఎన్నికల పొత్తు అంశంలో తమపట్ల సీపీఐఎం హుందాగా వ్యవహరిం చిందని, ఆ పార్టీ నాయకులు విజయానికి బాగా కష్టపడ్డారని కూనంనేని ప్రశంసించారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించి నం దుకు అందరూ హర్షిస్తున్నారని.. తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్, సీపీఎం, సీపీఐఎంఎల్, టీడీపీ, టీజేఎస్, వైఎస్, ప్రగతిశీల శక్తులకు, ప్రధానంగా ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎపి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ అభినందనలు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా సముచిత గుర్తింపును అధిష్టానం ఇస్తోందని ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ సుంకర వా ఖ్యానించారు. తెలంగాణా ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్‌రెడ్డి ఇందుకు చక్కటి నిదర్శనమన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్‌రెడ్డికి ఆమె అభినందనలు తెలిపారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తలకు గర్వకారణమైన విషయం అన్నారు. పద్మశ్రీ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిని సీఎంగా అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించ వెంటనే ఎంతో ఆనందం అన్పించిందన్నారు. రాహుల్ నిర్వహించిన కాంగ్రెస్ జోడో యాత్ర లోను, అనేక సందర్భాల్లో రేవంత్‌రెడ్డి పార్టీ కోసం పడిన శ్రమను గమనించానన్నారు. ఆయన పార్టీని తెలంగాణాలో విజయపథంలో నిలబెట్ట డంలో సఫలీకృతమయ్యారన్నారు. ఏపీలో తెలం గాణా, కర్నాటకల స్ఫూర్తితో కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహం వస్తుందన్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో అను వ్యాంగా గట్టి ప్రత్యామ్నయశక్తిగా ఎదుగుతుం దన్నారు.

# వారంరోజుల్లో వైఎస్ఆర్ బీమాక్లెయిమ్‌ల పరిష్కారం

## కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ భీమా పథకానికి అన్నిదృవపత్రాలతో ధరఖాస్తు చేసిన అర్హులకు వారం రోజుల్లోనే క్లైయిమ్‌లు పరిష్కరిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈపథకం ద్వారా ఈఏడాది జులై 16 నుండి ఇప్పటి వరకు 80 క్లైయిమ్‌లు నమోదు కాగా ఇందులో 46క్లెయిమ్‌లు పరిష్కరించి నామిని ఖాతాకు నగదు బదలీ చేసినట్లు ఆయన వివరించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబ యజమానికి కుటుంబానికి అసరాగా ఉండేందుకు రూ.5లక్షలు సాయం అందించేందుకు మార్గ దర్శకాలకు అనుగుణంగా పథకం అమలు అవుతుందన్నారు.


వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి ఫలితాలు లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

- గోథే

# చదువులను మార్చాలి!

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు. మన విద్యాలయాల్లో ఎంతోకొంత మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారే కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతోఉజ్వల భవిష్యత్తును పొందవలసిన విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్ధాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతున్నాయి. ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థి దశలోనే అర్ధాంతరంగా తనువు చాలిస్తున్న భావి భారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు,ఇద్దరు కాదు యేటా దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత బాధాకరం. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు, భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సినదివ్వెలు అర్ధాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నారు.కని పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక కారణాలు పైకిఎన్ని కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 నుంచి 2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్భైరెండువేల అరవైమంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది.దేశంలో ప్రతిగంటకు సగటున ఒకవిద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ఎన్‌సిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది.పది,ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతోపాటు పోటీపరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటి, మెడిసిన్ లాంటి సీట్లు పొందిన వారు సైతం ఈచదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటిలో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు. మొన్న ఆ మధ్య ఐఐటిలో చదువుతున్న హైదరాబాద్ విద్యార్థి విశాఖపట్నం వెళ్లిసముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.ఆతర్వాత మరొక విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఇక్కడే కాదు ప్రతిష్టాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటిలో ఇప్పటివరకు 39మంది విద్యార్థులు కేంద్రీయ ఇండస్ట్రీయల్‌లో 25 మంది, ఎన్‌ఐటిలో 25 మంది, ఐఐఎంలో నలుగురు,ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిలో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికార విభాగాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధాన మంత్రి నరేంద్రమోడీని సైతం కదలించాయి.పరీక్ష ఒత్తిడిని ఎలాఎదుర్కోవాలనే తెలియ చేస్తూ'ఎగ్జామ్స్ వారియర్స్'అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు ఒత్తిడి ఎలాతట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలతో విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులు ఎందరోఉన్నారు.ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది.ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద,తక్షశిల తదితర ప్రతిష్టాకరమైన విశ్వవిద్యాలయ పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాలనుంచి విద్యార్థులు తరలి వచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు.ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్‌బడులు అంతగా ఉండేవి కావు. ఏదోఒకటి, రెండుఉన్నా వాటినిర్వాహకులు లాభాపేక్ష లేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపే వారు.కానీ రానురాను ఒకవిద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు.విధానాలు, ఆలోచనలు ఎన్నోఉన్నాయి. కానీ అమలుకు నోచుకోవడం లేదు.ఫలితంగా ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొక పక్క పిల్లలచదువులకై తల్లిదం డ్రులకు అంతకంతకు ఆరాటం, ఆసక్తిపెరిగి వారిని చది వించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. అందు కోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటేవిస్తు పోవాల్సి వస్తుంది. కార్పొరేట్ కాలేజీల్లో చదివించితే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనేప్రచారం పెరిగిపోయింది. మరోకపక్క ఇంజినీరింగ్ ఐఐటి మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించిన పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో,లేక విదేశాల్లో జీవనోపాధి లభించడం చూస్తున్న తల్లిదండ్రులు తమపిల్లలకు కూడా అలాంటి జీవన సుఖాన్ని అందించాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడంలో కొన్ని కార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఈపరిస్థితుల్లో పిల్లలపై పెరుగు తున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక నలిగినలిగి టెన్షన్‌కు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఈ బలవంతపు చావుల నుంచి విద్యార్థి లోకాన్ని బయటపడేసేందుకు పాలకులు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.



ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.

శామ్యూల్ జాన్సన్



రాజుచేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్ని పాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.

గుర్రం జాషువా

## ప్రజావాక్కు



### ఒడిదుడుకులను తట్టుకోవాలి

నిజమే తెలంగాణా కొత్త ప్రయాణమే చేయాలి. ఒక ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన పార్టీ తన రెండవ ప్రభుత్వకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలతో తన కనెక్షన్‌ని కోల్పోయారు అందుకేనేడు ఈపరిస్థితి ఉన్నదిఅయితే ముఖ్యంగా దళిత బంధు, గృహాలక్ష్మి లాంటి పథకాలు పార్టీ అనునాయులకే దక్కాయి అనే ప్రచారం విస్తృతంగా ప్రజలలో జరగడం కూడా తెరాస పార్టీ ఓటమికి ముఖ్యకారణంగా తెలుస్తుంది.హైదరాబాద్ అభివృద్ధిపైనా పెట్టినదృష్టి గ్రామీణ ప్రాంత ప్రజలతో సంబంధాలు నెరపడంతో విఫలం అవ్వడం కూడా ఒక కారణం. అంతేకాదు ఉద్యమ సమయంలో ప్రముఖపాత్ర పోషించిన పౌరసంఘాలు సామాజికవేత్తలను రాష్ట్ర అభివృద్ధిలో భాగం చేయకపోవడం అంతేకాదు కనీసం కలిసేందుకు కూడా ప్రయత్నం చేయకపోవడం హారగోపాల్ సహా వివిధ ప్రజాసంఘాల నేతలపైన ఉపా కేసులు పెట్టడం విద్యార్థులకు నోటిఫికేషన్ ఇచ్చిన లీకేజీల పరంపర కొనసాగడం కూడా ముఖ్యకారణం.

-భారత అవినాష్, జనగామ

### ఉద్యమకారులను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతభారతరత్న, డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ మూడులో చిన్నరాష్ట్రాల ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. ఆ ఒక్కమాట స్ఫూర్తితో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోపాల్గొనిన దళితతెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర మూడోవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలి, నిధులు కేటాయించాలి. సంక్షేమ పథకాలను ప్రారంభించాలి. వారికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### టాటూ కల్చర్‌తో కేన్సర్

ఈమధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమేకాదు. నేటియువత దానిని వెలంవెర్రిలా ఆరాధించడంమరీ శృతిమించిపోయిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఒకప్పుడు కేవలం సూదితో పొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. కానీ నేడువేసే టాటూలలో రకరకాల ఫిగ్నెంట్స్‌తో తయారైన కెమికల్ ఇంకును వాడుతున్నారు. ఈఇంకుల్లో కేన్సర్ కారకం ఉందని అమెరికా నిపుణుల పరిశోధనల్లో తేలింది.

- ఎన్.రాజేష్, నల్గొండజిల్లా

### ఎన్నికలలో గెలుపు

కెసిఆర్ పాత సచివాలయపు వాస్తు బాగులేదని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి కొత్త సచివాలయాన్ని నిర్మించారు. చిన్నజీయర్‌స్వామితో కలిసికొన్నిసార్లు, ఆయనను వదిలేసి కొన్నిసార్లు యాదాద్రి నరసింహాస్వామిని దర్శించారు. కోట్లు ఖర్చు చేసి ఆ ఆలయాన్ని బహుఅందంగా పునర్నిర్మించారు. మరెన్నో పూజాపునస్కారాలు చేశారు.అయినా ఎన్నికల్లో ఘోర పరాజయంపొందారు.ఎన్నికల్లో గెలవటానికి వాస్తు, జ్యోతిష్యం,ఆలయదర్శనాలు, పీఠాధిపతుల ఆశీర్వాదాలు తోడ్పడుతాయా? పోనీ కెసిఆర్‌కు పరిపాలన దక్షత లేదనగలమా? తలలు పండిన రాజకీయ నిపుణులే కెసిఆర్ మంచి పరిపాలనా దక్షత కలవాడని అంటారు.మరి ఎందుకు ఓడారు? గెలుపునకు ఉపకరించేవి సత్యం, ధర్మం, సేవాభావమని పెద్దలంటారు. చేసిన వాగ్దానాలను నెరవేర్చటం, అత్యధిక ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అవినీతిరహితంగా అమలు పరచడం, అహంకారాన్ని వదలి సద్విమర్శను సంతోషంగా స్వీకరించడం ఇలాంటివి విజయాన్ని చేకూర్చిపెట్టగలవు.

-రాచమడుగు శ్రీనివాసులు,అనంతపురం జిల్లా

### శాంతిభద్రతలు

ఎంత అభివృద్ధిచేసినా, మరెన్నిసంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అన్నీబూడిదలో పోసిన పన్నీరే అవుతాయి.శాంతిభద్రతలు లోపిస్తే అరాచకం ప్రబలుతుంది. ప్రస్తుతం కొన్నిరాష్ట్రాలలో జరుగుతున్న సంఘటనలు ఇందుకు అద్దంపడుతున్నాయి. కొందరుసభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు. వాళ్ల తప్పు చేస్తున్నట్లు వాళ్లకు తెలుసు. కానీ వాళ్ల నాయకుడి మెప్పుపొందడం కోసం ఇలా ప్రవర్తిస్తున్నారు. కొన్ని సంఘటనలు జరుగుతున్నప్పుడు యావత్ భారతదేశాన్ని ఆలోచింపచేస్తోంది. అరాచకాన్ని కట్టడి చేయనప్పుడు ప్రభుత్వాలుఉండి లాభమేమిటి? అధికార పార్టీ సేవలో పులకించిపోతున్న పోలీసులు శాంతిభద్రతలను గాలికి వదిలేస్తున్నారు. యుగాలు మారినా,మానవ మృగాలు మాత్రం మారటం లేదు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో ఈవారం ప్రారంభంనుంచి మార్పు కనిపిస్తుంది.ఎండ తీవ్రతతగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది.ఉదయం 7 గంటల వరకు పొగమంచు దట్టంగా అలముకుంటుంది.దీంతో రోడ్లపై ప్రయాణించే వాహనడ్రైవర్లకు ఇబ్బందులు కలగడమే కాక జాతీయ రహదారులుమరింత ప్రమాదమయ్యాయి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంబేద్కర్ మార్గమే రాజ్యాధికారానికి దిక్సూచి

తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపృత పార్టీలా ఉంది.అయితే ఇప్పుడు వారు సామాజిక న్యాయం చేస్తాం అంటున్నారు.దళితులు, స్త్రీలు, మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు.దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుక క్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయనపాదయాత్రలో వాళ్లుపాల్గొన్నారు.అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది.



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో 140 కోట్ల మందిని ప్రభావితం చేసే ఎన్ని కలు ఇప్పుడు జరిగాయి. ఈ ఎన్నికలు 2024 ఏప్రిల్ లో జరిగే భారతపార్లమెంటు ఎన్నికలకు సెమీ ఫైనల్స్ అని చెప్పుకుంటున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఎన్నికలలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించింది. రాజ స్థాన్‌లో బిజెపికి 115 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 69 వచ్చాయి.మధ్యప్రదేశ్‌లో 163బిజెపికి రాగా కాంగ్రెస్‌కు 66 వచ్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో 54 బిజెపికి కాగా, 35కాంగ్రెస్‌కు వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు 64 సీట్లు రాగా బిఆర్‌ఎస్‌కు 39, బిజెపికి ఎనిమిది వచ్చాయి. ఇకపోతే ఓట్లశాతం కాంగ్రెస్‌కు 39.40 శాతం, బిఆర్‌ఎస్‌కు 37.35 శాతం,బిజెపికి 13.90శాతం ఉంది. రాజ స్థాన్‌లో ఓటింగ్‌శాతం బిజెపి 41.69శాతం, కాంగ్రెస్ 39.53 శాతం, ఇతరులు 18.78శాతంగా ఉంది. అలాగే మధ్యప్రదేశ్‌లో బిజెపికి 48.55శాతం, కాంగ్రెస్ 40.40శాతం, ఇతరులు 11.05 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌కి వస్తే బిజెపి 46.27శాతం, కాంగ్రెస్ 42.23 శాతం, ఇతరులు 11.5శాతంగా ఉంది ఈ ఎన్నికల ఫలితాలను కనుక మనంచూస్తే అంతకు ముందు వచ్చిన ఎగ్జిట్‌పోల్స్ కు భిన్నంగా కనిపిస్తుంది. తెలంగాణ విషయానికి వస్తే కెసిఆర్ కుటుంబ పాలనను, తెలంగాణ ప్రజలు తిప్పికొట్టారు. ఆయన అంతర్గతంగా వెలమలను కూడా ఆర్గనైజ్ చేసి వెలమల సామ్రాజ్య పత్యంగా నడిపాడు. కులం,కుటుంబం ఈ రెండే రాజకీయ నాయ కుల వ్యక్తిత్వాలను భారతదేశంలో విధ్వంసం చేశాయి. కెసిఆర్ ఒక ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి అయ్యారు.ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఉద్యమ నాయక లక్షణాలన్నీ అంతరించిపో యాయి.ఒకనాడు మోడీని ఎదిరించిన ఒక ముఖ్యమంత్రిగా భారత దేశానికి వచ్చాడు. అప్పుడు బిజెపియేతర ముఖ్యమంత్రులు అందరూ కెసిఆర్‌ను అభినందించారు. నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు బానిస అని, మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నాడని, భారతదేశాన్ని అదానీ గ్రూపులకు అమ్ముతున్నాడని, కాంగ్రెస్ కూడా నిలవేయలేనంత బలంగా మోడీని నిలవేశాడు. భారతదేశం మొత్తం ఒక్కసారిగా కెసిఆర్‌వైపు చూసింది. మోడీని నిలవేయగలిగిన ఒక ముఖ్యమంత్రి తెలంగాణ నుండి వచ్చాడు అని. నిజానికి కెసిఆర్ తెలంగాణ సెంటిమెంటుని దెబ్బకొట్టి బిఆర్‌ఎస్ పెట్టినప్పు డే తెలంగాణ ప్రజల హృదయాలనుండి అప్పుడే తొలగపోవడంప్రారంభించాడు. అంతర్గతంగా వెలమ పారిశ్రామిక, భూస్వాములు, తెలంగాణ సంపదనంతా తమ కులం దురాక్రమించడానికి అనేక వ్యూహాలు రూపొందించారు. నిజానికి ధర్నాచౌక్‌ను పరిపాలనకు వచ్చిన వెంటనే మూసివేయడంతో ఆయన అప్రజాస్వామిక, నియంతృత్వపాలనా బయటకు వచ్చేసింది. ప్రజలకు మాట్లాడే హక్కు, పోరాడే హక్కు చర్చించే హక్కును కాలరాశాడు. కెసిఆర్ రాజ్యాంగం రాసిన హక్కులను కాలరాసిన ఇందిరా గాంధీనే గద్దె దించారు ప్రజలు. భారతదేశంలో ప్రజలకు నియంతను భరించే శక్తి లేదు. అందుకే తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికలల్లో చైతన్యవంతంగా వ్యవహరించారనక తప్పదు.అందుకే అంబేద్కర్ పాలకులకు ఉండవలసిన రాజనీతి గురించి పలుసార్లుచెప్పారు. ముఖ్యంగా రాజకీయ నాయకుడికి నీతి ఉండాలి. ఇకపోతే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు సూత్రాలు ఎంతో కొంత పనిచేశాయి. ముఖ్యంగా సోనియా గాంధీ నుండిస్త్రీని కేంద్రంగా చేసుకున్నహామీలు కొంత ప్రభావితం చేశాయి. ప్రధానంగా స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం అనేది, ప్రభుత్వ ఉద్యోగాలు దళిత బహుజనులకు ఇస్తాం అనేది బాగా ప్రభావితం చేశాయి.ఈ విషయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గుణపాఠం నేర్చుకోవలసి ఉంది.ముఖ్యమైన పదవుల్లో రెడ్డి కులమే ఆధిపత్యం వహించడం ఆంధ్రరాష్ట్రంలో కూడా జరుగుతుంది. సజ్జల రామ కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఇలా కీలకమైన



పదవులన్నింటిలోనూ నిర్ణయాలన్నింటిలోనూ రెడ్డిలే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో మొదటగా ఎదురు తిరిగింది ఉద్యోగులు. ఉద్యోగులను నిర్లక్ష్యంచేయడమే కాకుండా అవమానించాడుకెసిఆర్. ఇదే ఇక్కడ జగన్‌కూడా చేశాడు. ఉద్యోగులను అవమానించాడు. ఉద్యోగులకు జీతాలివ్వలేనివారు, మద్యపాన నిషేధం చేయలేని వారు, రోడ్లు వేయలేని వారు పాలకునిగా తనను తాను గొప్పలు ఎలా చెప్పుకుంటారని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. అయితే తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్‌కి అవకాశం ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా పదేళ్ల అవకాశం రావాలంటే పరిపాలకునిగా గుణాత్మకమైన మార్పురావాలి. ముఖ్యంగా నిరుద్యోగులు బియస్సీ, బిఎడ్‌లు చేసి బియస్సీ, ఎమ్మెస్సీలు, బి.టెక్, ఎంటెక్‌లు చేసి గ్రూప్-1,గ్రూప్-2లకు కోచిం గులు తీసుకుని ఎటువంటి అవకాశాలు రాక, పెళ్లిళ్లు కాక, పెళ్లియినా ఇంట్లో జీవన భృతి లేక కారణం ఎవరో తెలీకా, మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్న సందర్భాలు వస్తున్నాయి. అతను విమానం లో వెలితే కర్నూలు నుండి అనంతపురం వరకు అంతా వలసవెళ్లే వాహనాలే. బెంగళూరు నుంచి కొచ్చిన్‌వరకు ప్రయాణం చేసి వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. తిరుచ్చివరకు వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. అన్నపూర్ణగా భావించే ఆంధ్రా ప్రజలు ఇలా వలసపక్షులై, కుటుంబాలు, కుటుంబాలుగా ఊర్లువదిలి వెళ్లిపోతుంటే ముఖ్యమంత్రి వ్యధ చెందాల్సిన బాధ్యత లేదా? అని ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాదులందరూ జగన్మోహన్‌రెడ్డి గురించి ఆలోచిస్తున్నారు.ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు కులతత్వం ఉన్నవాడు కాబట్టే ఆయనకెసిఆర్ చేసిన తప్పులన్నీ అంతకుముందు చేశాడు. కమ్మకులాన్ని ఇంటర్నల్‌గా ఆర్గనైజ్ చేశాడు. అమరావతిని కమ్మవారికి కట్టబెట్టాలని ప్రయత్నం చేశాడు.రాష్ట్రంలో కులతత్వాన్ని రెచ్చగొట్టాడు. విద్యా పునాదులు తవ్విపారేశారు. కొడుక్కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇచ్చాడు.డిజైన్స్ పేరుతో అమరావతిలో ముఖ్యపట్టణం కట్టడం ఆలస్యం చేసి సొంత కులం క్వార్టరీతో రాజ్యాధికారం చేశాడు. ఎన్నోస్కాములు చేశాడు. స్కిల్స్ మేనేజ్‌మెంటును డెవలప్ చేసుకుని తాను చేసిన తప్పుల నుండి తప్పుకునే ఒక యంత్రాంగాన్ని కనిపెట్టాడు. ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు డా॥బిఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ప్రకారం అవినీతిపరులు జైలుకి వెళ్లాల్సిందే అని భావించారు. ఆయనతో పోల్చుకున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి కొన్ని మార్కులు ఎక్కువ వస్తున్నాయి. జగన్మో హన్‌రెడ్డి ఎంచుకునే వారి సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఇకపోతే బిజెపి మళ్లీ మూడు రాష్ట్రాల్లో రావడానికి కారణం కాంగ్రెస్‌పార్టీలో అనంత కాలంగా కొనసాగుతున్న అనైక్యత అనిచెప్పవచ్చు.రెండోది రాహుల్ గాంధీకి ప్రత్యామ్నాయంగా మోడీ రాజకీయ విన్యాసాలను దాటిన వ్యక్తిత్వనిర్మాణం జరగట్లేదు.ఆయన పాదయాత్ర దగ్గర నుండి ఇప్పటివరకు కుల నిర్మూలన గురించి ఆయన మాట్లాడడం లేదు.ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణ అంటే స్త్రీ పరిరక్షణ,అస్పృశ్యుల పరిరక్షణ అని మైనార్టీల పరిరక్షణ అని రాహుల్ ఎలుగెత్తి చాటలేకపోయారు. అసలు భారత రాజ్యాంగం రాహుల్ గాంధీకి అర్థమైందా అనేది ప్రధాన అంశం.ఒకపక్క నరేంద్రమోడీ రాజ్యాంగంలోని ప్రధానసూత్రాలను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నాడు.నిజానికి భారతరాజ్యాంగం లౌకిక రాజ్యాంగం. అధికారిక మతం అంటూ ఏదీలేదు. భారతదేశం మతరాజ్యం కాదు. మతం కేవలం వ్యక్తిగత విశ్వాసం.ఒక రకంగా అంధ విశ్వాసంకూడా. ఎవరి మత విశ్వాసాలు,నమ్మకాలు వారివి.కానీ ఏ మతానికీ చెందని వారిని గురించి ఈరాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావన లేకపోవడం గమనార్హం. నిజానికి మతేతరమైన సమాజం పెరుగుతుంది.పాలకవర్గం మతాల కోరలు నూరాలని చూస్తున్నాయి.దానికి భిన్నంగా వైజ్ఞానిక,సాంస్కృతిక, సాంకేతిక విప్లవజ్ఞానులు కూడా పెరుగుతున్నారు.అయితే ఓట్లు వేయడంలో వీరిపాత్ర ఎంతఉన్నది అన్నది చెప్పలేంకానీ మోడీహిందూవాద రాజకీయాలకు కాంగ్రెస్‌పార్టీ నిజమైన ప్రత్యామ్నాయ రాజకీయ అజెండాలు ఎలుగెత్తి చాటలేకపోతుంది.కారణం హిందూ, మతకుల భావాలు వీరిలో కూడా ఉన్నాయి. ఇకపోతే కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో వచ్చింది. సీట్లు ఇచ్చేటప్పుడే సామాజిక న్యాయం పాటించలేదు. స్త్రీలకు 33శాతంఅన్నారు. అతి తక్కువ సీట్లు ఇచ్చారు. అలాగే రెడ్లకు సీట్లు ఎక్కువ ఇచ్చారు. బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చారు.నిజానికి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపృత పార్టీలాఉంది.అయితే ఇప్పుడు వారు సామాజికన్యాయం చేస్తాం అంటున్నారు.దళితులు, స్త్రీలు,మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు.దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుకక్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయన పాదయాత్ర లో వాళ్లుపాల్గొన్నారు.అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది. ●

# రైతు రాజైనప్పుడే దేశం సస్యశ్యామలం

జోస్యుల వేణుగోపాల్

అన్నదాతయో మనకు ఆదిలో రాజాయో' మనదేశంలో అత్యధిక మందిపల్లె ప్రజలు వ్యవసాయం మీదఆధారపడి జీవిస్తున్నారు. తరతరాలుగా పెద్దల నుండి వచ్చిన వారసత్వపు భూమిలో తన భవిష్యత్తును పండించుకు బతుకుతున్నాడు రైతు. వ్యవసాయ వృత్తిపై మక్కువతో సొంత పొలం లేకున్నా భూస్వాముల దగ్గర కౌలుకు తీసుకుని అయినా అవనితో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. తొలకరి వానలు కురిస్తే రైతు శరీరం పులకించిపోతుంది. పాడిపశువుల పెంపకం అతనికి పరవశాన్నిస్తుంది. పశువుల పెంపకం, వ్యవసాయం, గౌరవప్రదమైన వారసత్వపు వృత్తులుగా ఒకనాడు తలెత్తుకు తిరిగి మన ఆకలిని పారద్రోలిన అన్నదాత ఠీవి నేడు చిన్నబోయింది. తన సంతానానికి కాడి భుజనా పెట్టడానికి కూడా సాహసించడం లేదు. మొలకెత్తని నకిలీ విత్తనం, చెలరేగే చీడపురుగులను చీల్చి చెండాడని వెకిలి నకిలీ మందులు, తుఫానులు, అకాల వర్షానికి వరదలో మునిగిపోతున్న కోతకు వచ్చిన పంటలు. పల్లెల ముంగిట్లో ముగుస్తున్న రైతు బతుకులకు కొన్ని కారణాలు.మొదటి పంచవర్షప్రణాళిక నాటికి మన స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా సుమారు 60 శాతం ఉండగా తరువాత ప్రభుత్వాలు అవలంభించిన విధానాల వల్ల వ్యవసాయ దీనావస్థకు చేరుకుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఖర్చు రైతుకు భారమైంది. ప్రకృతిపైన, ప్రభుత్వంపైన భారం వేసి అదృష్టాన్ని పరిశీలించుకునేది ఒక్క రైతు మాత్రమే. పంటలు పండకపోతే దిగులు, ఎక్కువపండితే గుబులు. ఏదైనా కష్టమే. ఖర్చు ఎక్కువ, పంటల దిగుబడి తక్కువ. నిల్వ పెట్టుకునే సౌకర్యం కోసం ఎదురు చూడడం, గిట్టుబాటు ధర తన చేతిలో లేకపోవడం, ప్రభుత్వాలు సరైన సమయంలో స్పందించకపోవడంతో రైతు కుదేలైరోజువారి కూలీగా మారుతున్నాడు. ఇక మార్కెట్ ప్రకటనల మాయాజాలంలో నకిలీ విత్తనాలతో శ్రమంతా వృధా. ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు చెల్లించలేక, ఒత్తిళ్లకు తట్టుకోలేక, చేతులకు బేడీలు వేసుకొని జైళ్లకు వెళ్లలేక, పరువు పోగొట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.పండిన వెంటనే అమ్ముకోకపోతే పాడైపోయే పండ్ల రకాలు, చెరకు, తమలపాకు, అరటి, లాంటి పంటలు కోసివెంటనే పొలంలోనే తక్కువ ధరకైనా తెగనమ్మేసుకుని అప్పులుతీర్చి ఖాళీ కడుపుతో ఇంటికి చేరుతున్నాడు. పండించే రైతే పశువుల దాణాసైతం అధిక ధరలకు కొనాల్సిరావడం శాపం. రైతుల పేరుతో లైసెన్సుపొంది రైతుబజార్లలోను, మార్కెటింగ్ శాఖల్లోను ఆక్రమించిన దళారుల వలన రైతు నష్టపోతున్నాడు. దేశవ్యాప్తం గా ఉన్న పంట భూముల్లో 40శాతం మాత్రమే ప్రాజెక్టుల కింద సాగులోఉన్నాయి. విత్తనాలు, నారు,ఎరువులు, పురుగుమందులు ఇవన్నీ విపరీతంగా రేట్లు పెరిగి రైతుకు ఆర్థిక భారమయ్యాయి. సబ్సిడీలు సకాలంలో అందడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు పంటలకు బీమాపథకాలు అమలు చేస్తున్నా బీమా పొందడా నికి రికార్డు పనులు కొంత సులభతరం చేసినా, నష్టానికి తగ్గ పరిహారం వస్తుందన్న ధీమా లేకపోవడంతో ఈ పథకాల పట్ల కూడా రైతులు ఆసక్తి చూపడం లేదు. ●

# స్వచ్ఛమైన గాలికి కరవొచ్చిందా?

దుంగ జయరాం

ఈ భూమిపై నివసించే ప్రతి జీవి మనుగడకు గాలి అవసరం. ఈ గాలి ఎంత స్వచ్ఛంగా, నాణ్యంగా ఉంటే ఆ జీవులు అంత ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అనేక రకాల కాలుష్యాల వలన ఆరోగ్యకరమైన గాలి కరవైపోతుంది.ఎ.క్యుఐ అనేది గాలి నాణ్యత సూచిక. ఇది ఒక ప్రాంతంలో ప్రస్తుతం గాలి ఎంత కలుషితమై ఉందనే దాని సూచిక విలువ తెలియచేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువలను బట్టి తెలుసుకోవచ్చు.గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు.అవి పర్టిక్యులేట్ పదార్థం పి.యం 2.5, పి.యం 10 (పి.యం 2.5 అనేది 2.5 మైక్రాన్ల కంటే తక్కువవ్యాసం కలిగిన పి.యం 10అనేది 10మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను సూచిస్తుంది) ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాలు.వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తింబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయు నాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మేటర్ (పి.యం) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పి.యం 2.5,పి.యం 10లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు మైక్రోగ్రాములలో కణాలను కొలుస్తుంది.ఇది గాలిలో ఉండే ఘనకణాలు,ద్రవ బిందువుల మిశ్రమం. ధూళి, పొగ,మసి వంటి కొన్ని కణాలు మన కళ్లకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. పవర్‌ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్యకారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యలను ఏర్పరుస్తాయి. తద్వారా రేణువులు ఉత్పత్తి అవుతాయి. వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు 1981లో వాయు చట్టం ఆమోదించబడింది. నిబంధనలను సరిగా అమలు చేయకపోవడం వల్ల కాలుష్యాన్ని తగ్గించడంలో ఈ చట్టం విఫలమైంది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారతదేశ వాయు నాణ్యత సూచికను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వైద్యనిపుణులు, ఎయిర్ క్వాలిటీ నిపుణులు, విద్యావేత్తలు, అడ్వకేసీ గ్రూపులు, ప్రత్యేక నిపుణులతో బృందాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ఐఐటి కాన్పూర్‌సాంకేతిక అధ్యయనాన్ని అందించింది. 2014 సంవత్సరంలో ఐఐటి కాన్పూర్, నిపుణుల బృందం భారతదేశానికి ఎ.క్యూ.ఐ పథకాన్ని సిఫార్సు చేసింది. 2015 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఐఐటి కాన్పూర్‌తో కలిసి నేషనల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను ప్రారంభించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు దేశంలోని 20 నగరాలను కవర్ చేస్తూ నేషనల్ ఎయిర్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తున్నాయి.ఈ నెట్‌వర్క్ దేశంలోని 25 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో 115 నగరాలు, పట్టణాలు, కవర్ చేసే 308 ఆపరేటింగ్ స్టేషన్‌లను కలిగిఉంది. ఇవి నిజ, సమయ



ప్రాతిపదికన డేటాను అందించే నిరంతర పర్యవేక్షణ వ్యవస్థలు కూడా కలిగి ఉన్నాయి. 2017 సంవత్సరం బేస్ ఇయర్‌గా తీసుకొని 2024 సంవత్సరం నాటికి పి.యం 2.5, పి.యం 10 సాంద్రతలలో 20 శాతం నుంచి 30 శాతం తగ్గించే తాత్కాలిక జాతీయ లక్ష్యంతో 'ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్'ను కేంద్రం ప్రారంభించింది.నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ కంటే అధ్వాన్నంగా గాలి నాణ్యతను కలిగి ఉన్న 102నగరాల్లో ఇది అమలు చేయబడింది. డిసెంబరు 2019 సంవత్సరంలో ఐఐటి బాంబే, సెయింట్లూయిస్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన మెక్‌కెల్వీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో భారత దేశంలో వాయుకాలుష్యాన్ని అధ్యయనం చేయడానికి ఏరోసోల్, ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ ఫెసిలిటీని ప్రారంభించింది. ఎ.క్యూ.ఐ విలువ కేటగిరి , ఆరోగ్యంపై దాని ప్రభావం వరుసగా ఇలా ఉంటుంది. 0-50 మంచిది, కనిష్ట ప్రభావం 51-100 సంతృప్తికరం, సున్నితమైన వ్యక్తులకు చిన్న శ్వాస అసౌకర్యం కలిగించవచ్చు. 101-200 మధ్యస్థం ఉబ్బసం వంటి ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెజబ్బులు ఉన్నవారికి పిల్లలు వృద్ధులకు అసౌకర్యం కలిగించవచ్చు.201-300 పూర్ దీర్ఘకాలం ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసతీసుకోవడంలో అసౌకర్యం,గుండెజబ్బులు ఉన్నవారికి అసౌకర్యం కలిగించవచ్చు. 301-400 వెరీ పూర్ ఎక్కువసేపు ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసకోశ అనారోగ్యాన్ని కలిగించవచ్చు. ఊపిరితిత్తులు, గుండెజబ్బులు ఉన్నవారిలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది.401-500తీవ్రమైనది.ఆరోగ్యకరమైన వ్యక్తులపై కూడా శ్వాసకోశ ప్రభావం, ఊపిరితిత్తులు గుండెజబ్బు ఉన్నవారిపై తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించవచ్చు. తేలికపాటి శారీరక శ్రమ సమయంలో కూడా ఆరోగ్య ప్రభావాలు అనుభవించవచ్చు. గాలి నాణ్యత మానిటర్లు నిర్దిష్ట కాలుష్య కారకాలను గుర్తించేందుకు రూపొందించబడిన సెన్సార్‌లతో అమర్చబడి ఉంటాయి. లేజర్‌లను లేదా శాటిలైట్ ఇమేజింగ్‌లను ఉపయోగిస్తూ క్యూబిక్ మీటర్ గాలిలో నలుసు పదార్థాల సాంద్రతను గణిస్తారు.ఐక్యరాజ్యసమితి పర్యా వరణ కార్యక్రమం ఐ.క్యు.ఎయిర్ సహకారంతో 2021లో మొట్ట మొదటి నిజ-సమయ వాయుకాలుష్య ఎక్స్‌పోజర్ కాలిక్యులేటర్‌ను అభివృద్ధి చేసింది.వాయుకాలుష్యం కారకాల ఉద్గారాల పెరుగుదల, భారీట్రాఫిక్ లేదా అటవీ అగ్నిసమయంలో కారణంగా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది. యాంటీసైక్లోన్ లేదా ఉష్ణోగ్రత విలోమం కారణంగా గాలి స్తబ్దత, గాలిలో కాలుష్య కారకాల అధిక సాంద్రతలకు దారితీస్తుంది.ఇది వాయుకాలుష్య కారకాలు మబ్బుగా ఉన్న పరిస్థితుల మధ్య రసాయన ప్రతిచర్యలకు కలుగచేస్తుంది. తద్వారా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది.ఇంధన చెక్కముక్కలు, ఎండుగడ్డి, ఆకులు,పశువుల పేడ తడిమిశ్రమ నుండి తయారుచేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటడానికి భూమిని త్వరగా సిద్ధం చేయడానికి పంటకోత తర్వాత అవశేషాలను కాల్చడం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్‌ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటివలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటలికి మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెషనరులు, డియోడరెంట్లు వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ●


చెన్నైలోని పలుప్రాంతాల్లో పడవలపై వెళుతున్న ప్రజలు


పెనుగాలుల ధాటికి విరిగిపడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

# తమిళనాడును చుట్టుముట్టిన మిచౌంగ్ విలయం

## రూ.5వేల కోట్లు సాయం చేయాలని వినతి

**చెన్నై, డిసెంబరు 5:** మిచౌంగ్ తుపాను సృష్టించి భీభత్సంతో తమిళనాడు కోస్తా జిల్లాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ప్రజలు సాయం తుఫాను పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రాష్ట్రానికి కనీసం ఐదువేల కోట్ల కేంద్ర సాయం అవసరం అవుతుందని డిఎంకె సభ్యుడు తిరుచి శివ తెలిపాడు. రాజ్యసభలో జీరో అవర్‌లో తమిళనాడు నష్టాన్ని ప్రస్తావించారు. సుమారు 12 మందివరకూ చనిపోయారని, వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపారు. కార్లు కూడా కొన్ని కొట్టుకుపోయాయని, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు పూర్తినిలిచిపోయాయయని, చెన్నై నలుమూలల వర్షపునీటి దిగ్బంధంలో ఉందని తెలిపారు. రోడ్లు కూడా భారీగా దెబ్బతిన్నాయని శివ తెలి–ారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పూర్తి కేబినెట్, మున్సిపల్ అధికారులు అగ్నిమాపకశాఖ, శానిటేషన్ కార్మికులు, వైద్యులు సహాయ బృందాలు, విద్యుత్‌శాఖ 24గంటలు పనులు చేస్తున్నారని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలుగా విద్యుత్ సరఫరాను సస్పెండ్ చేసారు. రాష్ట్రప్రభుత్వం తన వంతుసాయం చేస్తున్నా మౌలికవసరులకు భారీ విఘాతం కలిగిందని, అందువల్లకేంద్రం ఐదువేల కోట్లు సాయం అందించాలని కోరుతున్నట్లు సభలో ప్రస్తావించారు. ప్రత్యేకించి ఐదు కోస్తా జిల్లాలు మిచౌంగ్ తుఫానుకు భారీ నష్టం చవిచూసాయని అన్నారు. తాత్కాలిక సాయంగా ఐదువేల కోట్లు అందించాలని కోరారు. కాగా ఇప్పటికీ చెన్నైలోని వర్షపునీటినుంచి సురక్షితప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు చేపలు పట్టే పడవలనున వినియోగిస్తున్నారు. ఎస్‌డిఆర్ఎఫ్, డిడిఆర్ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. కొత్తూరుపురంలోని ఒక స్కూలులో 250 కుటుంబాలకు సహాయ శిబిరం ఏర్పాటుచేసారు. స్థానిక బస్సులో చిక్కుకున్న 22 మంది ప్రయాణీకులను ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి.

## చెన్నై ఎయిర్‌పోర్టులో రాకపోకల పునరుద్ధరణ

మిగ్‌జాం తుపాను ప్రభావంతో స్తంభించిన చెన్నై నగరం వరద ప్రభావం నుంచి కాస్త తేరుకుంటోంది. మంగళవారం తెల్లవారుజాము నుంచి నగరంలోని చాలా చోట్ల వర్షం లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు ఉండకపోవచ్చని అటు వాతావరణ శాఖ కూడా అంచనా వేసింది. అయితే తమిళనాడు ఉత్తర తీర ప్రాంతాలు, పుదుచ్చేరిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండి తెలిపింది. భారీ వర్షాల కారణంగా చెన్నై ఎయిర్‌పోర్టు రన్‌వేపై సోమవారం భారీగా నీరు నిలిచి విమానాశ్రయాన్ని మూసివేసిన విషయం విదితమే. ప్రస్తుతం వర్షాలు కాస్త తెరిపినివ్వడంతో పాటు, రన్‌వేపై నీటిని అధికారులు తొలగించారు. దీంతో మంగళవారం ఉదయం ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. సోమవారం ఉదయం నుంచి చెన్నైలో చోటు చేసుకున్న వర్ష సంబంధిత ఘటనల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో గోడలు కూలి పలువురు గాయపడ్డారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, చెన్నైలో ఇంకా కొన్ని చోట్ల వరద నీరు నిలిచి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు. వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల్లో విద్యా సంస్థలు, ఆఫీసులకు మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. తమిళనాడులో వర్షాల కారణంగా చోటు చేసుకున్న మరణాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయా రాష్ట్రాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. గజపతి జిల్లాలోని అన్ని పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించారు.

# జమ్ముకాశ్మీర్‌పైనే రాజ్యసభలో సుదీర్ఘ చర్చ

## తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సభ్యుల డిమాండ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తొలిరెండురోజులు శాంతియుతంగానే నడిచాయి. రాజ్యసభలో పోస్టాఫీసు బిల్లు, లోక్‌సభలో న్యాయవాదుల సవరణబిల్లులు ఆమోదంపొందితే రెండోరోజు ఉభయసభల్లోను ఖతార్‌లో ఇండియన్ నేవీ అధికారులకు మరణశిక్ష, తమిళనాడులో మిచౌంగ్ భీభత్సం, మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస వంటివాటిపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్ చర్చకు అనుమతించారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యలపై చర్చలకు లేవనెత్తారు. మహిళా సాధికారత ఏవిధంగా అమలవుతున్నదని, ఆర్థికంగా మహిళల్లో స్వావలంబన ఎలా పెంచుతారని కాంగ్రెస్ ఎంజి డాక్టర్ అమీ యాజ్ఞిక్ ప్రశ్నించారు. మేకిన్ ఇండియా కార్యాచరణలోకఊడా ఎంఎస్ఎంఇలకు రుణపరపతిలభించడంలేదని, దీనివల్ల నిరుద్యోగం పెరుగుతున్నదని వాదించారు. టిఎంసి సభునయడు జికె వాసన్ మాట్లాడుతూ చెన్నైలో మిచౌంగ్ తుపాను కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసాయని గుర్తుచేసారు. పెద్దమొత్తంలో వరద సాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. చెన్నై, ఇరుగుపొరుగు ప్రాంతాల ప్రజలను కేంద్రరాష్ట్రాలు ఆదుకోవాల్సి ఉందన్నారు. రాజ్యసభలో సభ్యుడు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ద్రవ్యోల్బణం ఇచినచందని, వాస్తవమైన ఆర్థికవృద్ధిని తీసుకురాలేదని ఎద్దేవాచేసారు. యుపిఎ అధికారంలో ఉన్నపుడు ఉన్న ఆర్థికవృద్ధికి, ఇప్పటి ఆర్థికవృద్ధికి పోలికేలేదన్నారు. జీవన వ్యయం పెరిగిపోవడం, పెట్రోలు డీజిల్‌ధరలు పెరగడం, నిరుద్యోగం పెరుగుతుండటంవల్లనే ప్రజలు ఇతరప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ఎంపి రాజీవ్‌శుక్లా మాట్లాడుతూ భారత్‌లో పారిశుధ్య స్థితిగతులను ప్రశ్నించారు. స్వచ్ఛత అనేది నినాదంగా మాత్రమే మిగిలిపోయిందని, స్వచ్ఛభారత్‌మిషన్‌ను బాలివుడ్ సినిమాల్లోకూడా హైలైట్‌చేసారని, అయితే వాటి స్థితిగతులుమాత్రం అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల బిల్లును సవరించేందుకు పార్లమెంటుకు ఉన్న అధికార పరిధిని ఆరాష్ట్ర సభ్యుడు హుస్నయిన్ మసూది ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టం పరిధిలో న్యాయవద్ధమైన పరిశీలన జరగాలని కోరారు. అధికారపక్షం సాధారణ స్థితికి వచ్చిందని భ్రమలు కల్పిస్తోందని, ప్రభుత్వం ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. రాజౌరి, పూంచ్ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో జరిగిన మరణాలను ఆయన సభ దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని అన్నారు. చైనాలో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘన, పర్యావరణ కార్మికచట్టాల ఉల్లంఘనపై జెడియు ఎంపి అనిల్‌ప్రసాద్‌హెగ్డే మాట్లాడారు. ఉయ్‌గర్ ముస్లింను చైనా ప్రభుత్వం వేధిస్తోందని గుర్తుచేసారు. ఎన్డీయే ప్రభుత్వంలోప్రత్యక్ష పరోక్ష పన్నుల వసూళ్లు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యక్ష పన్నులు 160శాతంపెరిగాయ,ఇజిఎస్టీ వసూల్లు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. అయితే రూపియా క్షీణత, ఆదాయ అసమానతలు, వాణిజ్య లోటు వంటివాటిపైదృష్టిపెట్టాలని సూచించారు. ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిట్టల్ మాట్లాడుతూ అభివృద్ధి కాగితాలకే పరిమితం అవుతోందని, 2022 సంవత్సరంలోనే 1.7 లక్షలమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో ఇందుకు సాక్ష్యమని అన్నారు. ఒక దేశం ఎలా ఇద్దరుప్రధానులు, రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు కలిగి ఉంటాయని సౌగతారాయ్ వేసిన ప్రశ్నలపై హోంమంత్రి అమిత్‌షా, అధికారపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మొదటిసారి ఒక రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతంగా మారిందని, మార్పు ఏమి తెచ్చారని అన్నారు. పెట్టుబడులు వచ్చాయా అని ప్రశ్నించారు. జమ్ము కాశ్మీర్‌లో సాధారణస్థితి రాలేదని గుర్తుచేసారు. కాశ్మీరీ యువత ఉపాధికి డిమాండ్ చేస్తున్నారని, కాశ్మీర్ లోని మూడు యుద్ధాల కారణంగా 41,804 మంది ఉపాధికోల్పోయారని ఎఐటిసి ఎంపి సౌగ తారాయ్ అన్నారు. ఎన్నికలు జరిపితే తప్ప మీరు చెపుతున్న అభివృద్ధి కనిపించదన్నారు. జమ్ముకాశ్మీర్‌ను కేవలం ఆ రాష్ట్రప్రజలే పాలనచేయాలని అందువల్ల తక్షణమే ఎన్నికలు నిర్వహిం చేందుకు తేదీలుప్రకటించాలని సూచించారు.

కాశ్మీరీ వలసజీవులకు రిజర్వేషన్లు కల్పించడంలో తప్పులేదని, అయితే జమ్ముకు సంబంధించి అమిత్‌షా కార్యాచరణ తప్పుడు విధానంలో ఉంద న్నారు. కాశ్మీర్‌నుంచే పాలన సాగాలని, ఢిల్లీనుంచి పంపించిన గవర్నర్‌తో కాదని ఆయన పేర్కొన్నారు. పంజాబ్ ఎంపి డా.అమర్‌సింగ్ మా ట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లోని ఎస్సీ ఎస్టీలు రిజర్వే షన్లు, ఉపకార వేతనాలు పొందగలిగారా అని ప్రశ్నించారు. అంతకుముందు ఉభయసభలు రెండుసార్లు వాయిదాపడి పునరుద్ధరణ జరిగాయి. అనంతరం ఎగువసభలో స్వల్పకాలిక చర్చలు జరిగాయి.

# ఇండియా కూటమి సమావేశానికి పలువురు డుమ్మా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రతిపక్ష ఐక్యకూటమి ఇండియాలో భాగస్వామ్య పార్టీలమధ్య లుకలుకలు ప్రారంభం అయ్యాయన్న ప్రచారంతో కూటమి ఈనెల ఆరవ తేదీ నిర్వహించతలపెట్టిన సమావేశం ఈనెల మూడో వారానికి వాయిదా వేసారు. అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఇండియా కూటమి సమావేశం ఈనెల 6వ తేదీ జరుగుతుందని ప్రకటించారు. దీనిపై భిన్న స్వరాలు వ్యక్తం కావడంతో 14 మంది సభ్యులు సమన్వయ కమిటీ ఖర్గే నివాసంలో బుధవారం భేటీ కావాల్సి ఉంది. అయితే ఈ సమావేశానికి కొన్ని పార్టీల అధినేతలు రాకపోవచ్చని తేలింది. బీహార్‌సీఎం నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బాహాటంగానే చెప్పారు. యుపి సమాజ్‌వాది అధినేత అఖిలేష్ యాదవ్ తాను కాకుండా తనప్రతినిధిని పంపుతున్నట్లు తెలిపారు. మమత అయితే ఉత్తర బెంగాల్‌లో ముందస్తుగా ఏర్పాటయిన కార్యక్రమాల వల్ల తాను కూటమి సమావేశానికి రాలేనని చెప్పారు. తనకు సమచారం అంది ఉంటే తప్పకుండా వెళ్లేవారమని చెప్పారు. అలాగే మరికొందరు ప్రతిపక్ష నాయకులు కూడా బుధవారంనాటి సమావేశానికి హాజరుకాకపోవచ్చని తేలింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా రాకపోవచ్చు. మిచౌంగ్ తుపానుతో అనేక జిల్లాలు అతలాకుతలం అయినందున ఈసమావేశంలో పాల్గొనక పోవచ్చు.


అస్వస్థత కారణంగా రాలేకపో తున్నట్లు బీహార్ సిఎం తెలిపారు. జార్కండ్ సీఎం హేమంత్‌సోరెన్ ఇప్పటికే తాను రాలేక పోతున్నట్లు ఖర్గేకు వివరించారు. తనకురాష్ట్రంలో అత్యవసర కార్యక్రమాలునాననయని చెప్పారు. నాతరపున మా పార్టీప్రతినిధి వస్తారని సోరెన్ తెలిపారు. ఇండియా కూటమి పార్లమెంటరీ నాయకులు సమావేశం బుధవారం ఖర్గే నివా సంలో జరగాల్సి ఉంది. ఖర్గే కోఆర్డినేటర్ గురు దీప్‌సింగ్ పప్పల్ సమావేశం ఉందని ధృవీ కరిం చారు. కోఆర్డినేషన్‌కమిటీ సమావేశం తర్వాత పార్టీనాయకుల సమావేశం ఉంటుందని చెప్పారు. అయితే ఇపుడు లుకలుకల కారణంగా ఈ సమావేశం కూడా జరిగే అవకాశాలు లేవు. మరో నాలుగునెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికల కుగాను సీట్ల పంపకంపైనే ఈచర్చలు జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమి సమావేశం కూడా ఇపుడు కీలకం అవుతోంది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో పార్టీ నష్టం చవిచూసింది. మధ్యప్రదేశ్‌లో కూడా అధికారపక్షమే గెలిచింది. ఇప్పటికే ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని ద్రోహం చేసిందని విమర్శలు చేస్తున్నారు. మొత్తం 28 విపక్షాల కూటమిగా ఏర్పడిన ఇండియా కూటమి పార్టీలు ఎన్డీయేను పార్లమెంటు ఎన్నికల్లో నిలువరించే కృషిలో ఉన్నాయి.

గత జూన్ 23న పాట్నాలో తొలి సమావేశం జరిగితే రెండో సమా వేశం బెంగళూరు జులై 17,18 తేదీల్లో జరిగింది. మూడో సమావేశం ఆగస్టు 31, సెప్టెంబరు ఒక టవ తేదీన ముంబయిలో జరిగింది. ముంబయి సమావేశంలోనే విపక్షనేతలు లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేయాలని తీర్మానించారు. సీట్ల పంపకం ఏర్పాట్లు కూడా సత్వరమే పూర్తి చేసు కోవాలని సూచించారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న నినాదంతో సార్వత్రిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించారు.

# హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు ఏర్పాట్లు!

**కీవ్, డిసెంబరు 5:** ఇజ్రాయెల్ దళాలకు గాజాలో పెద్ద తలనొప్పిగా మారిన హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు యత్నాలు మొదలయ్యాయి. ఈఎత్తు ఫలిస్తే, సొరంగాల్లో నక్కిన హమాస్ దళాలు మొత్తం ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు రావాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. తాజాగా ఈ వ్యూహంలో భాగంగా ఐడిఎఫ్ దళాలు భారీ నీటి పంపులను సొరంగాల వద్దకు చేరుస్తున్నాయి. ఈ విషయాన్ని వాల స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. నవంబరు మధ్యనాటికి కనీసం ఐదు భారీ పంపులను అల్–షతి శరణార్థి శిబిరానికి ఒక కిలోమీటర్ దూరంలోకి చేర్చాయి. ఈ పంపులతో గంటకు వేల క్యూబిక్ మీటర్ల నీటిని సొరంగాల్లోకి పంపించొచ్చు. ఈ రకంగా కొన్ని వారాల్లోనే సొరంగాలను పూర్తిగా నింపేసే అవకాశం ఉంది. కాకపోతే బందీల విడుదల పూర్తికాక ముందే ఈ వ్యూహాన్ని ఇజ్రాయెల్ అమలు చేస్తుందా అనేది స్పష్టంగా తెలియడం లేదు. ఇప్పటి వరకు ఇజ్రయెల్ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే బందీలను సొరంగాల్లోనే సురక్షితంగా ఉంచామని గతంలో హమాస్ ప్రకటించింది. మరోవైపు అమెరికా అధికారులు కూడా ఇజ్రాయెల్ ఈ సొరంగాలను నిరుపయోగంగా మార్చా లని చూస్తోందని, దీనికి అనేక మార్గాలను పరిశీలిస్తుందని వెల్లడించారు.

హమాస్ కార్యకలాపాలకు కీలకమైన ఖాన్ యూనిస్ పట్టణసమీపానికి ఇజ్రాయెల్ బలగాలు చేరుకున్నాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మీడియా ధ్రువీకరించింది. ఈ నగరంలోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ దళాలు వెల్లడించాయి.



హమాస్‌లో ఖాన్‌యూనిస్ పట్టణానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ సంస్థ కీలక నాయకులైన యాహ్యా సిన్‌వార్, మహమ్మద్ డెయిఫ్ ఇక్కడి శరణార్థి శిబిరాల్లోనే పుట్టారు. వీరు ఈ నగరం కేంద్రంగానే కార్యకలాపాలు నిర్వహించి హమాస్‌లో వేగంగా ఎదిగారు. తాజాగా ఈ నగరంపై ఇజ్రాయెల్ దృష్టిసారించింది.

# అత్యంత సురక్షిత నగరంగా కోల్‌కతా

**కోల్‌కతా, డిసెంబరు 5:** భారత్‌లో కోల్‌కత్తానగరం వరుసగా మూడో సంవత్సరం కూడా అత్యంత సురక్షిత నగరంగా ఎంపికయింది. లక్ష జనాభాకు నేరాలనమోదు అత్యంత తకునకవగా ఉన్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. ఈ తూర్పుప్రాంత మెట్రోపాలిస్ నగరం లక్ష జనాభాలో కేవలం 86.5 శిక్షార్హమైన నేరాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2022 సంవత్సరంలో అత్యంత తక్కువ నేరాలునమోదయిన నగరంగా కోల్‌కత్తా నిలిచింది. ఆ తర్వాత మహారాష్ట్రలోని పూణె 280.7, హైదరాబాద్ 299.2 చొప్పుననేరాలు నమోదయ్యాయి. శిక్షార్హమైన నేరాలు అంటే ఐపిసి, స్పెషల్, స్థానిక చట్టాల కింద నమోదయిన నేరాలను పరిగణిస్తారు. ఎన్సీఆర్బీ నివేదికల ప్రకారం కోల్‌కత్తాలో 2021లో ప్రతి లక్ష జనాభాకు 103.4 నేరాలు నమోదయ్యాయి. అదే 2022 సంవత్సరంలో కేవలం 86.5 నేరాలు నమోదు అయ్యాయి. 2020లో ఈసంఖ్య 129.5గా నమోదయింది. ఇక పూణె హైదరాబాద్ నగరాల్లో 2021 సంవత్సరానికి సంబంధించి 256.8, 259.9 చొప్పున శిక్షార్హమైన నేరాలునమోదయ్యాయి. దేశంలోని 20 లక్షలజనాభా పైబడిన 19 నగరాల్లో నమోదయిన నేరాలనుక్రోడీకరించి ఈ నివేదికను ఎన్సీఆర్బీ రూపొందించింది. అయితే మహిళలపై నేరాల్లో 2021లో కోల్‌కత్తాలో 1783, 2022లో 1890 చొప్పునకేసులు నమోదయ్యాయి. ఈ లెక్కన ప్రతి లక్ష జనాభాకు 27.1 చొప్పున కేసులున్నట్లు ఎన్సీఆర్బీ ప్రకటించింది. కోయంబత్తూరులో 12.9, చెన్నైలో 17.1 చొప్పున కేసులున్నాయి. ఈ ఏడాది ఈ మెట్రోపాలిటన్ నగరం హింసాత్మకమైన నేరాల్లో కూడా తగ్గుదల ఉంది. ప్రతి లక్ష జనాభాలో కేవలం 34 హత్యకేసులే ఉన్నాయి. గత ఏడాది 45 కేసులునమోదయ్యాయి. 2022లో కోల్‌కత్తాలో 11 అత్యాచారం కేసులునమోదయ్యాయి.



# పాక్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి!

**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్థాన్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి చెందాడు. ఖలిస్థానీ లిబరేషన్ ఫోర్స్, ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ (ఐఎస్‌వైఎఫ్) సంస్థలకు చీఫ్ అయిన లఖ్‌బీర్ సింగ్ రోడే డిసెంబరు 2న గుండెపోటుతో మరణించాడు. అతడిని భారతప్రభుత్వం గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. రోడే మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ ధ్రువీకరించాడు. కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుంచి తనకు ఈ సమాచారం అందిందని పేర్కొన్నాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించాడు. ఖలిస్థానీ ఉగ్రవాది భింద్రన్‌వాలేకు లఖ్‌బీర్ సమీప బంధువు. ఇటీవల అతడికి చెందిన భూమిని స్వాధీనం చేసుకోవాలని మొహాలీలోని ఎన్ఐఎ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. 2021లో ఫాజిల్కా జిల్లా జలాలబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు సమీపంలో జరిగిన పేలుడుకు సంబంధించి ఇతడిపై కేసు నమోదైంది.

1984లో ప్రారంభమైన ఐఎస్‌వైఎఫ్ సంస్థ కెనడా, యుకెలో చురుగ్గా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. అమెరికా విదేశాంగశాఖ దీనిని ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2002లో పోటా చట్టం కింద భారత్ దీనిపై నిషేధం విధించింది. ఉగ్రసంస్థ లష్కరేతో దీనికి సంబంధాలున్నాయి. చాలా దేశాలు దీనిపై నిషేధం విధించడంతో సిఖ్ ఫెడరేషన్‌గా పేరు మార్చుకొంది. పంజాబ్‌లో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేందుకు రోడే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో కలిసి పనిచేశాడు. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో చోటు చేసుకొన్న టిఫిన్ బాంబు ఘటనల్లో రోడే హస్తం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పంజాబ్‌లో స్వాధీనం చేసుకున్న ఆర్డీఎక్స్, టిఫిన్ బాంబులకు సంబంధించిన కేసులో ఇతడి సోదరుడు జస్‌బీర్ సింగ్‌ను కూడా గతంలో పోలీసులు అరెస్టు చేశారు. 2020లో శౌర్యచక్ర గ్రహీత బల్విందర్ సింగ్ హత్య లఖ్‌బీర్ సూచనలతోనే జరిగింది. పంజాబ్‌లో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నారని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ సెల్ ఈ యేడాది రోడేతో పాటు మరో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసింది. ఇక పాక్‌లో నక్కిన చాలా మంది ఉగ్రవాదులు ఇటీవల హఠాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలలో ఖలిస్థానీ కమాండో ఫోర్స్ అధినేత పరంజీత్ సింగ్ పన్వార్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు లాహోర్‌లో కాల్చిచంపారు.

# రాజస్థాన్ కర్ణిసేన చీఫ్ కాల్చివేత

## ఆయన నివాసంలోనే దుండగుల దుశ్చర్య



**జైపూర్, డిసెంబరు 5:** రాజస్థాన్‌లోని ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు కర్ణిసేన చీఫ్‌ను ఆయన నివాసంలోనే ఆగంతకులు కాల్చి చంపారు. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన చీఫ్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేదిని ఆయన నివాసరంలో అత్యంత సమీపంనుంచి గోల్డీబ్రార్ గ్యాంగ్ కాల్చి చంపారు. గోగామేదితోపాటు ఆయన ఇద్దరు సహచరులకు కూడా బుల్లెట గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు గోగామేది చని పోయినట్లు నిర్ధారించారు. బాలివుడ్ చిత్రం పద్మావత్‌పై తీవ్రస్థాయిలో నిరసన ప్రదర్శనలు చేసిన గోగామేది కర్ణిసేననుంచి విడిపోయి ఆ తర్వాత వేరుగా సంస్థను నడిపారు. ఆ తర్వాత 2015 నుంచి కర్ణిసేనను లోకేంద్రసింగ్‌కల్వి నడిపించారు. గోగామేది ఆతని ఇద్దరు సహచరులు మరో ముగ్గురు వ్యక్తులు సుఖ్వీందర్ నివాసంలోనే ఒక గదిలో కూర్చుని ఉన్నారు. వారిలో ఒకరు రాజ్‌పుత్ నాయకుడిపై కాల్పులకు ఉపక్రమించారు. ఈక్రమంలోనే ఆయన సహచరులకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయి. హంతకులు గోగామేది శరీరంలోకి నాలుగు బుల్లెట్లను దింపారని పరిశీలనలో తేలింది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ సంఘటన చోటు చేసుకుంది. గోగామేది గార్డులు ఆగంతకులపై కాల్పులు జరిపి వారిలో ఒకరిని మట్టుబెట్టారు. ఇతర షూటర్లు ఒకబైక్‌పై తప్పించుకుని పారిపోయారు. రాజ్‌పుత్ నాయకుడు ఇంటిబయట ఉన్న బైక్‌ను పిస్టల్‌చూపించి బెదిరించి లాక్కుని పోయినట్లు తేలింది. కేంద్ర మంత్రి బిజెపినేత గజేంద్రషెకావత్ ఈసంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు.

పోలీస్ కమిషనర్‌తో మాట్లాడా నని, సత్వరమే హంతకులను అరెస్టు చేయాలని కోరినట్లు తెలిపారు. కొత్తప్రభుత్వం పగ్గాలు చేపట్టినవెంటనే రాష్ట్రంలో నేరాలను కట్టడి చేస్తామని చెప్పారు. హత్యకు ప్రస్తుతం కెనడాలో ఆశ్రయం పొందుతున్న గోల్డీబ్రార్ గ్యాంగ్ సభ్యు డు ఒకరు తమదే బాధ్యత అని ప్రకటించారు. రోహిత్ గోదారా కపూరిసర్ తన ఫేస్‌బుక్ పోస్టులో వెల్లడిస్తూ గోగామేది తమ శత్రువులకు సాయం చేస్తున్నాడని అందువల్లనే హత్య చేయాల్సి వచ్చిందన్నాడు.


థాయ్‌లాండ్‌లో చెట్టును ఢీకొట్టి రెండు ముక్కలైన బస్సు

# 14 మంది మృతి, 20 మందికి గాయాలు

**బ్యాంకాంక్, డిసెంబరు 5:** ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ఘటన థాయ్ లాండ్‌లో చోటు చేసుకుంది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘోరం జరిగింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టడంతో బస్సు ముందు భాగంఠ రెండుగా చీలిపోయింది. కొంతభాగం నుజ్జునుజ్జుగా మారిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికుల్లో 14 మంది స్పాట్‌లోనే చనిపోగా, మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రచౌప్ రీ ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. వేగం కంట్రోల్ కాకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టిందని వివరించారు. అయితే ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి విచారణ తర్వాతే ప్రమాదానికి అసలు కారణం తెలుస్తుందని అధికారులు వివరించారు.

# ఇండొనేసియాలో మళ్లీ పేలిన అగ్ని పర్వతం: పెరిగిన మృతుల సంఖ్య



**జకార్తా, డిసెంబరు 5:** ఇండోనేషియాలోని మౌంట్ మరపి అగ్ని పర్వతం బద్దలైన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. గల్లంతైన 12 మందిలో ఇద్దరు పర్వతారోహకుల మృతదేహాలను సోమవారం రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 50 మంది పర్వతారోహకులను ఆదివారం రెస్క్యూ సిబ్బంది కాపాడారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం 75 మంది పర్వతారోహకులు మౌంట్ మరపి అగ్ని పర్వతం ఎక్కేందుకు వెళ్లారు. అదే సమయంలో విస్ఫోటనం జరగడంతో 11 మంది పర్వతారోహకులు మృతి చెందారు. 50 మందిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. సోమవారం మరో ఇద్దరిని రక్షించాయి. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలను సోమవారంరాత్రి రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా ప్రమాద స్థలానికి దగ్గర్లోనే ఉన్నారనే సమాచారం ఆధారంగా వారు కూడా మృతి చెంది ఉంటారని భావిస్తున్నాం. వారి మృతదేహాలను కనుగొనేం దుకు గాలింపు ముమ్మరం చేశాం' అని స్థానిక పోలీసు అధికారి ఈదీ మర్దియాంటో తెలిపారు. ఇండోనేషియా జియోలాజికల్ శాఖ సమాచారం ప్రకారం, మౌంట్ మరపి దేశంలోనే మూడో అతిపెద్ద అగ్నిపర్వతం. దీనిచుట్టు పక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జన సంచారం నిషేధం. పర్వతారోహణకు వెళ్లేవారు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆదివారం పరిమితికి మించి ఎక్కువ మంది పర్వతారోహకులు అక్కడికి వెళ్లడం వల్లనే ప్రాణ నష్టం అధికంగా ఉందని అధికారులు భావి స్తున్నారు. అగ్ని పర్వతం విస్ఫోటనం తర్వాత బూడిద మూడువేలమీటర్ల ఎత్తువరకు వ్యాపించింది.

# వర్షాలతో పంటలకు నష్టం.. తడిసి ముద్దవుతున్న ధాన్యం

## కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న తుపాను

### వరి, పత్తి రైతాంగంలో తీవ్రఆందోళన



**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సాగుకు సంబంధించిన పంటలు చేతికి అందివస్తున్న తరుణంలో తుపాన్ ప్రభావం పడటం పట్ల అన్నదాతల్లో తీవ్ర ఆందోళన వ్యక్యమవుతోంది. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు అపార నష్టం సంభవిస్తోంది. ములుగు, కొత్తగూడెం, ఖమ్మం తదితర జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోయగా, అవన్నీ వర్షానికి కొట్టుకు పోయింది. వరద నీటిలో కొట్టుకుపోతున్న ధాన్యానిన చూసి రైతులు కన్నీటి పర్యం తమాయ్యరు. అంతేగాకుండా ఖమ్మం జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం వర్షానికి తడిసిపోయాయి. ఈ నేపథ్యంలో వానాకాలంలో రైతులు సాగు చేసిన వరి పంట ప్రస్తుతం కోత దశకు చేరుకున్న సమయంలో తుపాన్ వల్ల కురుస్తున్న వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ ఏడాది వానాకాలంలో పంటల సాగుకు సరిపడా నీరు అందకపోవడంతో తెలంగాణలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. పలు జిల్లాల్లో వరి పైర్లు కోత దశకు చేరుకునగా, కొన్ని చోట్లో రైతులు కోతల్లో నిమగ్నమై ఉన్నారు. పలు జిల్లాల్లో రైతులు వరి చేలు కోసి నూర్పుళ్ళు సైతం పూర్తి చేసి తేమ శాతం కోసం రహదారులు, కల్లాలలో ధాన్యం రాశులను ఆరబెట్టుకున్నారు. వాటిని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్న సమయంలో తుపాన్ ప్రభావంతో వర్షాలు కురవడంతో రైతాంగం కలవరానికి గురవుతోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కురుస్తున్న వర్సా లకు కల్లాలు, రహదారులు, రోడ్లు, పొలాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం రాశులు తడవకుండా రైతులు వాటిపై పట్టాలు కప్పి రక్షించుకుంటున్నారు. మరోవక్క పొలాల్లో కోతలకు వచ్చిన వరి చేలు ఈదురు గాలులు, వర్షాలకు నేలవాలి నీటి పాలవుతున్నాయి. కంకుల నుండి ధాన్యం రాలిపోయి తడిసి ముద్దవుతున్నాయి. ఫలితంగా ధాన్యం నాణ్యత దెబ్బ తింటుందని రైతులు కన్నీటి పర్యం తమవుతున్నారు. వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందని నల్లగొండ జిల్లాకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తెచ్చి 10 రోజులు అవుతున్నా ఐకేపీ, సహకార సంఘాల్లో కొనుగోలు చేయకపోవడంత ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. 10 రోజుల క్రితం ధాన్యాన్ని సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి తీసుకు రాగా, అకాలవర్షంతో సుమారు 20 నుండి 25 క్వింటాళ్ల ధాన్యం కొట్టుకు పోయింది. ఇదేవిధంగా వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వందలాది మంది రైతుల ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రంగు మారి, గింజల నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తుపాను కారణంగా పలు రైళ్లు రద్దు

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 5, ప్రభాత వార్త:** దక్షిణ మధ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను కారణంగా తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే మంగళవారం పేర్కొంది. తమిళనాడుతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైల్వే పెద్దఎత్తున రైళ్లను రద్దుచేసింది.
ఇతర రాష్ట్రాల మీదుగా నడిచే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతోపాటు మరికొన్నింటిని దారిమళ్లించింది. ఇందుకు ప్రయాణికులు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ నెల 6న గుంటూరు-రేపల్లె, రేపల్లె- గుంటూరు, రేపల్లె-తెనాలి, తెనాలి-రేపల్లె, గుంటూరు తెనాలి రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్యరైల్వే పేర్కొంది. అదేవిధంగా ఎంజీఆర్ చైన్నై సెంట్రల్-ముంబయి ఎల్‌టీటీ రైలును చెన్నై సెంట్రల్-తిరుత్తని మధ్య రద్దు చేశారు. కాచిగూడ-రేపల్లె రైలును గుంటూరు-రేపల్లె మధ్య రైళ్లను రద్దు చేశారు. బుధవారం నడవాల్సి న రేపల్లె-మర్కాపురం రైలును గుంటూరు-రేపల్లె, రేపల్లె-సికిందరాబాద్ రైలు రేపల్లె-గుంటూరు మధ్య నడుస్తున్న రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు చెప్పింది. చెంగల్ పట్టు-కాచిగూడ రైలును దారి మళ్లించినట్లు వెల్లడించారు.

## మెదక్‌లో కిలో రూ.80కి చేరిన ఉల్లి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉల్లి ధరలు మళ్లీ క్రమేపీ పెరుగుతున్నాయి. దసరా, దీపావళి సమయంలో కిలో ఉల్లి ధర 30 రూపాయలు ఉండగా, ప్రస్తుతం అది 80 రూపాయలకు చేరింది. రాష్ట్రంలోని మెదక్ మార్కెట్‌లో 10 కిలోల బస్తా 800 రూపాయలకు కొనుగోలు జరిగాయి. ఈ లెక్కన కిలో 80 రూపాయలు చొప్పున హోల్ సేల్ ధర పలకడం విశేషం. విడిగా కొంటే కిలో 90 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు ఉల్లి బస్తాలను కొనుగోలు చేస్తున్నారు. మరోవక్క హైదరాబాద్‌లోని మలక్‌పేట్ మార్కెట్‌లో ఉల్లిగడ్డ రాక తగ్గడంతో ధరలు పెంచి అమ్ముతున్నారు. రెండు, మూడు నెలల తర్వాత ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# యాదాద్రి విమానగోపురానికి పూర్తయిన రాగి తాపడం

### త్వరలో ప్రారంభం కానున్న బంగారు తాపడం పనులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుకున్న యాదాద్రి లక్ష్మీనృసింహా స్వామి ఆలయ విమాన గోపుర బంగారు తాపడం పనులు వేగం పుంజుకున్నాయి. స్వర్ణపూత పూసే ముందు గోపురానికి రాగి తాపడం పనులు ఇటీవలే నిర్విఘ్నంగా పూర్తయ్యాయి.
మహా కుంభ సంప్రోక్షణ నేపథ్యంలో గత ఏడాది అప్పటి సీఎం కేసీఆర్ లక్ష్మీ నృసింహస్వామి వారి దివ్య విమాన గోపురాన్ని 125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు భక్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. అందులో భాగంగా తన వంతు కిలో 16 తులాల బంగారం విరాళం ప్రకటించి కుటుంబంతో కలసి వచ్చి స్వామి వారికి అందజేశారు. బంగారు తాపడానికి మొత్తంగా 125 కిలోల బంగారం, రూ.65 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు.
అయితే ఇప్పటి వరకు సుమారు రూ.29 కోట్లు మాత్రమే సమకూరింది. దాతల నుంచి కేవలం 50 కిలోల బంగారం సమకూరింది. దీంతో మొత్తం సమకూరాక రిజర్వ్ బ్యాంకు నుంచి స్వచ్ఛమైన బంగారం కొనుగోలు చేసి స్వామి వారి గర్భగుడి దివ్య విమానానికి బంగారు తాపడం చేయాలని వైటీడీఏ నిర్ణయించింది. కాగా, ఇప్పటికే ప్రధాన ఆలయం గర్భగుడి ముఖద్వారం, కలశాలు, తోరణాలకు బంగారు పూత పూశారు. గర్భాలయం పసిడి కాంతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# డిజిటలైజేషన్ దిశగా టీఎస్ఆర్టీసి

## వేగవంతమైన సేవల కోసం ఇఆర్పీ : సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** ప్రయాణికులకు మెరుగైన నాణ్యమైన సేవల్ని అందించేందుకు గాను అత్యాధునిక సాంకేతికను టీఎస్ఆర్టీసీ వినియోగిస్తోంది. ఈమేరకు ఈఆర్పీ ప్రాజెక్టు అమలుతో ఆధునీకరణ వైపు సాంకేతికతలో ముందడుగు వేసింది. 5 వేలకు పైగా బసునసలు 50 వేల మంది ఉద్యోగులు, దాదాపు 10 వేల గ్రామాలను కలుపుతూ ప్రతీ రోజు 35 లక్షల కి.మీ.లు నడుపుతూ సుమారు 45 లక్షల మంది ప్రయాణికులకు రవాణా సేవలు అందజేస్తోంది.
ఇంతటి నెట్వర్క్ కలిగి ఉన్న సంస్థ అన్ని సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చింది. డిజిటలైజేషన్ ఆవశ్యకతను గుర్తించి ఈఆర్పీ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌పై మొగ్గు చూపి వాటి సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.
హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం సంస్థ ఉన్నతాధికారులతో కలసి ఎండి, చైర్మన్ విసి సజ్జన్నార్ ఈఆర్పీ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. సంస్థ సేవలను ఒకే గొడుకు కిందకు తీసుకు రావాలని ఉద్దేశ్యంతో ఈఆర్పీ ప్రాజెక్టును అమలు చేస్తున్నామనీ, పది నెలల వ్యవధి రికార్డు సమయంలో సంస్థ ఈఆర్పీ ప్రాజెక్టును అమలులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. సీఐఎస్ ప్రాజెక్టు సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ,వ్యయ నియంత్రణ కోసం సకాలంలో చర్యలకు దోహదపడుతుందన్నారు. కేంద్రీకృత సమగ్రమైన డేటా లభ్యత భద్రతతో పాటు మావనశక్తి వినియోగాన్ని అందిస్తుందనీ, అంతేకాకుండా ఆపరేషన్లపై కేంద్రీకతం చేయడం, మార్గాలను క్రమబద్ధీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్లఉ, వర్క్ షాపులు, ఆదాయ నిర్వహణ, పే రోల్ వంటి కార్యాకాలాపాల నిర్వహణలో రాష్ట్రంలోని అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలన్నింటినీ ఏకీకృతం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నల్సాఫ్ట్ సీఈవో నల్లూరి వెంకట్, హన్స ఈక్విటీ పార్ట్నర్స్ త్రినాథ బాబు, టీఎస్ఆర్టీసీ సీవోవో డా.రవీందర్, ఐటి కన్సల్టెంట్ దీపా కోదూర్, ఈడీలు పాల్గొన్నారు.

### రేవంత్‌ను సిఎంగా ప్రకటించాలంటూ
## కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని హోటల్ ఎల్లా వద్ద ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఓ కార్యకర్త పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. మంగళవారం గచ్చిబౌలిలోని హోటల్‌లో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డి అంటు నినాదాల హోరుతో ఆప్రాంతం అంతా మారు మోగింది. ఒక దశలో కార్యకర్తలు హోటల్‌లోకి దూసుకొని వెళ్ళేందుకు యత్నించారు. ఈ సందర్భంగా ఒక కార్యకర్త పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే పోలీసులు అప్రమత్తమై అడ్డుకున్నారు. సోమవారం నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన చేయకుండా సస్పెన్స్‌లో పెట్టడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగారు. హోటల్ చుట్టు పోలీసులు గటి భద్రతను ఏర్పాటుచేశారు.

# ఎన్టీపిసిలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

### రెండు యూనిట్లలోనూ సాంకేతిక సమస్యలు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. మంచిర్యాల జిల్లా జూపూర్ మండలంలోని పగిడిపల్లి వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఈ నెల 1వ తేదీ నుండి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. గత నెల 20వ తేదీ నుండి యూనిట్-1లో సాంకేతిక సమస్యలు రావడంతో మరమ్మతులు చేస్తున్నారు. ఇదిఇలా ఉండగా, ఈ నెల 1వ తేదీ నుండి ఎన్టీపీసీ యూనిట్-2లోనూ ట్యూబ్ లీకేజీలు ఏర్పడటంతో రెండో యూనిట్‌లో కూడా విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసిన అధికారులు వాటికి మరమ్మతు పనులు నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. ఫలితంగా ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సగటున ఒక యూనిట్ ద్వారా దాదాపు 7 కోట్ల రూపాయల మేర వరకూ నష్టం వాటిల్లు తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు యూనిట్లలోనూ విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నుండి అయినా యూనిట్-2లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేస్తున్నారు.

# 27న సింగరేణి గుర్తింపు సంఘానికి ఎన్నికలు


### ఓటర్ల తుది జాబితా 8న విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లోని గుర్తింపు పొందిన కార్మిక సంఘానికి ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధం కార్మిక సంఘాలకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను కార్మిక శాఖకు చెందిన రిటర్నింగ్ అధికారి అంద చేశారు. ఈ జాబితా ప్రకారం సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 39,991 మంది కార్మికులకు ఓటు హక్కుకు అవకాశం కలుగనుంది. ఈ ఓటర్ల జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 6వ తేదీ వరకూ తెలియ చేయాల్సి ఉంటుంది. అలాగే 7వ తేదీన కార్మిక సంఘాల నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీలిన జరుగుతుంది. 8వ తేదీన ఓటర్ల తుది జాబితాలను ప్రకటించనున్నట్లు రిటర్నింగ్ అధికారి షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ వరకూ సింగరేణి కాలరీస్ ఉద్యోగులుగా రికార్డుల్లో ఉన్న కార్మికులు, ఉద్యోగులకే ఓటు హక్కు కల్పించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశారు.

# కేన్సర్ నివారణకు నకిలీ మందులు తయారీ!

### డ్రగ్స్ కంట్రోల్‌కు భారీగా పట్టుబడిన కల్తీ ఔషధాలు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నకిలీ మందుల తయారీ ముఠాల ఆగడాలు పెచ్చరిల్లాయి. ఇప్పటివరకు చిన్నా చితక రోగాలకు నకిలీ మందులు తయారు చే సిన ముఠాలు ఇప్పుడు ఏకంగా ప్రాణాంతక క్యాన్సర్ రోగానికి కూడా నకిలీ మందులను తయారు చేస్తూ వాటిని అసలైనవిగా మార్కెట్లో చలామణి చేస్తున్న ఓ ముఠా గుట్టును తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు రట్టుచేశారు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల 35 లక్షల రూపాయల విలువచేసే నకిలీ మందులను జప్తు చేశా రు. దీనికి సంబంధించిన వివరాలను డ్రగ్స్ కంట్రోల్ విభాగం ఐజి కమలాసన్ రెడ్డి మంగళవారం మీడియాకు వెల్లడించారు.



డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు పట్టుబడిన కేన్సర్‌కు సంబంధించిన నకిలీ మందులు

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల కేన్సర్ రోగం నివారణకు నకిలీ మందులు పంపిణీ జరుగుతున్నట్లు అందిన సమాచారంపై డ్రగ్స్ కంట్రోల్‌లోని విజిలెన్స్ విభాగం నిఘా వుంచింది. ఈ నకిలీ మందులను శివార్లలోని కీసరలో గల అస్టికా హెల్త్‌కేర్ అనే సంస్థ తయారు చేస్తున్నట్లు తేలింది.
వాస్తవానికి ఈ కంపెనీ లైసెన్స్ చాలాకాలం క్రితమే రద్దయ్యింది, కంపెనీపై ఆరోపణలు రావడం, ఇక్కడ తయార య్యే మందులు నాణ్యతలేనివని తేలడంతో సర్కారు లైసెన్స్‌ను రద్దు చేసింది.
అయిన ప్పటికీ ఈ కంపెనీ ఇతర కంపెనీల పేరిట నకిలీ మందులను తయారు చేయసాగింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం డ్రగ్స్ కంట్రోల్ విజిలెన్స్ విభాగం అధి కారులు సేకరించారు. కంపెనీ పంపిణీ చేసే నకిలీ ఔషధాలు దేశ విదేశాలకు కూడా ఎగుమతి అవుతుండడంతో దీనిపై నిఘా వుంచి, మొదట కొరియర్ కంపెనీల నుంచి రసీదులను సేకరించి, దానిపై నిఘా వుంచగా ఈ సంస్థ కీసరలో వున్నట్లు తేలింది. అనంతరం మరింత లోతుగా విచారించగా శివార్లలోని మచ్చబొల్లారంలో గల ఓ ప్రాంతంలో నకిలీ మందులను నిలువ వుంచినట్లు తేలింది. దీనిపై డ్రగ్స్ కంట్రోల్ విజిలెన్స్ అధికారులు నాలుగు రోజుల పాటు రహస్యంగా ఆపరేషన్ నిర్వహిం చగా స్థావరం గుట్టురట్టయ్యింది. ఈ స్థావరంపై సోమవారం దాడిచేయగా నాలుగు కోట్ల 35 లక్షల రూపాయల నకిలీ మందులు పట్టుబడ్డాయి. ఇందులో అనేక రకాల మం దులు అసలైన మందులుగా చూపే విధంగా రసీదులు వున్నాయి. దీనికి సంబ ంధించిన చిరునామాలు కూడా నకిలీవిగా తేలింది. కంపెనీ తయారు చేసే నకిలీ మందు లను అధికారులు గుర్తించకుండా వుండేందుకు నకిలీ చిరునామాలను తయారు చేసి కొరియర్ కంపెనీలకు తేలింది. కాగా నకిలీ ఔషధాలు ఆస్టికా జెనెరిక్స్ ప్రైవేట్ లిమి టెడ్, బ్లెస్ ఫార్మా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆస్టికా హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇవి తెలంగాణకు చెందిన కంపెనీలు),మెడియోన్ బయో టెక్, అలియన్స్ బయోటెక్, సన్‌వెట్ హెల్త్ కేర్, సలస్ హెల్త్ కేర్, డిఎం ఫార్మా (ఈ సంస్థలు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో వున్నాయి) సేఫ్ పరెంటిరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎపికి చెందిన కంపెనీ) కాగా ఈ కంపెనీ అధిపతి, నకిలీ మందుల తయారీలో కీలకంగా వున్న సతీష్ రెడ్డి పరారీలో వున్నాడు. ఇతని కోసం గాలిస్తున్నారు.
కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నకిలీ మందులు పట్టుబడడం ఇదే తొలిసారి. ఈ రాకెట్‌ను చేధించిన డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులను ఆ విభాగం ఐజి కమలాసన్ రెడ్డి అభినందించారు.

## అడుగుపెట్టిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం: భట్టి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో అడగుపెట్టిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని మాజీ సిఎల్పి నేత భట్టీ విక్రమార్క 'ఎక్స్' వేదికపై స్పందించారు. పీపుల్స్ మార్చ్‌లో 1364కిలోమీటర్లు 109 రోజులు ప్రతి పేదవాడి గుండె తాకిన క్షణాలు అని ఆయన గుర్తుచేసకుంటూ ట్వీట్ చేశారు. గుండెనిండ ఆత్మస్థైర్యం , కుంగిపోతున్న జీవితాలకు ఈ అరాచకపాలన నుంచి విముక్తి ఇవ్వాలన్న లక్ష్యం, నైరాశ్యంలో ఉన్న క్షేత్రస్థాయి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాలన్న ఆశ...ఇవే నా పాదయాత్రకు ఆయువు పోసి నడిపించాయి. దట్టమైన గుట్టలు,పొగలు కక్కే రోడ్డులు, వేల అడ్డంకులు.. మండుటెండలు, వడగళ్లవానలు, ఎముకలు వణికించే చలి కాలేదు ఏవి మన సంకల్పానికి అడ్డు అంటూ ఆయన ట్వీట్ కొనసాగింది.

## కాంగ్రెస్‌లోని కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో తొలిసారి అడుగు పెట్టబోతున్న కాంగ్రెస్ కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ప్రొ.నాగేశ్వర్, మాజీ మంత్రి చిన్నారెడ్డిలు కొత్త ఎమ్మెల్యేలకు క్లాసులు చెప్పారు. అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో ఈ తరగతలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు లేవనెత్తిన పలు అంశాలకు ప్రొ.నాగేశ్వర్ సమాధానం ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు

### సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం

### టిఎన్‌జిఒ కేంద్ర సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి టీఎన్‌జీవో సంఘం అభినందనలు తెలిపింది. ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని టీఎన్‌జీవో కేంద్రం సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మణ్, ముజీబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 లక్షల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల కుటుంబాల ఆకాంక్షల మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని యావత్ తెలంగాణ ఎన్‌జీవోల సంఘం పక్షాన హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇక రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులుగా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అనుకూల నిర్ణయాలను ప్రకటించి అమలు కోసం ముందుకు పోతున్నందున ప్రభుత్వానికి అండగా టీఎన్‌జీవో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చయడంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ముందుంటామని జగదీశ్వర్ తెలిపారు.



## ప్రొ.కోదండరాంతో టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాంతో టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి భేటీ అయ్యారు. మంగళవారం నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో కోదండరాంతో భేటీ అయిన రవి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేరుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలతో ప్రభుత్వం నిర్వహిస్తామని టిజెఎస్ అధ్యక్షుడి సంపూర్ణ మద్దతు కాంగ్రెస్‌కు ఇవ్వడంతో అప్రజాస్వామిక పాలనకు చరమగీతం పాడామని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కోదండరామ్ సహకారంతో పోరాటం సాగించామని ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగా పాలన తెలంగాణలో సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి, న్యూడెమొక్రసి పార్టీలు బిసిసంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.

# రాష్ట్రంలో అంతమైన నియంత పాలన

### ● తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఎసి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు సాగిన నియంత పాలన అంతమైందని వివిధ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్ పి.మధుసూధన్‌రెడ్డి, తహసిల్దార్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లచ్చిరెడ్డి, గెజిటెడ్ అధికారులసంఘం నేత శ్రీనివాస్‌రావు, ఆర్టీసి నేత అశ్వద్ధామరెడ్డి తదితరులు మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తొలిరోజు నుంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నాయకులపై వేదింపులు ప్రారంభమయ్యాయని అన్నారు. 2014 వరకు పెనంపై ఉన్న ఉద్యోగులు ఆతర్వాత విశాఖ ఉక్కు కర్మాగారంలో మరిగే ఇనుములో పడ్డట్లు తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఉద్యోగులను వేధించడంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఖాసిం రజ్వీ కంటే క్రూరుడు అన్నారు. సోమేష్ కుమార్‌ను ఏపీకి బదిలీ చేసిన ఐదు నిమిషాలు కూడా ఉండకుండా తిరిగి తెలంగాణకు వచ్చి వేధింపులకు గురి చేశారని అన్నారు.
కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న మానసిక వేదింపులు ఇంకెవరు ఎదురుకోలేదని పదేళ్ల నరకయాతనకు నేడు తెరపడిందని అన్నారు. రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని పారదర్శకత ధరణితోనే అంటూ చేసిన ప్రచారంలో నిజం లేదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోవడానికి ధరణే ముఖ్య కారణమని అన్నారు. సత్య హరిశ్చంద్రుడు అబద్ధం చెప్పడు కెసిఆర్ నిజం చెప్పడని ఈసందర్భంగా ఎద్దేవా చేశారు. ఉద్యోగ సంఘం పేరుతో మంత్రిగా ఎదిగిన శ్రీనివాస్‌గౌడ్‌కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రం ఏర్పడిన మొదటిరోజే




సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఎసి నాయకులు మధుసూదన్‌రెడ్డి, లచ్చిరెడ్డి తదితరులు

ఉద్యోగులకు హక్కులకోసం పోరాడాల్సిందే అన్నందుకు తనపై కేసు నమోదు చేసి 14సార్లు బదిలీలు చేశారని తీవ్ర వేదింపులకు గురిచేశారని టిఎన్‌జివోనేత శ్రీనివాస్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రస్తుతం ఏర్పడ్డ ప్రభుత్వం సైతం ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా ఒకటవ తేదీన వేతనం ఐదేళ్లకోసారి పిఆర్సీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని అదేసమయంలో ఉద్యోగుల హక్కులు సంక్షేమంపై ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కొత్త సిఎం ఇంటి వద్ద జడ్‌ప్లస్ భద్రత

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేయడంతో జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటి వద్ద పోలీసు



శాఖ అధికారికంగా జడ్ ప్లస్ భద్రతను చేబట్టింది. గత గురువారం నాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే వెలువడ్డ ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అ ధి కారం చేబట్టనుందని వార్తలు రావడంతోనే రేవంత్ ఇంటి వద్ద తొలిసారిగా పోలీసు భద్రత పెంచారు. ఆ తరువాత గత ఆదివారం నాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత దీనిని మరింత పెంచడంతో పాటు అప్పటి డిజిపి అంజనీ కుమార్ సహా శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహే ష్ భగవత్‌లు రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.

పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డి వుండడంతో పోలీసు ఉన్నతాధికారులు ఆయనను కలిశారు. కాగా మంగళవారం నాడు రేవంత్ రెడ్డిని సిఎంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన తరువాత పోలీసు శాఖ అధికారికంగా ఆయన ఇంటి వద్ద జడ్ ప్లస్ భద్రతను చే బట్టింది. రేవంత్ రెడ్డి మంగళవారం రాత్రి ఢిల్లీకి వెళ్లగా ఆయన ఇంట్లో కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే వున్నారు. రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రతను పెంచి న పోలీసు శాఖ ఇదే సమయంలో జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటి వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించసాగింది. సిఎంగా ఎంపికైన రేవంత్ రెడ్డి గురువారం నా డు పదవీ బాధ్యతలు చేబట్టనున్నారు.

సిఎంగా బాధ్యతలు చేబట్టిన తరువాత రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో తన మకాంను జూబ్లీహిల్స్ నుంచి ప్రగతి భవన్‌కు మార్చే వీ లుంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా భద్రతా కారణాలతో జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి మరోచోటికి మకాం మార్చాలని రేవంత్ రెడ్డిని కోరాలని భావిస్తున్నారు.

ఒకవేళ ప్రగతి భవన్‌లో వుండేందుకు రేవంత్ రెడ్డి ఇష్టపడకుంటే బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌కు మారాలని ఉన్నతాధికారులు కోరనున్నారు.

# కెన్యా వ్యవసాయరంగ అభివృద్ధికి 250 మిలియన్ డాలర్ల సాయం

## కెన్యా అధ్యక్షుడు రూటోకు ప్రధాని మోడీ హామీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** కెన్యాలో వ్యవసాయ రంగం అభివృద్ధికోసం ఆ దేశానికి 250 మిలియన్ డాలర్ల సాయాన్ని అందించనున్నట్లుప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. కెన్యా అధనయక్షుడు విలియన్ సామోయి రూటో భారత పర్యటన సందర్భంగా మోడీ ఈ ప్రకటన చేసారు. మూడు రోజులపర్యటన కోసం రూటో భారత్‌కు వచ్చారు. తమ విదేశాంగ విధానం ప్రకారం భారత్ ఆఫ్రికా దేశాలకు అత్యంత ప్రధాన్యత నిచినచందని, ఆ ఖండంతోనే మరింతగా సంబంధాలను పటిష్టం చేసుకున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం మరింత మెరుగుపడుతుందని, ఆఫ్రికాతో భారత్ సంబంధాలు మరింతగా పెరుగుతాయని మోడీ ఆశాభావం వ్యక్తంచేసారు. ఇండోపసిఫిక్‌ప్రాంతం పరంగా చూస్తే భారత్‌కెన్యా రెండుదేశాలు ఈప్రాంతంలో కీలక కృషి



చేస్తున్నారు. ఉగ్రవాదంపై రెండుదేశాలు ఉమనమడిపోరుతో ఉన్నాయని అన్నారు. ఉగ్రవాదం నిర్మూలనలో పరస్పరసహకారానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నట్లు ఇరుదేశాల ప్రతినిథులు చెప్పారు. అలాగే భారత్ కెన్యా సహకారంతో రెండుదేశాలమధ్య ఆర్థిక పరస్పర సహకారం కూడా మెరుగు పడుతున్నట్లు మోడీ పేర్కొన్నారు.

# గెలిచిన ఎమ్మెల్యేల్లో రెడ్లు 36.13శాతం, 52 శాతం అగ్రవర్ణాలు, 16 శాతం బిసిలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు 43 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. మొత్తం 119 మంది సభ్యుల్లో వీరి వాటా 36.13శాతం కావడం గమనార్హం. వెలమలు 12 మంది,కమ్మ వర్గం నుంచి నలుగురు,బ్రాహ్మణ,వైశ్యుల నుంచి ఒక్కొక్కరు చొప్పున విజయం సాధించారు. వీరంతా 62 మంది ఉన్నారు. సభలో 52శాతం అగ్రవర్ణాల వారే ఉన్నారు. ఇక బీసీ ఎమ్మెల్యేలు 19(సుమారు 16శాతం) మంది గెలుపొందారు. ఎస్సీ(19), ఎస్టీ(12), రిజర్వుడ్ పోగా రాష్ట్రంలో 88 అసెంబ్లీ స్థానాలు జనరల్. హైదరాబాద్‌లోని పాత బస్తీలో 7 నియోజకవర్గాల్లో మజ్లీస్ తరఫున ముస్లిం అభ్యర్థులుఎన్నికయ్యారు. వీరంతా ఓసిలుగా పరిగణించబడుతున్నారు. అయితే ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి ముస్లింలెవ్వరూ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందలేదు. బిజెపిలో బీసీలు ముగ్గురు, ఓసీలు ఐదుగురు గెలిచారు.

కాంగ్రెస్‌లో బీసీలు 7 మంది, ఓసీలు 34 మంది, ఎస్సీలు 14 మంది, ఎస్టీలు 9 మంది గెలిచారు. బిఆర్ఎస్‌లో 9 మంది బీసీలు, ఓసీలు 22 మంది గెలిచారు. ఎస్సీలు 5 మంది, ఎస్టీల్లో ముగ్గురు గెలిచారు. సిపిఐలో గెలిచిన ఒక్కరు కూడా ఓసీయే. కమ్మ కులస్తులో అరికెపూడి గాంధీ(శేరిలింగంపల్లి), మాగంటి గోపినాద్(జూబ్లీహిల్స్), తుమ్మల నాగేశ్వరరావు(ఖమ్మం), కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం) గెలిచారు. వైశ్య: దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా(నిజామాబాద్ అర్బన్), బ్రాహ్మణ: దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(మంథని) గెలుపొందారు. మొత్తంగా ఈసారి ఎన్నికల్లో రెడ్డి కులస్తుల అభ్యర్థులే అత్యధికంగా గెలుపొందారు.

## ముఖ్యమంత్రిగా నియమించినందుకు

# ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంకకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రిగా తనను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి టిపిసిసి అధ్యక్షుడు, కొడంగల్ ఎమ్మెల్యే అనుముల రేవంత్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కృతజ్ఞుతలు తెలిపారు.

### తెలంగాణ తల్లి, మన ప్రియమైన సోనియమ్మ.. అంటూ ట్వీట్

సోనియాగాంధీని తెలంగాణ తల్లి....ప్రియమైన మన సోనియమ్మ అంటూ ట్వీట్‌లో ఆత్మీయంగా అభివర్ణించారు. ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచే రాహుల్‌గాంధీ, చరిష్మా ఉన్న నేత ప్రియాంకగాంధీతో పాటు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మానిక్‌రావు ఠాక్రే, అనునిత్యం వెన్నంటి ఉన్న కాంగ్రెస్ సైనికులకు అండగా ఉన్న వారందరికీ పేరుపేరున కృతజ్ఞుతలు తెలియజేశారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం తర్వాత సోమవారం ఇక్కడ గెలుపొందిన ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా అభిప్రాయసేకరణ జరిగిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో మెజారిటీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని సిఎంగా నియమించాలని మద్దతు పలికారు. ఠాక్రే, శివకుమార్ ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశంలో సిఎల్‌పి నాయకుడిగా ఎవరిని నియమిం చాలన్న విషయమై ఏకాభిప్రాయం రాలేదు. అందువల్ల ఈ సమావేశంలో ఆమోదించిన 3 తీర్మానాలను ఎఐసిసికి సమర్పించారు. ఢిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ సమావేశమై సిఎల్‌పి నాయకుడిగా రేవంత్ రెడ్డిని ఖరారు చేశారు. రాత్రి 6.50 గంటల ప్రాంతంలో సిఎల్‌పి నాయకుడిగా రేవంత్ రెడ్డి పేరును కేసి వేణుగోపాల్ ఢిల్లీలో ప్రకటించారు. అంతకు ముందు ఎఐసిసి నేతలు సిఎం పదవిని ఆశించిన మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డితో చర్చించి ప్రకటించారు.

# రైతులను వణికిస్తున్న మిచౌంగ్ తుపాను

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం**

**పంటలను కాపాడుకునే పనిలో రైతులు**

**అకాలవర్షానికి తడిసిన వరి, పత్తి పంటలు**



చుంచుపల్లి మండలం పెనగడపలో ధాన్యపు రాశులపై టార్పాలిన్లు కప్పిన దృశ్యం

**కొత్తగూడెం / చుంచుపల్లి - డిసెంబరు 5 - ప్రభాతవార్త:** 'ఆరుగాలం కష్టపడ్డారు... పంట కూడా ఆశించినస్థాయిలో వస్తోంది... ఇంకే ముంది... పంటలు కోసి విక్రయించుకుందాం... పెట్టుబడులు పోను ఎంతోకొంత లాభం వస్తుంది... అని ఆశపడ్డ రైతుల ఆశలను నిరాశలు చేస్తూ మిచౌంగ్ తుఫాన్ దాడి చేసింది..' అసలు ఊహించని విధంగా జిల్లాను మిచౌంగ్ తుఫాన్ తాకింది. నిన్నమొన్నటి వరకు ఎండగా ఉన్న సమయంలో వరి కోతలు, నూర్పిడి, యంత్రాలతో కోతలు, కల్లాల్లో ధాన్యం ఆరబోత, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు ఇలా చెకచెక పనులు జరుగుతుండగా ఒక్కసారిగా వచ్చిన మిచౌంగ్ తుఫాన్‌తో రైతులందరూ విలవిల్లాడారు. జిల్లా వ్యాప్తంగా అంతా అతలాకుతలం అయింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా ముసురు వానలు, ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో రైతులు పరుగులు తీశారు.

మిచౌంగ్ తుఫాన్ రైతన్నలను నిండా ముంచింది. ఉపరితల ఆవర్తనం మూలంగా ఏర్పడిన ఈ తుఫాన్ కారణంగా అనుకోకుండా ఏకధాటిగా కురుస్తున్న వర్షం మూలంగా చుంచుపల్లి మండలంలోని రైతులు నానా అవస్తలు పడుతున్నారు. చుంచుపల్లి మండలంలోని పెనగడప, రాంపురం, గౌతంపూర్, రుద్రంపూర్, అంబేద్కర్ నగర్, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ పట్టణం, మండలంతో పాటు అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లెందు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో వరి, పత్తి, మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. పంటకాలంలో వర్షాలు కురవక నానా ఇబ్బందులు పడిన రైతులు తీరా పంట చేతికి వచ్చే సరికి భారీ వర్షాల కారణంగా నీటిపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు పట్టాలు కప్పుకొని, రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రాగల రెండు రోజులు భారీ వర్ష సూచన ఉన్న దృష్ట్యా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ఉన్నత అధికారులు రెడ్ అలర్ట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో రైతన్నలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. నష్టపోయిన పంటకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ దృష్ట్యా వాగులు వద్దకు వెళ్లరాదని, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రాంతంలో ఉన్న ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్‌కు సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా అతి వేగంగా ఈదురు గాలులు వీస్తుండటంతో జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. దీంతో జిల్లా వాసులు చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. విపరీతంగా చలి పెరిగి జిల్లా వాసులను వణికిస్తోంది.

### జిల్లాలో సగటున 10.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

జిల్లా వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా సగటున 10.1 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో మంగళవారం కురిసిన వర్షపాతం వివరాలు మండలాల వారీగా ఇలా ఉన్నాయి... కరకగూడెంలో 1.6, పినపాకలో 6.4, చర్లలో 2.0, దుమ్ముగూడెంలో 6.4, అశ్వాపురంలో 12.2, మణుగూరులో 9.4, ఆళ్లపల్లిలో 2.4, గుండాలలో 2.0, ఇల్లెందులో 4.8, టేకులపల్లిలో 13.0, జూలూరుపాడు 8.0, చంద్రుగొండలో 12.2, అన్నపురెడ్డిపల్లి 14.2, చుంచుపల్లిలో 5.0, సుజాతనగర్‌లో 4.2, కొత్తగూడెంలో 10.0, లక్ష్మీదేవిపల్లిలో 12.0, పాల్వంచలో 14.2, బూర్గంపాడులో 11.6, భద్రాచలంలో 11.2, ములకలపల్లిలో 10.8, దమ్మపేటలో 25.2, అశ్వారావుపేటలో 34.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో మొత్తం 233.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా సగటున 10.1 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై టిఎస్‌పిఎస్‌సి దృష్టి

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం వచ్చే నెల 6, 7 తేదిల్లో తెలంగాణ స్టేట్ పబ్లికన సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై కమిషన్ కార్యదర్శి జిల్లా కలెక్టర్లకు లేఖలు రాశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పరీక్షా కేంద్రాల గుర్తింపుతోపాటు.. పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటు తదితర అంశాలను జాగ్రత్తగా చూసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సుమారు 780కి పైగా గ్రూప్-2 పోస్టులకు టీఎస్‌పీఎస్‌సీ పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. గతంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ అనంతరం జరిగిన లీకేజీ వ్యవహారాల నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషన్ కార్యదర్శి జిల్లా కలెక్టర్లను లేఖలో కోరారు. పరీక్షల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# అత్యున్నత ప్రమాణాలతోనే నాణ్యమైన రుచికర అన్నప్రసాదాలు

## టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న లక్షమందిభక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా,నాణ్యతతో అన్నప్రసాదాలు టిటిడి అందిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో ..నాణ్యతతో అన్నప్రసాదాలు తయారుచేసి అందించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టిటిడి ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో బియ్యం సరిగా ఉడకలేదని కొందరు భక్తులు ఆందోళన చేయడం మంచిదికాదన్నారు. ఇది దుష్ప్రచారం మాత్రమేనని, దాదాపు 700మంది ఉన్న హాల్‌లో కేవలం 15మంది మాత్రమే భోజనం చేస్తున్న మిగిలిన భక్తులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం అనుమానం కలిగిస్తోందన్నారు. ఇప్పటివరకు టిటిడిపై చిన్నఫిర్యాదు కూడా లేకుండా నిరంత రాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. సాధారణంగా కొండకు వచ్చిన భక్తుల్లో ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లు ఒక్కోరకంగా ఉంటుందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరూ సంయమనంతో ఉండాలని, అన్నప్రసాదంలో ఏదేని పొరబాట్లు జరిగిఉంటే సరిదిద్దుకుంటామని ఛైర్మన్ భూమన వెల్లడించారు. అంతేగానీ రుచికరంగా, శుభ్రంగా అన్నప్రసాదాలను అందించడం జరుగుతోందన్నారు.

# శ్రీవారి అనుగ్రహంతోనే జలాశయాలకు నీరు

## డ్యామ్‌ల గేట్లు ఎత్తివేసిన టిటిడి అధికారులు



**తిరుమల, డిసెంబర్ 5ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఎడతెరపి లేకుండా గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో తిరుమల,తిరుపతిలో భారీగా వరదనీరు జలాశయాలకు చేరిందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా కురిసిన వరదతో నిండుకున్న తిరుమలలోని జలాశయాలను మంగళవారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ5 శ్రీహరి,విఎస్ఒ నందకిశోర్‌తో కలసి ఛైర్మన్ సందర్శించారు. స్వామివారి అనుగ్రహంతో భారీగా కురిసిన వర్షానికి జలాశయాలు నిండుకోవడం, గోగర్బమ్‌డ్యామ్, పాపవినాశనం,ఆకాశగంగ డ్యామ్‌ల గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ డ్యామ్‌లను కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

# జీవాల స్మగ్లింగ్, వధపై కొరవడిన సర్కారీ విభాగాల నిఘా

## హైదరాబాద్‌లో యేటా వందలాది ఒంటెలను వధిస్తున్న వైనం.. హైకోర్టు ఆదేశాలు బేఖాతరు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మూగజీవాల స్మగ్లింగ్ వాటిని వధిస్తున్న ఘటనలు హైదరాబాద్‌లో పెరిగిపోతున్నాయి. ఇప్పటికే గోవులతో పాటు నెమళ్లు, జింకలు, దుప్పుల వంటి వన్య ప్రాణుల స్మగ్లింగ్‌తో పాటు వాటిని వధించి మాంసాన్ని విక్రయిస్తుండడం తరచూ వెలుగు చూస్తుండగా ఈ జాబితాలో ఎడారి నౌకగా పేరొందిన ఒంటెలు కూడా చేరిపోయాయి. జంట నగరాలలో ఒంటెల మాంసానికి గిరాకి వుండడంతో వీటిని వధిస్తున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఒంటెల వధపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసి వాటిని వధించడాన్ని నిరోధించేలా చూడాలని ఆదేశించినా సర్కారీ విభాగాల్లో చలనం కానరావడం లేదు. కొన్నేళ్లుగా హైదరాబాద్‌లోని పలుచోట్ల ఒంటెలను తిప్పుతూ వాటి మాంసం విక్రయం గురించి వ్యాపారులు ప్రచారం చేస్తున్నా దీని గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. మూగజీవాల స్మ గ్లింగ్, వాటి వధపై సర్కారీ విభాగాలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై జంతు ప్రేమికులు భగ్గుమంటున్నారు.

ప్రజల ఆహారపు అలవాట్లకు మూగజీవులు అన్యాయంగా బలవుతున్నాయి. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో మాంసాహార ప్రియుల అలవాట్లు రోజురోజుకూ మారిపోతుండడం గమనార్హం. నిన్నమొన్నటి వరకు జంట నగరాలలో మాంసాహారం అంటే చికెన్, మటన్ వరకే పరిమితమయ్యేది. పాతబస్తీ వంటి కొన్ని ప్రాంతాలలో బీఫ్ వుంటోంది. కొన్ని సందర్భాలలో దొంగచాటుగా కొందరు వ్యాపారులు జింక, దుప్పి, నెమళ్ల మాంసం తీసుకు వచ్చి తమ కస్టమర్లకు ఇచ్చేవారు. ఇప్పుడు చాలా మంది వన్య ప్రాణులతో పాటు ఒంటె మాంసంపైనా మక్కువ చూపసాగారు. కొన్నేళ్లుగా చాటుమాటుగా సాగే ఒంటె మాంసం విక్రయం ఇప్పుడు చాలాచోట్ల అందరి సమక్షంలోనే జరుగుతోంది.

ముఖ్యంగా పాతబస్తీతో పాటు గోల్కొండ ప్రాంతంలో ఈ మాంసానికి మంచి గిరాకి వుంది. ఒంటె పాలను పసిపిల్లకు తాగిస్తే జీర్ణశక్తి బాగా వుంటుందని ఓ నమ్మకం. ఇదే సమయంలో ఒంటె మాంసం తింటే ఒంట్లో వేడి మరింత పెరిగి ఎక్కువ సమ యం ఉత్సాహంగా వుంటుందని, శృంగార సామర్థ్యం పెరుగుతుందని మరికొందరి నమ్మకం. ఈ క్రమంలోనే జంట నగరాలలో ఒంటె మాంసానికి డిమాండ్ ఏర్పడిం ది. అయితే చికెన్, మటన్, బీఫ్ తరహాలో ఒంటె మాంసాన్ని బహిరంగంగా అమ్మేందుకు చట్టం అంగీకరించదు. తాము ఒంటె మాంసాన్ని అమ్ముతున్నామని ఎవరైనా బహిరంగంగా చెబితే వారిపై చర్యలు తీసుకోవాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో నగరంలోని కొందరు వ్యాపారులు ఒంటె మాంసం విక్రయం కోసం ఎప్పటికప్పుడు కొత్త పద్దతులను అనుసరించసాగారు.

ముందుగా ఒంటెలను రాజస్తాన్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వాహనాలలో తెప్పిస్తారు. ఆ తరువాత వీటిని ఒంటె మాంసం ఎక్కువగా ఇష్టపడే ప్రజలు వుండే ప్రాంతాలలో తిప్పుతారు. ఈ ప్రక్రియ వింతగా వుంటుంది. చిన్నపిల్లలను ఒంటెలపై సవారి చేయిస్తూనే మాంసం గిరాకి కోసం బే రాలు చేస్తారు. అనంతరం తమకు వచ్చే గిరాకి ప్రకారం ఎన్ని ఒంటెలను చంపాలో వ్యాపారులు నిర్ణయిస్తారు. పలానా రోజున, పలానా సమయాన మాంసం అందు తుందని వ్యాపారులు ముందుగానే చెబుతారు. దీని తరువాత వ్యాపారులు ఎంత మాంసం కావాలో బేరీజు వేసుకుని ఒకటి లేదా రెండు ఒంటెలను రహస్య ప్రాంతం లో వధిస్తారు. అనంతరం వాటి మాంసాన్ని తమతో ముందుగా సంప్రదించే వారికి అమ్ముతారు. కొన్ని సందర్భాలలో గిరాకి ఎక్కువగా వుంటే ఎక్కువ సంఖ్యలో ఒం టెలను వధిస్తారు. అయితే హైకోర్టు ఆదేశాలతో కొంతకాలం ఒంటెల వధపై హైదరాబాద్‌లో నిఘా వుండడంతో వ్యాపారులు ఒంటెల వధ కేంద్రాలను తరచూ మారుస్తున్నారు.

ఐదేళ్ల క్రితం మునుగోడులో 20 ఒంటెలను కొందరు వ్యాపారులు అక్రమంగా వధించిన వైనం సంచలనం కలిగించగా ఈ ఘటన జరిగిన మరుసటి రోజే పలువురు వ్యాపారుల వద్ద వున్న మరో ఎనిమిది ఒంటెలు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక, సరైన తిండి లభించక అనారోగ్యం పాలై మృత్యువాత పడ్డాయి. అప్పట్లో మునుగోడులో 20 ఒంటెలను వ్యాపారులు వధించి వాటి మాంసాన్ని ఒక ట్రక్కులో హైదరాబాద్‌కు తరలించే క్రమంలో పోలీసులకు దొరికిపోయారు. ఇదే సమయంలో జీవించి వున్న మరో రెండు ఒంటెలను పోలీసులు స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలించారు. ఆ తరువాత కూడా ఒంటెల వధ పలుమార్లు వెలుగు చూశాయి. తా జాగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఒంటె మాంసం విక్రయిస్తున్న ఓ ముఠా పట్టుబడింది. ఈ ముఠా వద్ద సజీవంగా వున్న నాలుగు ఒంటెలను పట్టుకోగా అంతకు ముందు ఈ ముఠా మూడు ఒంటెలను వధించినట్లు

# 'ఫైటర్' నుంచి దీపికా లుక్

బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ హీరోగా, యాక్షన్ సినిమాల స్పెషలిస్ట్ సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న సాలిడ్‌యాక్షన్ డ్రామా ఫైటర్... అందరికి తెలిసిందే.. సిద్ధార్థ్ నుంచి పఠాన్ తర్వాత వస్తున్న సినిమా కావటం, హృతిక్‌తో 'వార్' తర్వాత చేస్తున్న రెండో సినిమా కావటంతో ఈచిత్రంపై భారీ హైప్ నెలకొంది.. ఈచిత్రం నుంచి మేకర్స్ సోమవారం హృతిక్‌రోషన్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు మంగళవారం ఈచిత్రంలో



హీరోయిన్ దీపికా పడుకొనే పాత్ర, ఆమె లుక్‌ను రిలీల్ చేశారు.. దీంతో ఆమె కూడ ఇందులో ఓ సోల్జర్‌గా కన్పించనున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.. ఆమె మిన్నీ అనే పాత్రలో కన్పించనున్నట్టు మేకర్స్ రివీల్ చేశారు.. ఇక ఈ అవైటెడ్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 25న గ్రాండ్ ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో విడుదల కాబోతోంది. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'పుష్ప-2' తాజా ముచ్చట్లు



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికమందన్న హీరోయిన్‌గా నటిస్తు న్న పాన్‌ఇండియా మూవీ పుష్ప2.. భారీ అంచనాలు నెల కొల్పుతూ ఈచిత్రం షూటింగ్‌ను దర్శకుడు సుకుమార్ శరవేగంగా పూర్తిచేస్తున్నారు. రీసెంట్‌గా ఓ భారీ షెడ్యూల్‌ను మేకర్స్ స్టార్ట్‌చే శారు.. తదుపరి వారం నుంచి పుష్పలో ఓ సాంగ్‌ను మేకర్స్ ప్రారంభించ నున్నారని తెలిసింది. దీంతో ఇప్పటి వరకు సినిమా సుమారు 65 నుంచి 70శాతం మేరకు పూర్తయిందని తెలు స్తోం ది.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సుకు మార్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తోంది.

# ప్రభాస్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ లాక్

స్టార్ హీరోస్‌లో ఒకరైన పాన్‌ఇండియా స్టార్, రెబల్‌స్టార్ ప్రభాస్ కూడ ఒకరు.. ఇపుడు ఆయన నుంచి ఈ ఏడాది రెండో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దీని తర్వాత ఆయన తదుపరి ప్రాజెక్టులు తెరపైకి రాబోతున్నాయి... ఈచిత్రాన్ని సీతారామం దర్శకుడు హను రాఘవ పూడితో ఓ భారీ చిత్రం కూడ ఉంది.. ఈచిత్రంపై పలు ఆసక్తికరమైన అప్‌డేట్స్ వస్తున్నాయి... ప్రస్తుతం ఈచిత్రం ప్రీపొడక్షన్ పనులు స్టార్ట్ చేసుకోగా, వచ్చే ఏడాది వేసవి నుంచి షూట్ స్టార్ట్ కానుందనే టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ పేరు లాక్ అయినట్టు తెలిసింది.. విశాల్ చంద్ర శేఖర్‌నే ఈ భారీ ప్రాజెక్టును చేయనున్నారని అంటున్నారు.. పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.



# నాని ఆసక్తికర పోస్ట్..



నాచురల్‌స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం హాయ్ నాన్న.. దర్శకుడు శౌర్యున్ తెరకెక్కిం చారు.. ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయను న్నారు. ఈచిత్రం నుంచి రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకుఅనుహ్యస్పందన వచ్చిం ది... సినిమాపైమంచి హైప్‌ను తీసుకొచ్చాయి... తాజాగా ఈచిత్రానికి సంబంధించిన విషయాలను ఆడియెన్స్ కు వెల్లడించేందుకు నాని రెడీ అయ్యా రు.తాజాగా విక్టరీ వెంకటేష్‌తో చిట్‌చాట్ వీడియోను రిలీజ్ చేయగా , మంచి స్పందన అందుకుంది.. వెంకటేష్ షేర్ చేసిన పోస్ట్‌పై నాని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.. మనం ఒకరిని చూస్తూ ఎదిగిన వాళ్లతో కూర్చొని మాట్లాడటం డిఫరెంట్ ఫీలింగ్ అన్నారు.. హాయ్ నాన్న మూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.. ఈచిత్రంపై ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి.

# సాలిడ్ కాన్ఫిడెన్స్



టాలీవుడ్ యూత్‌స్టార్ నితిన్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరో యిన్‌గా తెరకెక్కిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్.. వక్కంతం శ్రీధర్ తెరకెక్కించారు.. ఆసక్తికరమైన ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు ట్రైలర్ కూడ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరి వీటి తర్వాత మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అయితే ఈ ఈవెంట్‌లో నితిన్‌కి ఈసినిమాపై పూర్తి కాన్ఫి డెన్స్ ఉందనేది తెలుస్తోంది.. హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ఠ మూవీస్, ఆదిత్య మూవీస్ నిర్మాణం వహిస్తున్నాయి..




లేటెస్ట్ ఫోటో షూట్: ఆమ్నా షరీఫ్

# ఆగస్టు నుంచి 'అఖండ 2' స్టార్ట్!?

క్రియేటివ్, మాస్ సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, నటసింహా నందమూరి బాలకృష్ణ కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న సంగతి విదితమే.. అప్పటి నుంచి అఖండ2 మూవీ రాబోతున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి.. అయితే ఈ సీక్వెల్ ఎపుడు ప్రారంభం కానుంది , ఎపుడు రిలీజ్ చేస్తారు వంటి విషయాలపై క్లారిటీ ఇప్పటివరకు రాలేదు.. తాజాగా బోయపాటి శ్రీను అఖండ2 స్క్రిప్టు వర్క్‌చేస్తున్నారని వచ్చే ఆగస్టులో ఈసినిమా అధికారికంగా స్టార్ట్ చేయాలని ప్లాన్‌లో ఉన్నారని తెలిసింది. ఈ కథలో సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్



ఉంటాయని, మెయిన్ కథాంశతమే చాలా కొత్తగా ఉంటుందని తెలిసింది.. బాలయ్య నుంచి మరో వినూత్న సినిమా రాబోతోందని అంటున్నారు. అంతేకాకుండా బోయపాటి మార్క్ యాక్షన్‌సీన్స్, పొలిటికల్ పంచ్‌లు ఈచిత్రంలో భారీగా ఉంటాయని తెలిసింది.. ప్రస్తుతం బాలయ్య, డైరెక్టర్ బాబీతో ఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా తర్వాత బాలయ్య, దర్శకుడు బోయ పాటి శ్రీను కలయికలో అఖండ2 సినిమా రాబోతోందని టాక్ విన్పిస్తోంది. అధికారికంగా వివరాలు తెలియాల్సి ఉంది.

# చెన్నై వరద బాధితులకు సూర్య సోదరులు ఆర్థికసాయం

తాజాగా తమిళనాట భారీ వర్షాలతో లోతట్టు నప్రాం తాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్న సంగతి తెలిసిందే. కొన్నిచోట్ల ప్రజలు వరదల్లో ఇరుక్కు పోయారు. దీంతో వారి కోసం ఇపుడు కోలీవుడ్ స్టార్ హీరోలు సూర్య, ఆయన తమ్ముడు కార్తీలు వరద బాధితుల సహా యార్థం రూ.10లక్షలు ఆర్థికసాయం అందిం చి వారి ఉదారతను మరోసారి చాటుకున్నారు.. ఇదిలా ఉండగా సూర్య తన భారీ చిత్రం కంగువ తో బిజీగా ఉన్నారు. కార్తీ రీసెం ట్‌గా జపాన్ చిత్రంలో నటించి, తెలుగు, తమిళ ప్రేక్షకులకు చేరువైన విషయం విదితమే.



# 25 మిలియన్ వ్యూస్...

యువతరం నటుడు విశ్వక్‌సేన్ హీరోగా నేహాశెట్టి హీరోయిన్‌గా కృష్ణచైతన్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా మాస్ యాక్షన్ రస్టిక్ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'.. ఈచిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంస్థలపై నాగవంశీ, సాయిసౌజన్య గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్ 'సుట్టంగా.. సుసి ..' మెలో డియస్‌గా అందరినీ ఆకట్టుకుంటూ ప్రస్తుతం యూట్యూబ్‌లో 25 మిలి యన్‌కు పైగా వ్యూస్‌తో దూసుకు పోతోందని మేకర్స్ తెలిపారు. అను రాగ్ కులకర్ణి అద్భుతంగా పాడిన ఈ పాటకు శ్రీహర్ష ఈమని అద్భుతమైన లిరిక్స్ రాశారు..వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా మార్చి 8న విడుదల చేయ టానికి మేకర్స్ ఏర్పాట్లు ముమ్మ రం చేస్తున్నారు.



# కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు: నితిన్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్..ఈసినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు.. శ్రేష్ఠ మూవీస్ ,రుచిత ఎంరట్‌టైన్‌మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్‌మెంట్ మూవీస్ బ్యానర్లపై ఎన్.సుధాకర్‌రెడ్డి, నిఖితారెడ్డి నిర్మించారు. రాజ్‌కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహ రించారు.. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా స్పెషల్ అన్నారు. ఇంతవరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదన్నారు.. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీ గారికి థాంక్స్ అన్నారు రాజశేఖర్‌గారు చేసిన మగాడు సినిమాతో మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారని, ఆసినిమా హిట్ అయ్యిందికాబట్టే మా నాన్న ఈ ఇండస్ట్రీలో



ఉన్నారని తెలిపారు.. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబటేన నేను హీరోగా ఉన్నానని అన్నారు. ఈసినిమా చూసిన నా ఫ్యాన్స్, ప్రేక్షకులు అంతా కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారని . డిసెంబర్8న గట్టిగా కొట్టబోతున్నామని అన్నారు. నిర్మాత నిఖితా రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్8న సూపర్ డూపర్ హిట్ సినిమా వస్తోందన్నారు. ఎక్ట్రా ఆర్డినరీ మ్యాన్ సూపర్‌హిట్ కాబతోందని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రీలీల,సుధాకర్‌రెడ్డి, దర్శకుడు వక్కంతం వంశీ, రాజశేఖర్, జీవిత, అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

# ప్రామిసింగ్‌గా షారూఖ్ 'డంకీ' ట్రైలర్

బాలీవుడ్ స్టార్ హీరో షారూక్‌ఖాన్ హీరోగా ఈ ఏడాదిలో నటించిన మూడవ చిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. బాలీవుడ్ టాప్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీతో ప్లాన్ చేసిన చిత్రం డంకీ... మొదటి నుంచి మంచి బజ్ ఏర్పరచుకుంది.. ఈచిత్రాన్ని మంచి ఫన్‌ప్రోమోస్ పాటలతో ప్రమోట్ చేస్తూ వచ్చిన మేకర్స్ ఇపుడు సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ అదిరిపోయేలా ప్రామిసింగ్‌గా ఉంది.. షారూఖ్ తన గ్యాంగ్‌తో కలిసి ఇండియా నుంచి లండన్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో వారు వెళ్లటానికి ఎలా ప్రిపేర్ అయ్యారు. వారికి కచ్చితమైన ఇంగ్లీషు



రాదు,, అని వారిని రిజెక్ట్ చేయటం,,అలాగే ఎన్నో ఏళ్ల క్రితం భారత్‌లోకి అడుగుపెట్టినపుడు తెల్లవారిని వాళ్లకి హిందీ వచ్చా అని మనం అడిగామా? అని అలాంటివి హిరానీ మార్క్‌ను చూపిస్తు న్నాయి.. అలాగే వారు బోర్డర్ దాటే సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు లాంటివి డీసెంట్ యాన్‌ను కూడ దర్శకుడు ప్రజెంట్ చేశారు. షారూక్‌లో మూడు డిఫరెంట్ షేడ్ లుక్స్‌లో కూడ కన్పించటం, వీటితో సినిమా మంచి ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రానికి రాజ్‌కుమార్ హిరానీ గౌరిఖాన్‌లు నిర్మాణం వహించగా, ప్రపంచ వ్యాప్తంగా మేకర్స్ డిసెంబర్ 21న సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.

# మరింత పెరిగిన క్రేజ్

బాలీవుడ్‌లో ప్రస్తుతం బాగా విన్పిస్తున్న చిత్రాల పేర్లలో 'యానిమల్' ఒకటి.. భారీ అంచనాల మధ్యవిడుదలైంది. ఈచిత్రంలో బాలీవుడ్ సూపర్‌స్టార్ రణబీర్‌కపూర్ హీరోగా, రష్మిక మంద న్న హీరోయిన్‌గా నటిం చారు. కాగా టాలీవుడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో రష్మికతోపాటు మరో యంగ్ నటి ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది. ఆమే నటి త్రిప్తి దిమ్రి.. ఈసినిమా తర్వాత ఆమెకు భారీగా క్రేజ్ పెరిగినట్టు తెలిసింది. సోషల్ మీడియా లో కూడ ఈ భామకోసం చాలా మాట్లాడుతూ ఉండగా, ఆమెకు తన సోషల్ మీడియాలో కూడ సాలిడ్ లెవల్‌లో క్రేజ్ అమాంతంగా పెరిగింది. సినిమా రిలీజ్‌కు ముందుకు వరకు 6లక్షలమేరకు ఆమెకు ఫాలోవర్‌న ఉంటే ఈసినిమా రిలీజ్ అయినతర్వాత 1.5 మిలియన్‌కు చేరుకుంది.. దీంతో ఈ భామ ఇపుడు మంచి హాట్‌టాపిక్‌గా మారింది.



# యుఎస్‌లో మరో మార్క్ క్రాస్




రెబల్‌స్టార్ ప్రభాస్, శ్రుతిహాసన్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం సలార్.. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించారు.. ఈచిత్రం నుంచి రీసెంట్‌ఆ వచ్చిన ట్రైలర్ సెన్సేష నల్ రెస్పాన్స్ అందుకుంది.. దీంతో అభిమానులు మరింత ఎగ్జయిటెడ్‌గా ఉన్నారు.. కాగా యుఎస్‌లో ప్రీమియర్‌లలో సలార్ తన హవా చాటుకుంటున్నట్టు తెలిసింది.. ఈసినిమా ఇపుడు జస్ట్ అడ్వాన్స్ సేల్స్‌లోనే నాలుగు లక్షల డాలర్లు మార్క్‌ను క్రాస్ చేసి హాఫ్ మిలియన్ దిశగా దూసుకెళ్తోంది.దీంతో సలార్‌పై ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది..

# ఈ కాలంలో బరువు పెరగకుండా ..

చలికాలంలో జలుబు, దగ్గు, కీళ్ల పట్టేయడం, శ్వాసకోశ సంబంధిత సమస్యలు చర్మం పొడిబారడం.. వంటి సమస్యలు చాలామందిలో ఎదురయ్యేవే! అయితే ఈ కాలంలో చాలామంది బరువు కూడా పెరుగుతారని చెబుతున్నాయి కొన్ని అధ్యయనాలు. ఇంతకీ ఈ కాలంలో బరువు పెరగడానికి కారణాలరేంటీ? అని తెలుసుకుం మన శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వుల్ని కరిగించచ్చు. శతాకాలంలో చల్లటి వాతావరణం కారణంగా ఉదయాన్నే లేచి



వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. తద్వారా ఫిట్‌నెస్ రొటీన్ అదుపు తప్పుతుంది. ఇదిలాగే కొనసాగితే మన శరీరంలోని చేరిన క్యాలరీలు కొవ్వుగా రూపాతంరం చెందుతాయి. ఫలితంగా బరువు పెరుగుతాం. అయితే దీన్ని అధిగమించడానిక్రిమం తప్పకుండా వ్యాయామం చేయడం ముఖ్యమటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ భాగస్వామి లేదా ఫ్రెండ్‌ని ఫిట్‌నెస్ పార్ట్‌నర్‌గా ఎంచుకొని ఒకరికొకరు ప్రోత్సహించుకుంటూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. ఇదే కాదు.. ఈ కాలంలో బరువు పెరగడానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**ఎండ తగలకపోయినా...** వాతావరణం చల్లగా ఉన్నప్పుడు వెచ్చదనం కోసంఎండలో నిల్చోవడం మనకు అలవాటే ఈ క్రమంలో ఎండలో వ్యాయామాలు చేసే వారూ లేకపోలేదు. అయితే ఈ కాలంలో కొన్ని రోజులు పొగ మంచు కారణంగా ఎండ రాకపోవచ్చు. ఇలా చలికాలంలో శరీరానికి ఎండ తగలకపోవడం వల్ల సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఎడి) సమస్య తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇది ఒక రకమైన డిప్రెషన్ లాంటిదే! దీనికి కారణం ఆహారపు కోరికలు మెతాదుకు మించి ఆహారం తీసుకోవడం.. వంటివి తలెత్తుతాయి. ఈ అలవాట్లు అంతిమంగా బరువు పెరిగేందుకు దోహదం చేస్తాయి. కాబట్టి ఉదయం ఎండ లేకపోతే మధ్యాహ్నం పూట కాసేపు వీలు కుదుర్చుకొని ఎండలో గడపడం మంచిదట. అయితే ఈ క్రమంలో సూర్యకిరణాల కారణంగా చర్మ సమస్యలు తలెత్తకుండా సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం మాత్రం మరవద్దు.

**హార్మోన్ల అసమతుల్యత వల్ల....** హార్మోన్లు సమతులంగా లేకపోయినా బరువు పెరగడం మనకు తెలిసిందే! అయితే వాతావరణంలో మార్పులు వచ్చిఆ కొద్దీ హార్మోన్త సమ తుల్యత దెబ్బతిం టుందని చెబు తున్నార నిపుణులు. ఇది బరువు తగ్గే ప్రక్రియను నెమ్మదించ డంతో పాటు ఆహారపు కోరికలు పెంచు తుంది. తద్వారా ఉకమంగా బరువు పెరుగుతాం. కాబట్టి హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారు ఈ కాలంలో రెగ్యులర్ చెకప్స్ చేయించుకోవడం అవసరం. అలాగే ఇందుకోసం మందులు వాడే వారు కూడా డాక్టర్ సలహా మేరకు సీజన్‌ను బట్టి అవసరమైతే మందుల్లో మార్పులు చేర్పులు చేసుకోవాల్సి ఉంటుది.




**అర్ధరాత్రి ఆకలేస్తోందా? ...** శీతాకాలంలో పగటి సమయం కంటే రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో డిన్నర్ త్వరగా ముగించడం, రాత్రి ఎక్కువసేపు మెలకువతోఉండడం, రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకోవడం ఇలాకారణమైదైనా అర్ధరాత్రి ఆకలేస్తుంటుంది. అలాంటప్పుడు చాలామంది బిస్కట్స్, చిప్స్, పాప్‌కార్న్, కుకీస్, చాక్లెట్ ..వంటివి లాగించేస్తుంటారు. ఈ అలవాటును లాగే కొనసాగిస్తే బరువు పెరగడం ఖాయం. కాబట్టి వీటికి బదులుగా ఏదో ఒక పండు, పండ్ల రసం, నట్స్, డ్రైఫ్రూట్స్.. ఇలా ఆలోచిస్తే ఆరోగ్యకరమైన లేట్ నైట్ స్నాక్స్‌కు కొదవే లేదు. ఇకపోతే డీహైడ్రేషన్ కూడా ఆహారపు కోరికల్ని పెంచుతుందట కాబట్టి రోజుకు బరువును బట్టి రెండు-మూడు లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి! అయితే చల్లగా తాగడానికి ఇబ్బంది పడితే గోరువెచ్చగా తీసుకోవడం మంచిది. ఇక వీటితో పాటు మన తీసుకునే ఆహారం కూడా బరువు తగ్గించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో జామ-యాపిల్ వంటి సీజనల్ పండ్లు,క్యారట్-బీట్‌రూట్ వంటి దుంపలు, గుడ్లు-నట్స్- గింజలు వంటి ప్రొటీన్లు అధికంగా లభించే పదార్థాలు.. ఇలాంటి ఆరోగ్యానికే కాదు. చలికాలంలో బరువును అదుపులో ఉంచడానికీ దోహదం చేఆస్తయంటున్నారు నిపుణులు. ❑

---

వ్యాపారం ప్రారంభంలో ఒడుదొడుకులు మామూలే? కానీ విజయవంతంగా సాగుతూ ఒక్కసారిగా కుప్పకూలితే? అలాంటి పరిస్థితినే చవిచూశారామె. అయినా నేర్చుకుంటూ కొత్తదారిలో ప్రయాణించడమే కాదు.. మరెంతోమందిని వ్యాపారంలో నిలదొక్కుకునేలా చేస్తున్నారు పాలకుర్తి భ్రమరాంబ.

# చిరు వ్యాపారుల కోసం యంత్రాలు



మీ అమ్మాయి నా జీవితానికే కాదు వ్యాపారానికీ భాగస్వామి కావాలి పెళ్లికి ముందు మావారు నాన్నతో అన్న మాటిది. దీనికితోడు నాన్న కూడా వ్యాపారే. కాబట్టి, విన్నప్పుడు నాకు భయమేమీ అనిపించలేదు. కాకపోతే అప్పటికి నా వయసు 17 ఏళ్లు. మాది విజయవాడ మావారు రాధాకృష్ణ అప్పటికే 'కూలెక్స్' పేరుతో కూలింగ్ పరికరాలు, ఎయిర్ కండిషన్లను తయారు చేసేవారు. 1978లో వివాహమయ్యాక మేనేజ్‌మెంట్ వ్యవహారాలన్నీ నేనే చూసుకునేదాన్ని. దీనిపై పూర్తి పట్టుకోసమని డిగ్రీలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఎంబిఎ కూడా చేశా. రెండు దశాబ్దాలపాటు విజయవంతంగా సాగిన మా వ్యాపారానికి 1995లో బహుళ జాతి సంస్థల రూపంలో అడ్డుకట్ట పడింది. నాణ్యత బాగున్నా వాళ్ల ప్రచారం. మార్కెటింగ్ ముందు నిలవలేకపోయాం. ఇకప్పుడు తర్వాతే అన్న ప్రశ్న ఎదురైంది. రెండేళ్లు అలా గడిచిపోయాయి.

**300 రకాలు..** మావారు రెఫ్రిజిరేషన్ ఇంజినీర్, ఫుడ్ టెక్నాలజిస్ట్ కూడా. రెండూ కలిపి ఏదైనా చేద్దామనుకున్నప్పుడు ఐస్‌క్రీమ్ మెషిన్ ఆలోచన వచ్చింది. ఆయన సాంకేతికతపై దృష్టిపెడితే ఎప్పట్లాగే మేనేజ్‌మెంట్ బాధ్యతలు నేను తీసుకున్నా. ఒకేసారి వివిధ ఫ్లేవర్లలో వచ్చే సాఫ్టీలను చేసేలా రూపొందించాం. మెషిన్ తయారైతే సరిపోదు. రుచీ బాగుండాలి. అప్పుడే కదా లాభం. ఎన్నో ప్రయోగాలు చేశాక మార్కెట్‌లోకి పంపా. ఇప్పుడంటే కాలంతో పనిలేకుండా ఐస్‌క్రీమ్‌లు అమ్ముడవుతాయి. అప్పుడలా కాదు. ఎండలున్నప్పుడే ఆదరణ. అంటే కనీసం ఆరునెలలు ఐస్‌క్రీమ్ షాప్ పెట్టుకున్నవాడు ఖాళీగా ఉండాల్సిందే కదా! ఈ ఆలోచన వచ్చాక పాప్‌కార్న్ మెషిన్ మొదలు పెట్టా. ఓసారి మలేషియా వెళితే.. కొబ్బరినీళ్లు చల్లగా ఉండటానికి బొండాం చెక్కుతీసి ఫ్రిజర్‌లో ఉంచి, కోరినవారికి చల్లగా ఇవ్వడం గమనించా. మరి మనదగ్గర? అలాంటి ఫ్రీజర్లకు ఆస్కారం లేదు. పైగా ఎంచుకొన్న బొండాన్ని కొట్టించుకొని తాగితేనే సంతృప్తి. అలాంటివాళ్లకే చల్లగా కొబ్బరినీళ్లు అందించొచ్చా అని ఆలోచించా. ఐస్ కలపకుండా తాజా చల్లని చెరకు రసం, వేఫర్లు, చాక్లెట్ ఫౌంటెయిన్, ఎగ్‌రోల్ మెషిన్.. ఇలా ఒక్కోటీ రూపొందిస్తూ మొత్తం 300 రకాల మెషిన్లు తీసుకొచ్చా. రూ.10వేల నుంచి రూ.15 లక్షల వరకు ఉన్నాయి. 2018 నుంచి పిల్లల కోసం గేమింగ్ యంత్రాలూ చేస్తున్నాం. 60 దేశాలకు ఎగుమతి చేస్తున్నా కూడా.



**అందుకే సాయం...** మావన్నీ చిన్నవ్యాపారులకు సాయపడేవే ! తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా మా యంత్రాలు కనిపిస్తుంటాయి. ఒకసారి నష్టపోవడం వల్లేమో.. వాల్లకి సాయపడాలి అనుకున్నా. వాళ్ల బడ్జెట్‌కు తగ్గట్టూ మెషిన్లు చేసివ్వడమే కాదు. ఎలా ఉపయోగించాలి, ఏ పదార్థాలను వాడాలి. ఏ ప్రాంతంలో ప్రారంభిస్తే లాభమో సర్వే చేసి చెబుతా. పెద్దమొత్తంలో చేయాలనుకునేవాళ్ల మానపవర్‌కి శిక్షణిప్పిస్తా. మార్కెటింగ్, బ్యాంకులోను, ప్రభుత్వ పథకాల విషయంలోనూ సాయం చేస్తా. మొదట్లో నేనూ, మావారే. ప్రస్తుతం 50మంది పనిచేస్తున్నారు. మార్కెటింగ్ విభాగమంతా అమ్మాయిలే. మాకు ముగ్గురు పిల్లలు, బాబు, కోడలు కూడా వ్యాపారంలోకి వచ్చారు. చిల్లింగ్ షుగర్‌కేన్ మెషిన్ రూపొందించినప్పుడు ఇదెవరు కొంటారన్నారు. ఐమ్యాక్స్ వచ్చిన కొత్తల్లో.. వాళ్లక్కడ ప్రవేశపెట్టారు. తర్వాత దుబాయ్‌కీ పంపా. ఇన్నేళ్లలో ఎన్నో అనుమానాలు, అవరోధాలు. అయినా నిలదొక్కున్నామంటే నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండటంవల్లే.కొన్ని కోర్సులూ చేశా. నాకు 61 ఏళ్లు. ఇప్పటికీ ఈ సూత్రాన్నే నమ్ముతా. మా దగ్గరికొచ్చే వాళ్లకీ ఈ తీరును అలవరచుకోమంటా. రాష్ట్రప్రభుత్వం నుంచి బెస్ట్ విమెన్. అంత్రప్రెన్యూర్ సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నా. మావల్ల ఎంతోమంది వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారన్నది ఎక్కువ ఆనందాన్నిస్తుంది. ❑

---

## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించు కున్నా.. కప్ బోర్డులు కొద్ది



కాలానికే కళ తప్పినట్లుగా తయారవు తాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రంతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిపి పోతాయి. ❑

---

# ప్లాటినం బాడీ మసాజర్..

అందం, ఆరోగ్యం రెండింటినీ అందించే డివైస్‌లకు ఈ రోజుల్లో గిరాకీ ఎక్కువ. చిత్రంలోని ఈ మసాజర్ బ్యూటీ ప్రొడక్ట్‌తో పాటు హెల్త్ టూల్ కూడా. ఈ డ్యూయల్ రోలర్ ప్లాటినం బాడీ మసాజర్.. రెండు రోలర్‌లను కలిగి ఉంటుంది. ఈ రోలర్స్‌ను పక్కపక్కనే ఉంచుకుని వినియోగించుకోవచ్చు. లేదా 'వి' షేప్‌లా మార్చుకుని కూడా ఉపయాఎగించుకోవచ్చు. దాంతో ముఖం, మెడ, నడుము, తొడలు, కాళ్లు, చేతులు ఇలా అన్ని భాగాల్లో మసాజ్ చేసుకోవచ్చు. సాధారణంగా చాలామంది మహిళలు తమ చర్మ సంరక్షణను చాలా సీరియస్‌గా తీసుకుంటారు. అలాంటి వారు రోజుకి కొన్ని నిమిషాల పాటు బాడీ మొత్తాన్ని ఈ మసాజర్‌తో మసాజ్ చేసుకుంటే చాలా మంచి ఫలితం ఉంటుంది. కండరాల్లో ఉత్తేజం కలిగిచడానికి, ముడతలు, నొప్పులు పోగొట్టడానికి ఈ పరికరం బాగా ఉపయోగపడుతుంది. చర్మం కూడా కాంతిమంతమవుతుంది. దీనికి చార్జింగ్‌తో పని లేదు. ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లొచ్చు. ఈసెట్‌ని జాగ్రత్త చేయడానికి ప్రత్యేకమైన పర్స్‌తో



పాటు రోలర్‌ని శుభ్రం చేయడానికి మెత్తటి క్లాత్ కూడా లభిస్తుంది. అల్యూమినియం, స్టెయిన్‌లెస్ స్టీల్, ప్లాటినం పౌడర్, జర్మేనియం పౌడర్ వంటి మెటీరియల్స్‌తో రూపొందిన ఈ టూల్ నాణ్యమైనది. మన్నికైనది. దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం తేజోవంతమవుతుంది. బాడీ ఎనర్జిటిక్‌గా మారుతుంది. ❑

---

# వారానికి మూడు సార్లు..

గ్రీన్ టీ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికి తెలిసిందే. కాగా వారానికి మూడు సార్లు గ్రీన్ టీ తాగితే మనిషి జీవితకాలం పెరగడంతో పాటు గుండెపోటు, స్ట్రోక్ ముప్పులను నివరించవచ్చని ఎన్నో అధ్యయాలు స్పష్టం చేశాయి. కాగా గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్స్‌తో హృదయం పదిలంగా ఉండటంతోపాటు ఎక్కువకాలం ఆరోగ్య కరంగా జీవించేందుకు దోహదపడుతుందని పరిశోధకులు తేల్చారు. కానీ గ్రీన్ టీ ఏ సమయంలో తీసుకోవాలో కూడా చాలా ముఖ్యమని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. కొన్ని సమయాలలో గ్రీన్ టీని తీసుకోవద్దని నిపుణులు పేర్కొంటున్నారు.

**రాత్రి పడుకునే ముందు :** మీరు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారా, అయితే గ్రీన్‌టీ తీసుకునే సమయంలో జాగ్రత్త వహించాలి. రాత్రి పడుకునే ముందు గ్రీన్ టీని సేవిస్తే నిద్రలేమి సమస్యలు ఎదురు కావచ్చు. గ్రీన్ టీలోకెయిన్ ఉండడంవల్ల నిద్ర ప్రేరిపిత మెలటోనిన్ విడుదలను అడ్డుకుంటుంది.



**ఉదయాన్నె గ్రీన్ టీ విషయంలో జాగ్రత్త :** ఉదయాన్నే లేచిన వెంటనే ఖాళీ కడుపుతో గ్రీన్ టీని సేవించడం అనారోగ్యమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, పాలీఫినాల్స్ గ్యాస్ట్రిక్ యాసిడ్‌లను ప్రేరేపించి, జీర్ణక్రియ సమస్యలు ఎదురయ్యే అవకాశముంది. అందుకే ఉదయాన టిఫిన్ చేశాక గ్రీన్‌టీని సేవించడం ఆరోగ్యకరం

**గ్రీన్‌టీతో మందులు వేసుకుంటే అంతే :** ఏదయినా వ్యాధితో బాధపడు తున్నట్లయితే కొందరు ఓ కప్పు గ్రీన్‌టీతో మందులు వేసుకుంటారు. కానీ అలా మందులు వేసుకోవడం ఆరోగ్యానికి హానికరం, మందులలో ఉండే కెమికల్స్ గ్రీన్ టీతో కలిసిన క్రమలో అసిడిటీ సమస్యలు తలెత్తె అవకాశముంది.

**భోజన సమయంలో జాగ్రత్త :** సాధారణంగా గ్రీన్ టీ సేవిస్తే జీర్ణకక్రియ సమస్యలకు ఎంతో ఉపయోగం. కానీ మధ్యాహ్న భోజం తరువాత గ్రీన్‌టీ సేవిస్తే భోజం నుంచి లభించే పోషక విలువలు తగ్గి, పోషకాహార లోప సమస్యలు తలెత్తె అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ❑

---

# చెక్క గరిటెలు శుభ్రం చేద్దామిలా..

చూడ్డానికి బాగుంటాయని, ఆరోగ్యానికి మంచివని, నాన్‌స్టిక్ పాత్రలకు గీతలు పడవని చెక్క గరిటెలుకొంటాం. కానీ సరిగా శుభ్రం చేయడంలో మాత్రం చాలామంది



పొరపాట్లు చేస్తుంటాం.

- చెక్కవాటిని ఎక్కువ సేపు నీటిలో నాననివ్వకూడదు. పగుళ్లువచ్చే అవకాశం ఉంది. గాఢత ఎక్కువ ఉండే సబ్బులు, రసాయనాలతో వీటిని శుభ్రం చేయకూడదు.
- గోరువెచ్చని నీళ్లలో ఉంచడం వల్ల చెక్క గరిటెలపై ఉండే ఆహారపదార్థాలు సులభంగా తొలగిపోవడమే కాకుండా వాటికి అంటిన వాసనలు, మరకలు కూడా తొలగిపోతాయి.
- చెంచా బేకింగ్‌సోడాను కలిపిన నీటిలో చెక్కగిన్నెలు, చెంచాలను ఉంచాలి. ఆ తర్వాత శుభ్రం చేసి ఎండలో బాగా ఆరనిస్తే పాత వాసనలు వెంటాడవు.
- . కొన్నిసార్లు మొండివాసనలు ఎంతకీ వదలవు. అలాంటప్పుడు వెనిగర్ కలిపిన నీటితో కడిగి ఆరనివ్వాలి. ఇలా చేయడం వల్ల బూజుపట్టడం, పాడవ్వడం వంటివి జరగవు.
- . చెక్క గరిటెల్లో సహజంగా యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఉంటాయి. అయినప్పటికీ ప్రతి నాలుగు నెలలకోసారి లోతైన శుభ్రత అవసరం. ఇందుకు హైడ్రోజన్ పెరాక్సైడ్ వేసిన నీటితో శుభ్రపరిస్తే సరి.
- చెక్కపాత్రలు, గరిటెలు పగుళ్లు రాకుండా ఉండటానికి వాటికి అప్పుడప్పుడు కండిషనింగ్ చేయాలి. దీనికి కడిగి ఎండబెట్టి, తర్వాత కొద్దిగా వంటనూనెలో మెత్తని వస్త్రాన్ని ముంచి తుడవాలి. పదినిమిషాలాగి అదనపు నూనెను టిష్యూ పేపరుతో తుడవాలి. ఇంకా చెక్కపాత్రలని ప్రతీ ఐదుసంవత్సరాలకి ఒకసారి మార్చాలి. ❑

---

## ఆధ్యాత్మికం

# వింతరూపుడు విఘ్నేశ్వరుడు



మానవ లోకంలో, మనుషులకుసాధారణంగా ఎదురయ్యే ఆటంకాలను అడ్డుకుంటూ, నిర్విఘ్నంగా జీవితం సాగాలంటే, గణాధిపతి అయిన గణపతే శరణ్యం ఏ పుణ్యకార్యాలు జరిగినా పూజలు ఉన్నా మొదటగా, అర్చించబడే దేవుడు వినాయకుడు. ఏటేటా వినాయక చతుర్థి జరగని చోటు ఉండదు. ఉత్సవాలతో, ఊరేగింపులతో, తొమ్మిదిరోజులు గణపతి నవరాత్రులను నిర్వహణలతో, ఆటపాటలతో మారుమ్రోగుతూ, కళాకారుల సందళ్ళతో వినాయక చవితి పందిళ్ళు కలకలాడుతూ, భక్తులందరికీ కనువిందు చేస్తాయి. వ్రతాలు, వివాహాలు మొదలుగా ప్రతి ఇంటిపండుగల్లో, ప్రాతి నిథ్యం వహిస్తూ వారి వారికోరికలను తీర్చే ఆది దైవం వినాయకుడు ఆయనే లంబోదరుడు. తల్లియైన పార్వతి చేసిన పసుపు ముద్దతో రూపుదిద్దుకున్న బాలుడు, తండ్రిని అడ్డుకున్న ఆగ్రహానికి గురై తదుపరి ఏనుగు తలతో గుజ్జు రూపంతో, ఎలుక వాహనంగా, అవతరించి అందరినీ ఆందుకునే గజముఖుడిగా, నవగ్రహాధిపతిగా నిలిచి, నీరాజనాలు అందుకునే, ప్రథముడే గణేశుడు. పార్వతీ పరమేశ్వరులు కుమారులైన కుమారస్వామిని, వినాయకుడిని, త్రిలోక ప్రదక్షిణచేసే పరీక్షలో, తెలివిగా సోదరుడితో ఎదురైన పోటీలో, తల్లిదండ్రుల చుట్టూ మూడు సార్లు తిరిగి గెలిచి సకల గణాధిపతిగా, ఆధిక్యం పొందిన విజయుడు వినాయకుడు. ప్రపంచంలో మాతాపితరులను సేవిస్తే దొరికే ఫలితాలు, ఎలా ఉంటాయో, వినాయకుడి ఈ చరిత్ర వింటే అర్థం అవుతుంది. తనను చూసి వికటంగా హేళనగా నవ్విన చంద్రుడికి, కోపంతో శపించిన తల్లి కారణంగా చవితినాడు చంద్రుడిని చూసిన వారు నీలాపనిందలకు గురికాగలరని, గణపతి పూజచేసి ఆయనను చూస్తే ఆ ఆపద ఉండదని వినాయక వ్రతకథలో విశదంగా వివరంగా అందరికీ తెలుస్తుంది. పాలలో చంద్రుడిని చూసిన దోషానికి శ్రీకృష్ణుడు, శమంతకమణిని ఆపహరించిన వాడిగా, నీలాపనిందపాలనడం, తదుపరి మణిని తెచ్చినిందను బాపుకున్న వైనంవిని, కృష్ణుడికి సాధ్యమయిన విషయం సామాన్యులకు ఎలా అని వేడుకొనగా పార్వతీదేవి వినాయక చవితిపూజానంతరం, ఆయన కథ చదివి అక్షింతలు వేసుకుని చంద్రుడిని చూస్తే నీలాపనిందలు తొలగిపోతాయని అభయంతో అనుగ్రహిస్తుంది. వినాయకుడి గుడిలేని, ఆయన విగ్రహంలేని దేవాలమయాలు ఉండవు. వినాయక పండుగరోజు పత్రి, కుడుములు, భక్తితో, ఆయనకు సమర్పించి ఆశీర్వాదాలు, పొంది, తరించని వారుండరు. సంకష్ట హరచతుర్థితో, సంకటాలన్నీ గట్టెక్కుతాయి. అష్టగణపతులనుదర్శిస్తే, అరిష్టాలు, కష్టాలు తొలగిపోతాయి. శ్రీహరి గృహంతలతో హయగ్రీవుడిగా, నరసింహుడుగా, సింహంతలతో, ఉన్నట్లుగా ఏనుగుతలతో గణపతి, విచిత్ర, వింత రూపుడిగా భక్తులపాలిటి పెన్నిధిగా పూజలందుకుంటున్నాడు.

- యం.వి.రమణకుమారి

---

# పనీర్ కుర్‌కురే

**కావల్సినవి :** నిలువుగా కోసిన పనీర్ ముక్కలు - రెండు కప్పులు, పసుపు- టీ స్పూను, కారం - టీస్పూను, ఉప్పు-రుచికి సరిపడా, కస్తూరీ మేథీ- టేబుల్ స్పూన్, వాము- అరటీస్పూను, చాట్ మసాలా-టీస్పూను, గరం మసాలా - టీస్పూను, కొత్తమీర తరుగు-రెండు టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్టు- టేబుల్ స్పూను, కార్న్‌ఫ్లేక్స్-రెండు కప్పులు, శనగపిండి-రెండు కప్పులు, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా.



**తయారీ విధానమిలా : ...**

- పనీర్ ముక్కలపైన చిటికెడు సాల్ట్, కారం, టేబుల్ స్పూను కొత్తిమీర తరుగు, చాట్ మసాలా వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.
- పెద్ద గిన్నె తీసుకుని శనగపిండి, వాము, అల్లం వెల్లుల్లి పేస్టు, కసూరీ మేథీ, గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి.
- ఇప్పుడు నీళ్లు పోసి బజ్జీపిండిలా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేటులో కార్న్ ఫ్లేక్స్‌ను నలిపి పెట్టుకోవాలి.
- ఇప్పుడు ఒక్కో పనీర్ ముక్కను తీసుకుని ముందుగా శనగపిండి మిశ్రమంలో ముంచాలి. తరువాత కార్న్‌ఫ్లేక్స్‌ను అద్ది సలసలా కాగుతోన్న నూనెలో వేసి డీప్‌ఫ్రై చేయాలి. పనీర్ ముక్క క్రిస్పీగా మారితే పన్నీర్ కుర్‌కురే రెడీ. ❑

ఆట



# కొరియాను ఓడించిన భారత్ జూనియర్ హాకీ టీమ్

**కౌలాలంపూర్:** జూనియర్ హాకీ ప్రపంచకప్‌లోభారత్‌శుభారంభంచేసింది. మంగళవారం జరిగిన తొలిపూల్ మానయచ్‌లో కొరియాను 4-2తో ఓడించింది. భారత ఆటగాడు అరైజీత్‌సింగ్ హుందాల్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగాడు. 11,16,41నిమిషాల్లోమూడు గోల్స్‌చేసాడు.అమన్‌దీప్ 30వ నిమిషంలో గోల్‌సాధించాడు. కొరియా తరపున దోహ్యాన్‌లిమ్ 38వ నిమిషంలోను,మిన్‌క్వాన్‌కిమ్ 45వ నిమిషంలోను గోల్స్‌చేసారు. మొదటి క్వార్టర్‌లో అరైజీత్‌పెనాల్టీ కార్నర్‌తో గోల్‌చేసి మంచి ఆరంభం ఇచ్చాడు. రెండో క్వార్టర్‌లో అరైజీత్,అమన్‌దీప్ ఫీల్డ్ గోల్స్‌చేయడంతో మ్యాయచ్ అర్థభాగం ముగిసేసరికి భారత్ 3-0 ఆధిక్యంలో నిలిచింది. అనంతరం కొరియా ఆటగాళ్లు పుంజుకుని వెంటవెంటనే రెండు గోల్స్‌చేసారు. దీనికి కౌంటర్‌గా అరైజీత్ మరో ఫీల్డ్‌గోల్‌చేసి హ్యాట్రిక్‌సాధించాడు. ఈటోర్నీలో భారత్ 2001, 2016లో విజేతగా నిలిచింది. రెండేళ్లక్రితం భువనేశ్వర్‌లోజరిగినపోటీల్లో నాలుగోప్లేస్‌తో సరిపెట్టుకుంది. ఈసారి మాత్రం మెరుగైన ప్రదర్శనతో విజేత కావాలన్నలక్ష్యంతో ఉంది. కొరియాతోపాటు, కెనడా, స్పెయిన్‌తోకలిసి భారత్ పూల్‌సిలో ఆడుతుంది. పూల్‌ఎలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, ఆస్ట్రేలియా, చిలీ, మలేసియా, పూల్‌బిలో ఈజిప్టు, ఫ్రాన్స్, జర్మనీ, దక్షిణాఫ్రికా,పూల్ డిలో బెల్జియం, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌లు ఉన్నాయి. ప్రతిపూల్‌లో తొలిరెండుస్థానాల్లో నిలిచినజట్లు క్వార్టర్స్ చేరతాయి.

# బ్యాడ్మింటన్‌తోనే నా జీవితం

## రిలేషన్‌షిప్‌పై పివిసింధు



**ముంబయి:** భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివిసింధు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై సూటిగా స్పందించింది. నేను ప్రస్తుతం సింగిల్.నాకు బ్యాడ్మింటన్ తప్ప మరో ఆలోచనలేదు. నా లక్ష్యంన ఒలింపిక్స్ దానికోసమే కష్టపడుతున్నా అని సిందు చెప్పింది.
బ్యాడ్మింటన్ కాకుండా మరో భాగస్వామి ఉండాలని మీరు భావిస్తున్నారా అని అడిగితే దానిగురించి నేనెప్పుడూ అంతగా ఆలోచించలేదని, అదంతా విధి అని భావిస్తా ఎలా రాసిపెట్టి ఉంటే అలాజరుగుతుందని సింధు జవాబిచ్చింది. ఎవరితోనైనా డేటింగ్‌చేసారి అన్న ప్రశ్నకు లేదు అని బదులిచ్చింది. ఇప్పటికే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన సింధు వచ్చే ఏడాదిజరగబోయే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవోతంద.ఇ మూడో ఒలింపిక్ పతకంపై గురిపెట్టిన ఈ సింధు ప్రస్తుతం బానయడినమంటన్ లెజెండ్ ప్రకాష్ పదుకొణె ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటోంది. ఇటీవల ఈ విషయాన్ని సింధు ఎక్స్‌లో పోస్టుచేస్తూప్రకాష్ పదుకొణెను తన మెంటార్‌గా పేర్కొంటూ పోస్టుపెట్టింది. మోకాలి గాయం కారణంగా ఇటీవలి ఫ్రెంచ్ ప్రీక్వార్టర్ ఫైనల్‌నుంచి మధ్యలోనే వైదొలిగిన సింధూ ఆ తర్వాత సయ్యద్ మోడీ టోర్నీకి దూరం అయింది. ఇపుడు ఆమె గాయంఉంచి కోలుకుంటోంది.

# మల్టీసిటీ ఫార్మాట్‌లో మహిళా ప్రీమియర్‌లీగ్

## ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన



**బెంగళూరు:** ఐపిఎల్ తరహాలోనే మహిళాప్రీమియర్‌లీగ్‌ను కూడా విభిన్న నగరాల్లోనిర్వహించాలని ఆర్సీబీ మహిళా జట్టు కెప్టెన్ స్మృతి మంధాన వెల్ల డించింది. అప్పుడే మహిళా లీగ్‌కూడా ప్రేక్షకుల ఆదరణచూరగొంటుందన్నారు. విభిన్న నగరాల్లో మా లీగ్ జరగాలనేది నాకోరిక అప్పుడు డబ్ల్యుపిఎల్ మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది. నిర్వాహకులు ఆదిశగా ఆలో చిస్తారని భావిస్తున్నానని అన్నది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆర్సీబీ నినాదాలమధ్య ఆడటం అంటే ఎంతో ఇష్టప డతానని స్మృతి వెల్లడించింది. భారత్‌లో మహిళలు క్రీడల్లో సతానత చాటుతున్నారని క్రికెట్‌లో ఇప్పటికే కామన్వెల్త్‌గేమ్స్, ఆసియా గేమ్స్‌లో పతకాలుసాధించామని తెలిపింది. పదేళ్లనుంచి పురుషులక్రికెట్‌తోపోలిస్తే మహిళాక్రికెట్ వృద్ధిలోకి వచినచందన్నారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ వరల్డ్‌గేమ్స్, ఆసియా క్రీడల్లో మహిళలు ఎక్కువ పతకాలు సాధించారని, చిన్న గ్రామాలు, పట్టణాలనుంచి వచ్చిన ఎంతోమంది క్రీడలను ఇష్టపడుతున్నారని అన్నది. అందుకే మహిళా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తే మరింత మంచి ప్రదర్శన చూపిసానతరని స్మృతి మందాన అన్నది. డిజిటల్ హకునకలు, టికెట్ల విక్రయాలతో రాబడికూడా భారీగానే వస్తుందని తెలిపింది. ఈనెల తొమ్మిదవ తేదీ ముంబయిలో మహిళాప్రీమియర్ లీగ్‌కు సంబంధించి వేలం జరగనున్న సంగతి తెలిసిందే.



# బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తాం

## లండన్ కోచ్ బ్రెండెన్ మెక్‌కల్లం

**లండన్:** భారత్‌కు వచ్చే ఏడాదిజనవరిలో రానున్న ఇంగ్లండ్ జట్లు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ తలపడనుంది. 2023-25 సైకిల్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉండాలని ఇరుజట్లకు ఈసిరీస్ కీలకమైనది. ఈనేపథ్యంలో ఇందుకోసం ఇప్పటికే ఆయా జట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఎంపికపై ఇప్పటినుంచే దృష్టిసారించాయి. గత రెండేళ్లుగా ఇంగ్లండ్ టీమ్ టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్‌క్రికెట్‌తో దూసుకుపోతోం ది. ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌మాట్లా డుతూ ఇంగ్లండ్ జట్టు భారత్‌లో కూడా బజ్‌బాల్ క్రికెట్‌తోనే గెలుసానతమని ప్రకటించాడు. బజ్ బాల్‌తోకొన్ని మ్యాచ్‌ల్లో ఓటమిపాలయినా ఇంగ్లం డ్ మాత్రం తన పంథా మార్చలేదు. ఆరీనసబీ ఇన్నొవేషన్ ల్యాబ్‌లీడర్స్ మీట్ ఇండియాలో పాల్గొన్న బ్రెండెన్ మెక్‌కల్లమ్ బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తామని ధీమా ప్రకటించాడు. గతంలోనే ఎన్నోసార్లు రుజువయిం దన్నాడు. బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని, ఇంగ్లండ్ జట్టుపై మాకు నమ్మకం ఉందన్నాడు. తొలిటెస్టు జనవరి 25-29హైదరాబాద్‌లోజరుగుతుంది. రెండోటెస్టు విశాఖలో ఫిబ్రవరి 2-6మధ్య మూడో టెస్టుఫిబ్రవరి 15-19 తేదీల్లో రాజ్‌కోట్‌లోను, నాలుగోటెస్టు ఫిబ్రవరి 23-27మధ్య రాంచీ లోను, ఐదోటెస్టు మార్చి 7-11 తేదీలలో ధర్మశాలలోను జరుగుతాయి.

# వార్నర్‌పై జాన్సన్ విమర్శలు మిస్‌ఫైర్!



**కాన్‌బెర్రా:** పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌కు డేవిడ్ వార్నర్ ఎంపికను తప్పుపడుతూ ఆసీస్ మాజీ పేసర్ మిచెల్ జాన్సన్‌చేసిన వ్యాఖ్యలు మిస్‌ఫైర్ అయ్యాయి. సొంతగడ్డపై ఆసీస్‌జట్టు పాకిస్థాన్‌తో టెస్టుమ్యాచ్ సిరీస్ ఆడనుంది. ఈనెల 14నుంచి మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం అవుతుంది. ఈసిరీస్‌లో టెస్టు ఫారానమట్‌కు వీడ్కోలు పలకనున్నట్లు వార్నర్‌ప్రకటించాడు. దీనితో ఆతడిని కూడా ఈసిరీస్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపికచేసింది. ఘనంగా వీడ్కోలుపలకాలని చూస్తోంది. దీనిపై జాన్సన్ స్పందిస్తూ అసలు వార్నర్‌ను ఎందుకు ఎంపికచేసారు. ఫామ్‌లో లేక టస్టుల్లో ఆడటానికి ఇబ్బందిపడుతున్న ఒక వ్యక్తికి ఎందుకు తన చివరి టెస్ట్ ఆడే ఛాన్స్ ఇచ్చారు అని ప్రశ్నించాడు. బాల్‌టాంపరింగ్‌లోప్రధానపాత్రపోషించిన వార్నర్‌కు ఘన వీడ్కోలు అవసరమనా అని అన్నాడు. దీనిపై మాజీ ప్లేయర్లు జాన్సన్ తీరు తప్పుపడుతున్నారు. వార్నర్‌కు మద్దతుగా నిలిచారు. డేవిడ్ వార్నర్, స్టీవ్‌స్మిత్‌లు ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఎన్నో సేవలందించారని, వారు దేశానికి ఎలాంటి సేవలుచేసారు గుర్తించాలేకానీ విమర్శించడం పద్ధతికాదని ఉస్మాన్ ఖవాజా అన్నాడు. ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిసీ అసలు జాన్సన్ బాగానే ఉన్నాడా అని ప్రశ్నించాడు. మాజీ కెప్టెన్ క్లార్క్ కూడా వార్నర్‌కు మద్దతుగానిలిచాడు. వ్యక్తిగత దాడికి దిగడం మంచిది కాదన్నాడు.

# ఆఫ్రికా రికార్డును కొనసాగిస్తాం: షుక్రీ కాన్రాడ్



**జోహాన్స్‌బర్గ్:** నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలో పర్యటనకు వెళుతున్న భారత్‌తో ఒక కొత్త సీజన్‌ప్రారంభించబోతున్నామని దక్షిణాఫ్రికా కోచ్ షుక్రీ కాన్రాడ్ అన్నాడు. టెస్టుల్లో భారత్‌పై ఆధిపత్యం కొనసాగించేందుకు ప్రయత్నిసానతమన్నాడు. బవుమా కెప్టెన్సీలోని సఫారీజట్టు రోహిత్ సేనతో టెస్టుల్లో తలపడుతుంది. స్వదేశంలో కాబటి మాపై ఒత్తిడి ఉన్నా పరిస్థితులు సానుకూలంగా ఉంటాయనిభావిస్తున్నట్లు తెలిపాడు. మంచి ఆరంభం దక్కితే దానిని కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుతో తలపడేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నామని, టెస్టుల్లో భారత్‌పై మాకు మంచి రికార్డు ఉంది. ఇపుడు బరిలోకి దిగుతున్న జట్టుపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నాడు. దక్షిణాఫ్రికాకే గర్వకారణమైన రికార్డు కొనసాగిస్తామని కాన్రాడ్ అన్నాడు. రెండు జట్లు 42 టెస్టుల్లో తలపడ్డాయని, టీమిండియా 15 మానయచ్‌లు, దక్షిణాఫ్రికా 17 మానయచ్‌ల్లో గెలిచాయి. ఇక సఫారీజట్టు స్వదేశంలోనే 12 టెస్టుల్లో భారత్‌పై విజయం సాధించింది.

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ఎస్అండ్‌పి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్ 2030నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్' అంచనా వేసింది. 2023-24లో దేశ జిడిపి వృద్ధి 6.4శాతంగా నమోద య్యే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే యేడాది ఇది 6.9శాతానికి, 2026-27 నాటికి ఏడు శాతానికి చేరుతుందని లెక్కగట్టింది. ఈ క్రమంలో 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఓ నివేదికను విడుదల చేసింది. వచ్చే మూడేళ్లలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని ఎస్అండ్‌పి తెలిపింది. ప్రస్తుతం మన దేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. మన కంటే ముందు అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అతిపెద్ద తయారీ కేంద్రంగా నిలవడమే ఇప్పు డు భారత్ ముందున్న సవాల్ అని ఎస్అండ్‌పి తెలిపింది. ఇది దేశానికి ఒక పెద్ద అవకాశమని పేర్కొంది. సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని ఎస్అండ్‌పి నివేదిక అభిప్రాయపడింది. దీనికి బలమైన లాజిస్టిక్స్ ఫ్రేమ్‌వర్క్ అవసరమని పేర్కొంది. మరోవైపు భారత శ్రామిక వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని ఇంకా వెలికితీయాల్సి ఉందని తెలిపింది. అందుకోసం కార్మికులు, ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చాలని సూచించింది. మహిళా భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపింది. వృద్ధి చెందుతున్న దేశీయ డిజిటల్ మార్కెట్, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ స్టార్టప్ వ్యవస్థ విస్తరణకు ఉపకరిస్తుందని ఎస్అండ్‌పి తెలి పింది. ముఖ్యంగా ఆర్థిక, వినియోగదారు ఆధారిత సాంకేతికతల వృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొంది. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఆవిష్కరణల నేపథ్యంలో దేశ వాహన రంగం వృద్ధి దశలో ఉందని తెలిపింది.




# స్వస్తిక్ ప్లాస్కాన్ లిస్టింగ్ భేష్




**ముంబై, డిసెంబరు 5:** ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ బిఎస్ఇ ఎస్ఎంఇలో 39.65శాతంతో రూ.120.10 రేటు వద్ద బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. అయితే కొంతసేపటికే ఐపిఒ షేర్ ధర రూ.16.10 స్థాయికి చేరుకుంది. అయితే ఆ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో కొంత క్షీణతను స్టాక్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరుకు ఐపిఒ విక్రయ ధరను రూ.80 నుంచి రూ.86గా ప్రకటించింది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించింది. దీని ప్రకారం ఒక లాట్ పెట్టుబడి కోసం పెట్టుబడిదారులు రూ.1,37,600 కనీసం పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ ముందుగా యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.11.60 కోట్లను సమీకరించింది. స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ నవంబరు 24 నుంచి నవంబరు 29 వరకు పెట్టుబడిదారులకోసం తెరవబడింది. తాజా ఐపిఒ నుంచి రూ.40,76 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 47.39 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీచేసింది. ఐపిఒకి ముందర కంపెనీలో 60 శాతం వాటాను కలిగి ఉన్న ప్రమోటర్లు ప్రస్తుతం 43.81 శాతం వాటాను కలిగి ఉన్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు, మెషినరీ కొనుగోలుకు, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, మూలధన అవసరాల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది.


# యేడాది కనిష్టానికి సేవల రంగం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** భారత సేవల రంగం వరుసగా రెండవ నెలా యేడాది కనిష్టానికి బలహీనపడింది. ఈ మేరకు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ సర్వేలో వెల్లడించింది. కొత్త ప్రాజెక్టులు నెమ్మదించడం, ఔట్‌పుట్ తగ్గిన కారణంగా అక్టోబర్ నెలలో పిఎంఐ సూచి 58.4 పాయింట్ల నుంచి నవంబర్‌కు 56.9పాయింట్లకు తగ్గింది. ట్రాన్స్‌పోర్ట్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ సహా దాదాపు 400 సేవల రంగ కంపెనీలకు చెందిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను ఎస్అండ్‌పి గ్లోబల్ మంగళవారం విడుదల చేసింది. దేశీయంగా ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గడం, డిమాండ్ స్థిరంగా ఉండడంతో సేవల రంగ కార్యకలాపాలు పెరిగాయి. కొత్త ప్రాజెక్టులు, ఔట్‌పుట్ తక్కువ విస్తరణ వల్లే వృద్ధి నెమ్మదించింది. అయిన ప్పటికీ వృద్ధి దీర్ఘకాల సగటు ఎక్కువగానే ఉందని నివేదిక అభిప్రాయపడింది. ఈ యేడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య సేవల రంగ పిఎంఐ సగటున 60 పాయింట్ల కంటే ఎక్కువగానే నమోదైంది. కొత్త క్లయింట్స్, డిమాండ్ మద్దతుతో ఈ వృద్ధి కొనసాగింది. కానీ మూడవ త్రైమాసికంలో ఇది నెమ్మదించింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎక్కువగా నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.

# జీతాల కోసం ఇల్లు తాకట్టు!


**ముంబై, డిసెంబరు 5:** దేశంలో అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ అయిన బైజూస్ దయనీయ పరిస్థితులను ఎదుర్కొం టోంది. ప్రస్తుతం ఉద్యోగుల జీతాలు, ఇతర చెల్లింపులకు కూడా డబ్బులు కొరవడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్ ఉద్యోగుల జీతాలకు అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకునేందుకు ఏకంగా తన ఇంటిని తాకట్టుపెట్టినట్లు వెల్లడైంది. తన పేరుమీద ఉన్న ఇంటితో పాటు కుటుంబసభ్యుల పేరుపై ఉన్న ఇతర ఆస్తులను కూడా తాకట్టుకి వినియోగించినట్లు వెల్లడైంది. 12 మిలియన్ డాలర్లను అప్పుగా పొందేందుకు బెంగళూరులో రెండు ఇళ్లతో పాటు నిర్మాణంలో ఉన్న మరో విల్లాను దీనికోసం తాకట్టుపెట్టారని వినికిడి. గత వారాంతంలో కొంతమంది ఉద్యోగులకు జీతాలు అందనిమాట నిజమే. మిగిలిన వారికి తాకట్టు ద్వారా వచ్చిన డబ్బుతో చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిసింది. కంపెనీ మునిగిపోకుండా ఉండేలా చూసేందుకు వ్యవస్థాపకుడు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపి స్తోంది. ఇదే క్రమంలో స్టార్టప్ తన అమెరికా ఆధారిత పిల్లల డిజిటల్ రీడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను సుమారు 400 మిలియన్ డాలర్లకు విక్రయించే ప్రక్రియలో ఉంది. ఇదే క్రమంలో బైజూస్ 2022 ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఆమోదించేందుకు యాన్యువల్ జనరల్ మీటింగ్ కోసం తాజాగా పిలుపునిచ్చింది. ఫైనాన్షియల్ లను ఆమోదించడం సహా పలు విషయాలను సమావేశంలో చర్చించాలని కంపెనీ యోచిస్తోంది. గతంలో బైజూస్ మేనేజ్‌మెంట్ తన పెట్టుబడిదారులతో కంపెనీ సెప్టెంబర్ చివరి నాటికి 2022 ఫలితాలను, డిసెంబరు చివరి నాటికి 2023 ఫలితాలను విడుదల చేస్తుందని అంగీకరించింది. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత తరుణంలో కంపెనీ లిక్విడిటీ కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. లిక్విడిటీ పరిస్థితి ప్రమాదకరంగా మారినవేళ ఆస్తుల విక్రయంపై సీనియర్ మేనేజ్‌మెంట్‌ను కలవడానికి బైజు రవీంద్రన్ చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.




# వాణిజ్యం

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 431 పాయింట్లు పెరిగి 69,381 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 168 పాయింట్లు పెరిగి 20,855.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 581 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 204 పాయింట్ల మేర లాభాన్ని నమోదు చేసింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు లాభాల విధ్వంసాన్ని సృష్టించా యి. అదానీ స్టాక్స్ దాదాపు 17శాతం మేర లాభపడ్డాయి. దీంతో వాటి మార్కెట్ విలువ 14 లక్షల కోట్ల రూపాయలను అధిగమించింది. ఎన్ఎస్ఇలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండియా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, యుపిఎల్, బ్రిటానియా, కోటాన్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్‌తోపాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించి టాప్ గెయిన ర్లుగా నిలిచాయి. ఇదే క్రమంలో ఎల్‌టిఐ ఎం, హిందుస్థాన్ యూనిలీవర్, దివీస్‌ల్యాబ్, హెచ్‌సిఎల్ టెక్నాల జీస్, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, ఐటిసి, హెచ్‌డి ఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఒఎన్‌జిసి,



టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# మెటాకు స్పానిష్ మీడియా ఝలక్..

**వాషింగ్టన్, డిసెంబరు 5:** నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో గూగుల్ వంటి పలు దిగ్గజ కంపెనీలు విచారణను ఎదుర్కొంటున్నాయి. తాజాగా ఈ జాబితాలోకి ఫేస్‌బుక్ కూడా వచ్చిచేరింది. ప్రస్తుతానికి ఓ దేశమే గొంతెత్తినా, రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాలకూ విస్తరించే అవకాశం ఉందని విశ్లేష కులు భావిస్తున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ ఫేస్‌బుక్ బాస్ మెటాకు గట్టి షాక్ తగిలింది. స్పానిష్ మీడియా ఏకంగా 5వేల కోట్ల మేర దావా వేసింది. భవిష్యత్తులో యూరోపియన్ యూనియన్ అంత టా ఇదే చర్య పునరావృతం కావచ్చని విశ్లేషణలు వెలువడుతు న్నాయి. అడ్వర్టైజింగ్ మార్కెట్లో అనైతిక పోటీతత్వం విషయమై ఈ దుమా రం చెలరేగినట్లు తెలుస్తోంది. స్పెయిన్‌కు చెందిన 83 మీడియా అవుట్‌లెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సమూహం, ఫేస్‌బుక్ యాజమాన్యం చర్యలను ఖండిం చింది. 2018-2023 మధ్య ఈయూ డేటా ప్రొటెక్షన్ నియమాలను మెటా ఉల్లంఘించిందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని కోరుతూ కమర్షియల్ కోర్టులో వార్తాపత్రికలు సమిష్టిగా దావా వేసినట్లు ఓ మీడియా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారుల వ్యక్తిగత డేటాను మెటా మితిమీరి ఉపయోగించినట్లు స్పానిష్ మీడియా సంస్థలు ఆరోపిం చాయి. ఈ సమాచారం ఆధారంగా పర్సనల్ యూడ్స్ రూపొందించి, అన్యాయంగా ప్రయోజ నాలను పొందినట్లు వాదించాయి. అయితే ఇప్పటివరకు దీనిపై తమకు లీగల్ నోటీసులేవీ అందలేదని మెటా వర్గాలు వెల్లడించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.